శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు:— ఆక్కడ ఉన్నటువంటి ప్రైమేమబట్టి, ఆక్కడ ఉన్నటువంటి ఎక్స్‌పీరియన్స్‌మబట్టి ఎక్జిక్యూషన్‌లో చాలా ఆల్టరేషన్స్ వస్తూఉంటాయి. ఆల్టరేషన్స్ వస్తున్నప్పుడు ఒక్కొక్క మెషిన్ బతకపుడు పనికి వస్తూండి ఒక మెషిన్ ఒక్కొక్కప్పుడు పనికిరాదు. వానితో ఇంకో దురుద్దేశ్యంగాని ఏమీ లేదు.

శ్రీ కె. వి. కె. రావు:— ఆ మెషిన్స్ ఎక్కడివుంచి కొన్నారు? విజయవాడలో ఆక్కడి ఏజెంట్ దగ్గరనుంచి కొన్నారా?

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :— జ్యోతి పంప్‌సెట్స్ బిరోడానుంచి విజయవాడనుంచి అని నా దగ్గర ఇన్‌ఫర్మేషన్ లేదు.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట) :— ఈ పంప్‌సెట్స్ 64-65 లో కొన్నారు. అన్నారు, 64-65 లో కొన్న తర్వాత— ఎన్నాళ్లు: ఏ తేదీనుంచి ఎన్ని పంప్‌సెట్స్ పనిచేశాయి: అవిపనిచేయటానికి ఏ వైనా మరమ్మతులు అయినవా: మరమ్మతులైతే దానికి ఎంత అయింది, ఇపుడు వాటి అవసరం లేదని అంటున్నారు. ఈ అవసరం లేక పోవటం అన్నది ఏతేదీనుంచి అయిందిా ఇపుడు అవసరం లేనపుడు— ఫైనల్‌గా యీ పంప్‌సెట్స్ ఏమీ చేయదలచుకొన్నారు? ఆ వివరాలతో మంత్రిగారు ఒక స్టేట్‌మెంట్ ఇస్తే బాగుంటుంది.

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :— వారికి కావలసిన ఇన్‌ఫర్మేషన్ చెబితే స్టేట్‌మెంట్ ఇస్తాను.

శ్రీ జి. లచ్చన్న:— ఏమేమి అవసరం ఉన్నదో చెప్పాను కదా.

Mr. Speaker :— I will ask him to place it on the Table of the House. Please see that it is placed on the Table of the House tomorrow.

Sri V. Krishnamurthi Naidu :— The information is available with me.

మిస్టర్ స్పీకర్:— మీదగ్గరవున్న ఇన్‌ఫర్మేషన్ అంతా టేబుల్‌మీద పెట్టండి.

శ్రీ సి. వి. కె. రావు:— జ్యోతి పంపుసెట్స్ పనికిరావని తెలుసుకొన్నారని, గ్రౌట్ పంప్‌సెట్స్ ఉన్నవని అన్నారు. ఈ డీవాటరింగ్ పంప్‌సెట్స్ పనికిరావని ఎపుడు తెలుసుకొన్నారు?

శ్రీ పి. సుబ్బయ్య:— ఆ డిజైన్ ఎపుడు మార్చవలసుకొన్నారో ఆ వివరాలతో సహా రేపు టేబుల్‌మీద పెట్టండి.

Mr. Speaker :— He will furnish full information by to-morrow.

I have asked the Minister to furnish the full information to the House.

శ్రీ పి. సుబ్బయ్య:— డిజైన్ ఎప్పుడు మార్చవలసుకొన్నారు? ఆ వివరాలు కూడ యివ్వాలి.

Srimathi I. Eshwari Bai :— The Committee was informed that not only they are useful to the project now, but they are not required anywhere in India. అది యిక్కడేకాదు. మొత్తం ఇండియాలో కూడ కావల్సి వస్తుందని ఆయన అన్నారు. అట్లా అవసరం లేదని మినిస్టరుగారు చక్కగా తెలుసుకోకుండా యిన్‌ఫర్మేషన్ యిస్తున్నారు.

Mr. Speaker :—Furnish the information by to-morrow.

శ్రీ బి. రత్నసభాపతి :— ఇంకో దేశం ఏదైనా ఉపయోగించుకోడానికి సిద్ధంగా ఉన్నారేమో కనుక్కొని చెపుతారా ఆ ప్రయత్నం చేస్తారా

(No Answer)

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— రష్యానుంచి తెప్పించినారు. దానిని ఏవిధంగా యూజ్ చేయాలో వీళ్ళకు తెలియదు. దానిలో కోట్ల రూపాయలు వేస్ట్ చేశారు.

మిస్టర్ స్పీకర్ :— ఆ విషయంకూడ ఆలోచన చేసి యిన్‌ఫర్మేషను యివ్వాలి.

IMPROVEMENT OF IRRIGATIONAL FACILITIES IN ANANTAPUR DISTRICT

539—

* 488 (2954) Q.—Sri P. Venkatesan :— Will the hon. Minister for Irrigation be pleased to state :

(a) what are the proposals given to the Central Irrigation Committee by the State Government ;

(b) whether the Public Works (Irrigation Department) has suggested to the Committee to improve the Irrigational facilities in Anantapur District, specially in Dharmavaram Taluk ; and

(c) if so, what are the suggestions given?

The Minister for Irrigation (Sri S. Sidda Reddy) ;—
(a) (b), & (c) A statement is placed on the table of the House

STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE

(a) The following proposals were made to the Central Team of Irrigation for taking up Minor Irrigation Schemes in the Chronically drought affected areas of Anantapur District :

1. Restoration of breached Peddacheruvu, Kadiri Taluk
2. Restoration of breached Obulapuram tank (Kalyanadurg Taluk) ;
3. Hullikal tank of Anukampalli (Kalyanadurg Taluk);
4. Forming a new tank across Vanka near N. Hanumanpuram (Rayadurg Taluk) ;
5. Excavation of a supply Channel from Hagari river to Dodagatta tank (Rayadurg Taluk) ;
6. Restoration of breached Ramagiri tank of Kudairu Anantapur Taluk ;
7. Restoration of breached tank of Mamilla Cheruvu, of Gooty Taluk ;

8. Forming a new tank near Muthukota, Tadipatri Taluk;

(b) All the above schemes were suggested to Irrigation Committee pertaining to Anantapur District; but none pertain to Dharmavaram Taluk;

(c) In view of answer to Clauses (a) & (b) above, does not arise.

శ్రీ పి. వెంకటేశం :— కమిటీవారు లెజిస్లేచర్సుతోగాని యితర నాన్ ఆఫిషియల్స్‌తోగాని కన్సల్టు చేయకుండా ఏదో డిపార్టుమెంటులో వ్రాసుకొని పోయినట్లు వున్నది. నిన్నగా పంచాయతి ఎలక్షన్సులో బ్లయిండ్ విజిట్స్ చేశారు. ఈ కమిటి మైనర్ యిరిగేషనుకు సంబంధించినదా? మీడియమ్ యిరిగేషన్‌కు సంబంధించినదా? మీడియమ్ యిరిగేషనుకు సంబంధించి వుండే మెకంజి ప్లానులు మేరకు హైలెవల్ కెనాల్ అనంతపురం, ధర్మవరం తాలూకాలకు డైవర్టు చేపేదానికి స్కీము వుండే విషయం తమకు తెలుసునా? ఆ విషయం ఏదైనా కమిటీకి రిపోర్టు చేశారా?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :— మీడియమ్ యిరిగేషను, మైనరు యిరిగేషను అని స్పెసిఫిక్‌గా ఏమీలేదు. అక్కడ క్రానిక్ డ్రౌట్ ఏరియాలో కొన్ని స్కీమ్స్ తీసుకోవాలి అనుకొన్నారు. గవర్నమెంటు కొన్ని ప్రపోజ్ చేసినది. అంతే తప్ప మీడియమ్ యిరిగేషను, మైనర్ యిరిగేషను అని వాటికి ఏమి సంబంధం లేదు.

STANDARD SPECIFICATIONS OF P.W.D. CODE

540—

* 959 (2836-J) Q.—Dr. T. V. S. Chalapathi Rao :— Will the hon. Minister for Irrigation be pleased to State:

(a) whether is it not a fact that many standard specifications of the P.W.D. Code have become out-moded; and

(b) if so, what steps the Government has taken to make them upto-date?

The Minister for Irrignation Sri S. Sidda Reddy :—

a) Standard specifications available in Andhra Pradesh Departmental Standard Specifications are not out-moded. However, they need conversion into Metric system. The work of conversion is in progress.

b) There is need to supplement the available specifications with new standards prescribed by the Indian Standards Institute, etc., especially those relating to work in big projects. The matter is engaging the attention of the Government.

డా. టి. వి. ఎస్. చలపతిరావు :— అవుట్ మోడ్ అయిన పెర్ఫ్యూమ్ ఆఫ్ స్టాండర్డ్సు స్పెసిఫికేషన్సు అవన్నీ లైట్ ఆఫ్ మోడ్ క్రొత్తవాటిని ఎప్పుడు మొదలు పెడ్యూస్ చేస్తారు?

A lot of research is going not only in this country but outside the country also. ఈ అవుట్ మోడెడ్ స్టాండర్డ్ స్పెసిఫికేషన్సుకు ఎప్పుడు న్యూస్టి చెప్పి క్రొత్తవాటిని ఇంట్రడ్యూస్‌చేయడం మొదలుపెట్టారుా లేకపోతే ఎప్పటినుంచి మొదలు పెడతారు. మంత్రిగారుచెప్పిన సమాదానం సరిగా వినపడ లేదు.

శ్రీ ఎన్. సిద్దారెడ్డి :— మళ్ళీ చదువుతాను.

a) Standard Specifications available in Andhra Pradesh Departmental standard Specifications are not outmoded. However, they need conversion into Metric system. The work of conversion is in progress.

b) There is need to supplement the available specifications with new standard prescribed by the Indian Standards Institute etc., especially those relating to works in big projects. The matter is engaging the attention of the Government.

గవర్నమెంటు దానికోసం స్పెషల్ పెల్ క్రియేట్ చేసినది. వాళ్లు అవస్నీ తయారు చేశారు. గవర్నమెంటుకు కూడ పంపించారు. ఫైనల్ స్టేజెస్‌లో ఉన్నాయి.

డా. టి. వి. యస్. చలపతిరావు :— ఎ. కి యిచ్చిన సమాధానం కరెక్టు కాదు అని మనవి చేస్తున్నాను. ఎందుకంటే ఎస్టిమేట్స్ కమిటి ఎదుట చీఫ్ యింజనీరు, యితర సిబ్బంది అంతా వచ్చి ఎవిడెన్సు యిచ్చారు. చాల అవుట్ మోడెడ్ స్టాండర్డ్ స్పెసిఫికేషన్సు ఉన్నాయి అవస్నీ రివైజ్ చేయమని మేము ప్రెస్ చేస్తున్నాము, ఇంకా జరగలేదని. వీరు అలాటి అవుట్ మోడెడ్ స్పెసిఫికేషన్సే లేవు అంటున్నారు. అది కరెక్టు కాదు. అది కరెక్టు చేసుకొని సరైన సమాధానం చెపితే ఫర్దర్ సప్లిమెంటరీస్ వేయడానికి అవకాశం ఉంటుంది.

శ్రీ ఎన్. సిద్దారెడ్డి :— వారు ఏదో చీఫ్ యింజనీర్ ఎస్టిమేట్ కమిటీలో చెప్పారు అంటారు. చీఫ్ యింజనీర్, సెక్రటరీ యిచ్చిన రిపోర్టే.

Dr. T. V. S. Chalapathi Rao:— Then it is a question of privilege. I can read from the Estimates Committee's evidence. Is it not a duty for calling for explanation and send it to the Estimates Committee. I don't know which evidence is correct. నిన్నకూడ కాపీస్ వచ్చాయి మనకు.

శ్రీ ఎన్ సిద్దారెడ్డి :— ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ డిపార్టుమెంట్ స్టాండర్డ్ స్పెసిఫికేషన్సు అవి ఒక పుస్తకం ఉన్నది. దానిలో కొన్ని అయిటమ్స్ ఉన్నాయి ఆ అయిటమ్స్ కాకుండా క్రొత్తగా చాల అయిటమ్స్ వచ్చినాయి. దానిలో లేవు. అవి యాడ్ చేయాలి. ఒక స్టాండర్డు తీసుకవచ్చి. ఒక యాస్యూ వున్నది తప్ప యిదివరకు ఉన్నవి అవుట్ మోడెడ్ అయివాయని కాదు. దానిలో లేనటువంటివి కావాలంటే యిక్కడ వీళ్ళు ఎక్స్‌పెరిమెంటు చేసి దానిని బట్టి రేట్స్ ఫిక్స్ చేస్తూ వుంటారు. అట్లా అక్కడక్కడా చేయకుండా స్టాండర్డ్ రేట్స్ తీసుకువచ్చి యాడ్ చేయాలని ఉన్నది. అది జరుగుతూ ఉన్నది.

శ్రీ జి. లచ్చన్న :— మంత్రిగారు శెలవిచ్చిన దానిని బట్టి అవుట్ మోడెడ్ స్టాండర్డ్స్ అన్నీ రివైజ్ చేసి యున్నాము. అని ఆ రివైజ్ చేసినవి యాన్ క్లూడ్ చేయ బడతవని అర్థంచేసుకోవలసిన పరిస్థితిగా వారు అర్థం అవుతున్నది. అది కరెక్టేనా ఇప్పుడు అమలులో వున్నవి అన్నీ అవుట్ మోడెడ్‌గానే అమలు ఉన్నాయి. అవుట్ మోడెడ్ కానివి చేర్చడానికి సిద్ధంగా ఉన్నారని అర్థం చేసుకోవచ్చా?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :— ఒక పుస్తకం ఉన్నది. దానిలో ప్రతిదానికి ఒక స్టాండర్డు డేటా, స్టాండరు రేట్స్ వున్నాయి. కొత్త ప్రాజెక్టు వస్తే, యిదివరకు అనుభవంలోకి రానటువంటి కొత్త అయిటమ్స్ అనేకం వచ్చినాయి. వాటికి ఏదో రేట్స్ ఫిక్స్ చేస్తూ ఉన్నారు. పుస్తకంలో లేకపోయినప్పటికి రేట్స్ ఎక్స్‌పెరిమెంటు చేసి చేస్తారు. అందువల్ల దానికి దీనికి సంబంధంలేదు. మెట్రిక్ సిస్టమ్ కూడ వచ్చినది. అవన్నీ కూలంకషంగా చేయాలని ఒక టెక్నికల్ సెల్ ఏర్పాటు చేశాము. వారు రిపోర్టు యిచ్చారు. ఫైనల్ స్టేజ్‌లో యున్నది.

TURBINE PUMPSETS ETC. PURCHASED FOR SRISAILAM PROJECT

541—

*260 (1539) Q—Sri R. Mahananda :— Will the hon. Minister for Power be pleased to state :

(a) how many Turbine pump sets and wagon drills and Air Compressors were purchased for Sreesailam project from 1964 to 1967 ;

(b) what is the cost of the same ; and

(c) whether they have been put into use and if so, whether they are in working condition ?

The Minister for Power

Sri V. Krishnamurthy Naidu :-

(a) & (b)

Particulars of equipment Purchased from 1964-67.	No.	Total cost
		Rs.
i) Turbine pump sets.	23	9,18,876
ii) Wagon Drills.	14	2,70,550
ii) Air Compressors.	37	23,75,435
Total	74	35,64,861

(i) The equipment was utilised to the extent required for formation of Coffer Dam in Srisailam Project,

ii) One Turbine Pump, 6 Wagon Drills and 9 Air Compressors are in sick condition,

శ్రీ ఆర్. మహానంద :— సిక్ కండిషన్ అన్నారు. పని చేసిన తరువాత సిక్ అయినవా? అసలు వచ్చేటప్పుడే సిక్‌తో వచ్చినవా?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :— మిషనరీ చాల ఉన్నాయి. మొట్టమొదట ప్రశ్న టర్బైన్, పంప్ సెట్స్ గురించి అడిగిన తరువాత డంపర్స్ అడుగుతున్నారు. నాకు యిప్పుడు యాన్‌ఫర్మేషను ఎక్కడినుంచి వస్తుందిా అట్లాంటి యిన్ఫర్మేషను కావలసివస్తే నేను కేబిలుమీద పెట్టమంటే పెడతాను. చాలి యిన్ఫర్మేషను ఉన్నది.

శ్రీ ఆర్. మహానంద :— ఆ యిన్ఫర్మేషను అంతా రేపు పెట్టిస్తారా?

(No Answer)

SRISAILAM PROJECT

*542—

*538 Q.—Smt J. Eshwari Bai :— Will the hon. Minister for Power be pleased to state :

what is the amount spent on the Srisailam Project Scheme upto date and the share of Andhra and Telangana regions out of it ?

Sri V. Krishnamurthy Naidu :—

The total amount spent on the Srisailam Project till the end of February. 1971 is Rs. 2836.02 lakhs. On the basis of 2:1 ratio between Andhra and Telengana regions, expenditure incurred on the two regions is as follows :—

1) Andhra Region Rs. 1890.68 lakhs

2) Telengana Region : Rs. 945.34 ,,

Total Rs. 2836.02 lakhs.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:— ఈ ప్రాజెక్టువల్ల తెలంగాణాలోను, ఆంధ్రలోను ఎన్నిజిల్లాలు బాగుపడతాయి? ఈ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తి అవుతుంది? హై పవరు కమిటీ ఒకటి ఉంది. దాని రిపోర్టు ఏమిటి?

Sri V. Krishnamurthy Naidu : It is a sperate question.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:— ఈ ప్రాజెక్టువల్ల ఆంధ్రలోను, తెలంగాణాలోను ఎన్నిజిల్లాలు బాగుపడతాయనేదైనా చెప్పవచ్చుకదా.

The other things he can give in the shape of an answer.

Mr. Speaker : You must come prepared with all the information which is relevant or irrelevant.

Sri P. Subbiah :— What is the amount spent uptodate. అంటే మొదటినుంచి ఇప్పటి వరకు ఎంత ఖర్చుచేశారు?

Sri V. Krishnamurthy Naidu : The total amount till the end of February is given, in the answer.

శ్రీ పి. సుబ్బయ్య :— 200 లక్షలని అన్నారు.

శ్రీ జి. లచ్చన్న :— ఈ ప్రాజెక్టు కంప్లీట్ కావటానికి ఇంకా ఎంత సొమ్ము ఖర్చు చేయాలి? ఎంతకాలం పడుతుంది?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :— టార్గెట్ ప్రకారం 1972కు ఫస్ట్ యూనిట్ కమిషన్ చేయాలని అనుకుంటున్నాము. ఇప్పటికి ప్రోగ్రాంలో మార్పు లేదు.

శ్రీ జి. లచ్చన్న :— ఎంత డబ్బు ఇంకా ఖర్చు అవుతుంది?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు:— మొట్టమొదట ఎస్టిమేటు ప్రకారం 45 కోట్లు. ఇప్పటి అంచనా ప్రకారం 80.28 కోట్లు వరకు అయేట్లు ఉంది.

శ్రీ వి. పి. కేశవరావు:—(సంతమూతలపాడు) శ్రీశైలం ప్రాజెక్టు విషయంలో 2 : 1 ఖర్చు పెట్టాలి అన్నారు. తెలంగాణా డెవలప్‌మెంటుకు ప్రత్యేకంగా 9 కోట్లు ఇచ్చారు. దానినుంచి ఈ ప్రాజెక్టుకు ఏమైనా కేటాయించారా?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు:— లేదు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— ఈ ప్రాజెక్టువల్ల తెలంగాణాలోని, ఆంధ్రలోను ఎన్ని జిల్లాలు బాగుపడతాయి? ఆలంపూర్ టౌన్ మైనుంచి షిప్టు చేస్తున్నారు. ఎన్ని గ్రామాలు నీళ్ళలో పోతాయో వివరాలు యిస్తారా?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :— ఇది మొత్తం ప్రాజెక్టు. ఇరిగేషను కొద్దిగా కర్నూలు, మహబూబ్‌నగర్ జిల్లాలలోఉంటుంది. కలెక్టు మహబూబ్ నగర్ పరిధిలోది.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— ఎడ్మినిస్ట్రేషన్ రిపోర్టు 350 పేజీలో ఇట్లా ఉంది. Of the 100 affected villages under Srisailam project, 11 village will be completely submerged, 52 villages partly submerged and in respect of 33 villages....." ఇవన్నీ ఇందులో ఇస్తే మంత్రిగారు సమాచారం లేదంటున్నారు.

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :— సబ్‌మెర్షన్ ఏమి వస్తుందనేది ఆలోచించవచ్చు. గత సంవత్సరం కొన్ని డీనోటిఫై చేశారు. మరల అవసరమైతే నోటిఫై చేస్తారు. ఆ సమాచారం నావద్దలేదు.

REPAIRS TO BREACHED TANKS IN DARSI TALUK

543—

*914 (1453-K) Q.—Sri R. Mahananda :—Will the hon. Minister for Minor Irrigation be pleased to state :

(a) whether it is a fact that Government sactioned a grant of one lakh rupees towards the repairs of breached tanks in Darsi taluk, Ongole District in the months of July and August, 1969 : m

(b) if so, what are the works taken up with this grant;

(c) how many works are in operation; and

(d) whether this grant will lapse after 1-3-1971?

The Minister for Minor Irrigation (Sri V. Purushotha Reddy) :—

(a) No, Sir.

(b), (c) and (d) : Do not arise.

(శ్రీ ఆర్. మహానంద :— లోగడ ఈ సభలోనే వచ్చిన ప్రశ్న సందర్భంలో పంచాయతీరాజ్ డిపార్టుమెంటు లక్ష రూపాయలు ఇచ్చి చెక్ చేశారు. తరువాత లాప్స్ అయిపోయింది. రివైవ్ చేయడానికి దానిని కలెక్టరుకు వ్రాసారు.

(శ్రీ వి. పురుషోత్తమరెడ్డి :— అటువంటిదేమీలేదు.

REPAIRS TO GANDLERU ANICUT ALLAGADA TALUK

544—

*912 (1453-C) Q. —Sri G. Thimma Reddy (Allagaddah) :—Will the hon Minister for Minor Irrigation be pleased to state :

(a) whether the Government are aware of the fact that six tanks can be supplied with water from the water that will be available by the construction of Gandleru Anicut Scheme in Allagaddg taiuk, Kurnool district;

(b) whether two of them are P.W.D. tanks and the remaining four are minor irrigation tanks ;

(c) whether the Government are aware that the said anicut is not in good condition ; and also that the crops are withering away since the last two years in an extent of nearly 2000 acres ;

(d) whether the Government are aware of any reports requesting for the repair of the said anicut ;

(e) if so, whether estimates have been prepared ; if so, the estimated expenditure threrefor ; and

(f) whether the said work will be taken up and completed this year ?

(c) If so. whether estimates have been propared ; if so, th estimated expenditure therefor ; and

(f) whether the said work will be taken up and completed this year ;

Sri V. Purushotam Reddy :

(a) Yes, Sir. Water is available for seven tanks.

(b) Two tanks are in charge of Public Works Department and the remaining five are in charge of Zilla Parished, Kurnool.

(c) Due to bad condition of anicut and supply channel, only ihgher tanks in the group are receiving same supplies. Out of a settled ayacut of 1102 acres about 961.88 acres suffered damage during 1968-69. There was no damage during 1969-70.

(d) Some representations were reeeived upto March, 1966 requesting for repairs to the anicut and supply channel.

(e) Yes Sir; an estimate for Rs. 40,000 was prepared, but work could not be taken up due to paucity of funds.

(f) No Sir, Funds are not available this year.

శ్రీ జి. తిమ్మారెడ్డి:— ఇది చిన్నవిషయం. ఆరు గ్రామాల ప్రజలు ఇబ్బంది పోతున్నారు. వచ్చే సంవత్సరమైనా తీసుకుంటారా?

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి:— ఇది జిల్లాపరిషత్తు కంట్రోలులోవుంది. ఈ సంవత్సరం పి. డబ్ల్యు. డి. కి హాండోవర్ చేస్తాం అన్నారు. తరువాత ఆలోచిస్తాము.

M. I. TANKS BREACHED IN WEST GODAVARI DISTRICT

545—

*895 (1450-T) Q.—Sri M. Venkata Narayana :—Will the hon Minister for Minor Irrigation be pleased to state :

(a) the number of minor itrigation tanks in west Godavari District;

(b) the number of tanks breached during the last cyclone;

(c) the number of tanks got repaired so far; and

(d) the number of tanks yet to be repaired?

Sri V. Purushotham Reddy :—

(a) 1329.

(b) 153.

(c) 13.

(d) 140.

శ్రీ ఎమ్. వెంకటనారాయణ:— కొన్ని గ్రామాలలో చెరువులకు గండ్లుపడితే వెంటనే చర్య తీసుకుంటారా?

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి:— పి. డబ్ల్యు. డి.కి సంబంధించి చర్యతీసుకున్నాం. పంచాయితీలకు సంబంధించి వారు తీసుకోవాలి.

RISK INSURANCE SCHEME TO FISHERMEN

546—

*681 (2018) Q,—Sri R. Mahananda :—Will the Hon. Minister for Fisheries and Ports be pleased to state:

(a) whether there is any proposal before the Government to introduce Risk Insurance Scheme to Fishermen in the State;

(b) if so, what is the approximate cost of the scheme and the share of the State Government; and

(c) how many fishermen are there either in co-operatives or outside co-operative fold?

The Minister for Fisheries and Ports (Sri J. V. Narasinga Rao) :—

(a) No, Sir.

(b) Does not arise.

(c) The total membership of all Fisherman Co-operative Societies in the State is 55,074. The fishermen population in the State as per 1961 census is 99,124.

(శ్రీ ఆర్. మహానంద:—ఈ స్కీము తమిళనాడులో అమలులో వుంది, కేంద్ర ప్రభుత్వంవారు ఒక ప్రపోజలు పంపారు. లేదంటున్నారు. ఇప్పుడైనా ఆలోచిస్తారా?

(శ్రీ జె. వి. నరసింగరావు:— డీప్ సీ ఫిషింగ్ చేసేవారికి ఎలవన్సులు విషయమై ఫిషర్మెన్ ఎసోసియేషనువారు అడిగారు. అది ఆలోచనలో వుంది. రిస్క్-ఇన్స్యూరెన్స్ స్కీము అనేది లేదు.

(శ్రీ ప్రగడ కోటయ్య (చీరాల) :— అందులో అంతర్భాగంగానే గైడ్‌లైన్స్ ఐనా ఏర్పాటు చేయవలసిందని లోతుకు వెళ్ళినతరువాత దిక్కుతోచక అనేక సందర్భాలలో అపాయాలు జరుగుతున్నాయని చాలాకాలంగా ప్రభుత్వంముందు ఉందికదా. దానిని గురించి ఏమిచేశారు?

(శ్రీ జె వి. నరసింగరావు:— ప్రత్యేక ప్రశ్నవేస్తే పరాలు సేకరిస్తాను.

MECHANISED BOATS LYING IDLE

547—

*696 (2121) Q.—Sri R. Satyanarayana Raju :— Will the hon. Minister for Fisheries and Ports be pleased to state :

(a) the number of machine boats of the Fisheries Department which are under repair at various ports (together with the names of the Ports) and the time from which they are lying idle;

(b) whether it is a fact that the members of the Government machinery themselves have removed the copper sheets worth about one lakh of rupees from the bottom of 30 boats, each boat having copper sheets worth 3,000 rupees, in Kakinada and Bandar ports, sold away the same and misappropriated the amount:

(c) the steps taken by the Government in this regard; and

(d) when the Government intend to bring into use the damaged boats now under repairs, and at what expenditure?

Sri J. V. Narasinga Rao:—

(a) Only one mechanised boad of the Fisheries Department at Vizag is under repairs since August, 1970.

(b) No, Sir.

(c) Does not arise.

(d) Since the boat has an imported engine, which has gone out of order due to wear and tear, action is being taken to get it

repaired. If imported parts are not avilable, the replacement of engine may cost Rs. 70,000 to Rs. 80,000.

SHORT NOTICE QUESTIONS AND ANSWERS

COLLECTION OF LAND REVENUE FROM THE NAGARAJUNA SAGAR AYACUTDARS

S. No. 547–A

S.N.Q.No. 2395–N : Sri Vavilala Gopala Krishnayya:—

Will the Hon. Minister for Revenue be pleased to state :

(a) whether it is a fact that Land Revenue is being collected from Nagarjuna Sagar Ayacutdars for the last three years at the rates of Rs. 5+6+2.25, Rs. 5+9+3.37 and Rs. 5+12+4.30 for wet lands and at Rs. 5+4+1.50, Rs. 5+6+2.25 and Rs. 5+8+3 for the dry cum wet land for the fasalies 1378, 1379, 1380 respectively for each acre of land apart from the penalities, if any; and

(b) if so, whether the Government will consider to collect these amounts in instalment for this year and next year to relieve the hardship to Ayacutdars in paying these amounts?

The Minister for Revenue (Sri P. Thimma Reddy) :—

(a) In addition to the dry assessment, the water rates as approved in G O.Ms. No. 918. Revenue, dated 24-9-1969 are being levied on the dry lands under Nagarjunasagar Project subject to the usual graded concessions. The water rates are as follows :—

(1) For the first or single wet crop ... Rs. 15-P.A.

(2) For irrigated dry crops ... Rs. 10-P.A.

(3) For dofasal crops or two wet crops ... Rs. 22-50Ps.

(b) There is no proposal to collect the amounts in instalments.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— ఇప్పుడు ఎకరానికి రు. 52 లు పైచిలుకు కట్టవలసి వస్తున్నది. డ్రై కంవెట్‌కు ఎకరానికి రు. 40 లు కట్టవలసి వస్తున్నది. మూడు సంవత్సరాలకు బదులు రెండు సంవత్సరాలకు వసూలుచేసి మరల రెండు సంవత్సరాలకు వసూలు చేస్తే బాగుంటుంది. క్రితం సంవత్సరం పంటలు దెబ్బ తిన్నాయి. ఎఫ్. పి. ఐ. ధాన్యం కొనలేదు. ఈ విషయం మంత్రిగారికి కూడా పర్సనల్‌గా తెలుసును. అందుచేత దీనిని రీకన్సిడర్ చేసి రెండు వాయిదాలలో వసూలు చేస్తే బాగుంటుంది.

శ్రీ పి. తిమ్మారెడ్డి:— నిన్న ప్రగడ కోటయ్యగారు ఈ విషయమై చెప్పారు. నిన్న బోర్డు మెంబరుతో మాట్లాడాం. ఎక్కువగా హార్డ్‌షిప్ ఉండదు. వసూలు చేయవచ్చునని కలెక్టరు చెప్పాడు. ఎక్కడైనా హార్డ్‌షిప్ ఉంటే బోర్డుమెంబరు చూస్తాడు.

NIGHT SERVICE BUSES FROM CHIRALA TO HYDERABAD

S. No. 547–B.

S.N.O. No. 2395-E : Sri Kona Prabhakara Rao : (Bapatla)

Will the Hon. Minister for Transport be pleased to state :—

(a) how many buses are now running between Chirala and Hyderabad for night service :

(b) what are the dates on which they were placed on the road and what is the total mileage each bus has covered so far ; and

(c) when the said buses are likely to be replaced?

The Minister for Transport (Dr. M. N. Lakshminarasaiah) :—

(a) Six buses are being operated on three services (Two Night and one day).

(b) perticulars of the Six vehicles operating between Chirala and Hyderabad are as follows :—

Vehicle Number	Date first commissioned	Meterage (mileage operated upto 28-2-1971 from the date of commission)
APZ 4882	February 1969	2,91,722
APZ 4883	February 1969	2,93.931
APZ 4875	February 1969	2,76,475
APZ 5261	June 1970	1,00,277
APZ 5262	June 1970	1,10,488
APZ 5334	December 1970	26,946

(c) Vehicle Nos. APZ 4882, 4883, 4875 are due to be withdrawn shortly for complete overhaul and will be replaced when withdrawn. Vehicle Nos. 5261, 5262 and 5334 were put on road only recently and the question of their replecement does not arise at present.

శ్రీ కోన ప్రభాకరరావు :— హైదరాబాదు — చీరాల వయా ఒజయవాడ పోయే బస్సులు చాలా అధ్వాన్నమైన పరిస్థితిలో ఉన్నాయి. వాటిని రిప్లేస్‌చేసి క్రొత్తగా పెస్తారా? డీలక్సు బస్సులు వేసే విషయం ఆలోచిస్తారా?

శ్రీ ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య :— ఇప్పుడే చెప్పాను. రిప్లేస్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. కొన్ని బస్సులు విత్‌డ్రా చేస్తున్నాం.

శ్రీ కోన ప్రభాకరరావు:— ఓవర్‌హాల్ చేయడానికి విత్‌డ్రా చేయడం కాదు. క్రొత్త బస్సులు వేయాలి.

శ్రీ ఎమ్. ఎస్. లక్ష్మీనరసయ్య:— ఆటోమేటిక్‌గా క్రొత్త బస్సులే వేయవలసి వస్తుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— చీరాల బస్సు మూడు రూట్లలో వస్తుంది— నరసారావుపేట, గుంటూరు మీదుగొస్తే మాచెర్ల మీదుగాను, విజయవాడ మీదుగాను మొన్నెరాత్రి, నేమ వచ్చాను. అదిచెడిపోయి మూడున్నరగంటలు లేటుగా వచ్చింది. మాచెర్లలో మీరు గరిటలన్నా పెట్టుకోవచ్చు, చెన్నకేశవుడే వస్తానన్నా లేరు. ఆలోచించేవారు అసలులేరు ఆర్. టి. సి. ది వ్యవహార విహారం అయిపోతోంది. గ్రేట్లుకూడా లేవు. [illegible] ఇట్లా ఏందుకు నడుపుతుందంటే

విచారించే వారులేరు. నేషనలైజేషను గతి ఇట్లా ఉంది. గుంటూరు ఏరియాకు లేలాండ్స్ ఇవ్వకూడదని నిషేధించారట. ఇట్లా ఎందుకు వచ్చిందో చెబితే మంచిది.

Dr. M. N. Lakshminarasaiah :—I will get it examined.

శ్రీ కోన ప్రభాకరరావు:— రాత్రి సర్వీస్ బస్సులు ఉదయం నాలుగైదు గంటలకు చేరుతున్నాయి. వాటిని పగలంతా ఇక్కడ పిటిలో ఉంచుతున్నారు. మరలా రాత్రి రూటు మీదకు పంపుతున్నారు. దీనివల్ల రిపేర్లు వస్తూన్నాయి.

శ్రీ ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య :— ఎప్పుడైనా బ్రేక్‌డౌన్ రావచ్చు కాని ఎవ్వరూ చేరిగేది కాదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—నాగార్జునసాగర్ మీదుగా వచ్చే బస్సులకు జనం ఎక్కువ అవుతున్నారు. బస్సులు చాలడం లేదు. వేరే బస్సు కాలపీ నుంచి ఏర్పాటు చేస్తారా?

ANNOUNCEMENTS

re : Resignation of Sri Ankineedu Prasada Rao :

Mr. Speaker : I have received the following letters from the hon. Members. The first one is from Sri Ankineedu Prasada Rao.

" To the Speaker,

A. P. Legislative Assembly.

Sir,

I hereby tender my resignation of my seat in the Andhra Pradesh Legislative Assembly with effect from today. i.e. 22-3-1971.

Yours faithfully,
Sd/Ankineedu Prasada Rao."

re : Resignation of Sri Ahmed Hussain.

The second one is from Sri Ahmed Hussain which reads as follows :—(Letter written in Urdu and translated into English).

" To

The Speaker,

A. P. Legislative Assembly.

To

The President,

All India Itte-ed Muslimeen.

Sir,

I have received from the Executive and Advisory commitees of the All India Itte-ed Muslimeen. I deem it my moral duty to resign from my Assembly seat. It may be kindly accepted.

Yours faithfully,
Sd/Ahmed Hussain.

re : Resignation of Sri Khaja Nizamuddin.

The third one is from Khaja Nizamuddin.—

'To

The Speaker,

A. P. Legislative Assembly.

Sir,

I have resigned from the All India Itte-ed Muslimeenr. I deem it my moral duty to resign my seat in the Assembly.i Hence, I submit my resignation. Kindly intimate me after acceptd ing it.

Yours faithfully,
Sd/Khaja Nizamuddin."

CONSTITUTION OF HOUSE COMMITTEE
(for 1971–72)

Mr. Speaker : I am to announce to the House that the following Members have been nominated to the House Committee for the financial year 1971–72.

1. Sri J. V. Narasing Rao, Deputy Chief Minister.
2. Sri G. Thimma Reddi.
3. Sri P. Gunnayya.
4. Sri K. Sudarsana Reddi.
5. Sri P. Narasing Rao.
6. Sri B. Ratnasabhapathi.
7. Sri R. Satyanarayana Raju.

Under Rule 202 of the Andhra Pradesh Legislative Assembly Rules, I hereby nominate Sri J. V. Narasing Rao, Deputy Chief Minister, to be Chairman of the Committee.

ADJOURNMENT MOTION

re : Non-supply of water to crops from Cuddapah-Kurnool Canal.

మిస్టర్ స్పీకర్ :— ఒక అడ్వర్న్మెంటు మోషమ ఈ క్రింది విధముగా వచ్చినది :—

కర్నూలు కడప కాలువక్రింద రెండవ పారు పైరులు పెట్టుకొనుటకు గవర్న్మెంటువారు పర్మిషను ఇచ్చినారు. ఆ మేరకు రైతులు పెట్టుకుని ఉన్నారు. ఇప్పుడు వీరు నష్టపోతే పరిస్థితులు ఏంటిలోపుచున్నవి? కొన్ని కోట్ల రూపాయలు రైతులకు

నష్టము కలుగుచున్నది. కాబట్టి ప్రభుత్వము ఈ విషయం గురించి తగు చర్య తీసుకోవాలని ప్రభుత్వ దృష్టికి తెచ్చుటకు ఈ తీర్మానమును యిచ్చుచున్నాను.

శ్రీ యస్. సిద్దారెడ్డి :— రాత్రి ఆలస్యముగా ఈ నోటిసు వాకు వచ్చింది. రేపు యిన్ఫర్మేషను కనుక్కుని చెబుతాను.

Mr. Speaker:— All right; we will take up tomorrow.

(Pause)

PRIVILEGE MOTIONS

re :— Alleged divulging of the proceedings of the Estimates Committee by its Chairman

Mr. Speaker:— Sri Vavilala Gopalakrishnayya has given notice of breach of privilege against Sri Vemareddy. (To Sri Vema Reddy) The charge against you is this – that you divulged a portion of the proceedings of the Estimates Committee. There is a duty cast on the members of the Estimates Committee that they should not divulge any of the proceedings. In contravention of that convention you have divulged the proceedings of the Estimates Committee. That is the charge.

Sri C. V. K. Rao :— Sir, he is our Chairman of the Estimates Committee; he is an extremely nice man; I do not think he will commit such things.

Mr. Speaker :— If nice people commit offences we should leave them off?

Sri K. V. Vema Reddy:— (Kadiri) In the first place, when some correspondents met me, in a casual way I told them that more allocations of funds are necessary for the completion of the project to confer more benefits on the people of Rayalaseema. I never said that the Committee urged the Government for the speedy execution of the project within 5 years. There is no disclosure. I said in a very casual and general manner that more funds are necessary for the completion of the project. It is not a disclosure of the proceedings of the Committee and as such no privilege is involved.

Mr. Speaker :— In view of the statement made by Sri Vema Reddy, there is no question of breach of privilege involved. The motion is disallowed.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— వారు అట్లా అనలేదని క్లారిఫై చేశారు, తమరు రూలింగ్ యిచ్చారు.

It is an end of the matter.

re :— Arrest of Sri R. Bhoom Rao, M. L. A.

Mr. Speaker :— Sri Bhoom Rao has given notice of a Privilege Motion. It reads like this : "I hereby give notice of my intention

to move a question of privilege under Rule 173. I was arrested by the Sub-Inspector, Nabipet in the presence and with the oral orders of the Deputy Superintendent of Police, Nizamabad at Nabipet on 22-2-71 and was detained at the Police Station, Nabipet till 2 a. m. on the night of 22nd without any warrant. Thus they have restrained my freedom of functioning during the elections. Yours faithfully, R. Bhoom Rao." భూంరావుగారు దీనిలో వున్న విషయాలే చెబుతారుగదా?

శ్రీ ఆర్. భూంరావు (భోధన్) :— అవునండి.

శ్రీ జె. వెంగళరావు :— అధ్యక్ష, ఇప్పుడు దీనిలో ప్రివిలేజ్ క్వశ్చన్ ఎక్కడా రాదు. ఏందుచేతనంటే గౌరవ సభ్యులు శాసన సభ్యుడుగా తన డ్యూటీ చేసేటప్పుడు ఎవరైనా అడ్డంపడితే వస్తుంది తప్ప మరొక విధముగా రాదు. అరెస్టు చేయలేదు. ఏమీ జరుగలేదు. 22 వ తేదీ డిప్యూటీ చీఫ్ మినిస్టరుగారు వెళ్ళిన సందర్భములో భూంరావుగారు కొంతమందిని తీసుకుని వెళ్లి బ్లాక్ ఫ్లాగ్స్ చూపించి రాళ్లు వేయడానికి ప్రయత్నం చేశారు. లాఠీచార్జి చేసారు. భూంరావుగారిని పోలీసుస్టేషన్‌కి పిలిచి యిది మంచిది కాదని చెప్పి పంపించారు. అరెస్టు చేయలేదు. దీనిలో ప్రివిలేజ్ లేదు, కాబట్టి దీనిని రిజెక్టు చేయాలని కోరుతున్నాను.

Mr. Speaker :— The member says he was arrested by the Police.

శ్రీ జె. వెంగళరావు:—అరెస్టు చేయలేదు. ఎవరినైనా పిలవవచ్చు, ఎం.ఎల్.ఎ. గారికి ప్రత్యేకమైన ప్రివిలేజి లేదు. Any law of the land will apply to him also.

Mr. Speaker :— No M. L. A. can claim any extra rights or privileges. The law applies to everybody, but the point is that he says he was arrested and kept in custody.

శ్రీ జె. వెంగళరావు:— వో, సర్. నేను చెబుతున్నాను. అరెస్టు చేయలేదు. 400 మందిని తీసుకునిపెళ్లి డిప్యూటీ చీఫ్ మినిస్టరుగారిమీద రాళ్లు వేయడానికి ప్రయత్నం చేశారు. బ్లాక్ ఫ్లాగ్స్ చూపించారు. అది మంచిదికాదని పోలీసుస్టేషనుకి పిలిచి చెప్పారు. వారు వెళ్ళిపోయారు.

శ్రీ జి. లచ్చన్న :— ఇప్పుడు వారు అరెస్టు చేయలేదన్నారు. రికార్డులో అరెస్టు అని ఉండదు. మంత్రిగారు శలవిచ్చినవిధంగా పోలీసు అధికారులు ఎవరినైనా పోలీస్‌స్టేషనుకు పిలిపించి గంటలతరబడి పోలీసుస్టేషనులో కూర్చోపెట్టడానికి ప్రొవిజను ఏమయినా ఉన్నదా?

Mr. Speaker:—Against the will of any person none can be confined either in a police station or any place; that amounts to wrongful confinement. But we are concerned with the question of privilege.

If a private individual is detained it amounts to wrongful confinement and if a member of the Assembly is kept in wrongful confine-

ment, does it amount to breach of privilege? I do not deny-neither a police officer nor any offier has got a right to keep any person in confinement, i. e., restricting the freedom of an individual; it amounts to wrongful confinement about which they can certainly take action in a court or law.

శ్రీ జి. లచ్చన్న:— తమరు చెప్పినంతవరకు ప్రివిలేజి క్రింద రావలసిన పాయింటు ఉంది.

Mr. Speaker :— If an M. L. A. is arrested there is a duty cast upon the Police to send immediately information to the Speaker. I have not received information.

Sri G. Rajaram :— That has not been done.

Mr. Speaker :— But they say they have not arrested the person at all.

శ్రీ జి. లచ్చన్న:— ఆయనను అరెస్టు చేయలేదని మంత్రిగారు పాజిటివ్‌గా చెబుతున్నారు. వచ్చిన రిపోర్టును ఆధారపడి చెబుతున్నారు. పోలీసుస్టేషనుకు పిలిపించి సాయంత్రం వరకు పోలీసు స్టేషనులో అక్కడ పెట్టారు. ఓరల్‌గా పిలిచి అరెస్టుచేసి ఉంటారు తమరు చదివారు. క్లారిఫికేషను ఏమంటే అరెస్టు అనేమాట చెప్పక పోయినా అరెస్టు చేయలేదని రిపోర్టు తెప్పించుకున్నా ఓరలుగా పిలిపించి మనుష్యులను పోలీసు స్టేషనులో పెట్టే ప్రొసీజరు ఉన్నదా?

Sri C. V. K. Rao :— Let us hear the member what he has got to say. The Minister says the member was not arrested; the member says he has been arrested and put under wrongful confinement. Let us hear him what happened. He must have been taken forcibly and detained for some time, that would mean wrongful confinement.

Mr. Speaker :—According to what the member has mentioned, it might amount to wrongful confinement.

శ్రీ ఎ. మాధవరావు :— ఒక గౌరవసభ్యుడు ఒక విషయం చెప్పినప్పుడు ప్రివిలేజి తెచ్చినప్పుడు మంత్రి వర్యులు క్రిందినుంచి వచ్చిన రిపోర్టును చదవడమేనా, లేక వాస్తవం ఏమిటి అని తేల్చుకోడానికి ఒక పధకం ఒక ప్రొసీజరు సూచించాలి. లేకపోతే క్రిందనుంచి వచ్చిన రిపోర్టునే స్టేటుమెంటుగా చదవడం జరుగుతుంది. అట్లా కాకుండా ఒక ప్రొసీజరు రూపొందించితే బాగుంటుంది.

శ్రీ జి. రాజారాం (బాలకొండ) :— అధ్యక్ష, గౌరవ భూమ్‌రావుగారు తమ ప్రివిలేజి నోటీసులో స్పష్టముగా బాధ్యతగా చెప్పారు. డి. యస్. పి. ఓరల్ ఆర్డర్స్‌పైన యస్. ఐ. గారు ఆయనను అరెస్టులోకి తీసుకొని పోలీసుఠాణాకు తీసుకు వెళ్లి సాయంత్రము గం. 7-30 నుంచి రాత్రి 2 గంటలవరకు వుంచారని అన్నారు. అది క్లియర్ అరెస్ట్ అని వారు చెబుతున్నారు. వారిని నమ్మవలసివచ్చింది. అరెస్ట్ చేయ బడలేదని కాదు. అరెస్ట్ చేసినతరువాత స్పీకరుగారికి ఆ ఇన్ఫర్మేషను పెంటనే ఇచ్చే బాధ్యత ఆ పోలీసు ఆఫీసర్స్‌మీద వుంది. ఆ ఇన్ఫర్మేషన్ యివ్వలేదు. అరెస్ట్‌చేసిన

ఇన్ఫర్మేషన్ యివ్వలేదు. వదిలివేసిన ఇన్ఫర్మేషన్ యివ్వలేదు. తప్పక బ్రీచ్‌ఆఫ్ ప్రివిలేజి జరిగింది. దీనిని ఎంక్వయిరీ చేయించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ బి. పురుషోత్తమరావు (వర్ధన్నపేట) :— అధ్యక్ష, భూమ్‌రావుగారిని పోలీస్‌స్టేషనుకు పిలిపించిన వ్యవహారమును మంత్రిగారుకూడ ఒప్పుకొన్నారు. సాయంత్రము గం. 7-30 నుంచి రాత్రి 2 గంటలవరకు పోలీస్‌స్టేషనులో యిన్ని గంటలు కూర్చొబెడితే ఎందుకు కూర్చొనబెట్టినట్లు? మంత్రిగారు శలవిస్తూ మర్యాదగా నడచుకోవాలని చెప్పి వెళ్లగొట్టారని అన్నారు. ఆ వర్డ్ అర్థముచూచినపుడు బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజి వుందని మనవి చేస్తున్నాను. డి. యస్. పి. గౌరవసభ్యుని పోలీస్ స్టేషనుకు పిలిచి మర్యాదగా నడుచుకోవాలని వార్నింగ్‌యిచ్చే అధికారము వారికి ఏవిధంగా వుంటుందో శలవు యివ్వాలి. ఎవరైనా చట్టానికి వ్యతిరేకముగాచేస్తే వారి మీద చట్టరీత్యా కేసు పెట్టవచ్చును. చర్య తీసుకొనవచ్చును. ఛార్జిషీటు పెట్టవచ్చు. ఇవన్నీచేయకుండా ఓరల్‌గా తన యిష్టమువచ్చినట్లు ఒక శాసనసభ్యుని పోలీస్‌స్టేషనుకు పిలిపించి అక్కడ 7-30 నుండి రాత్రి 2 గంటలవరకు కూర్చోబెట్టి మర్యాదగా నడుచుకోవాలని, వారికి మర్యాదలేదనేవిధంగా వారితో వ్యవహరించి వంపడము ప్రివిలేజి కాకపోతే ఏది ప్రివిలేజి అవుతుందో ఆలోచించాలి. తప్పక ఇది బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజి అవుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఆర్. భూమ్‌రావు:— అధ్యక్ష, 22 వ తేది సాయంత్రము ఏలక్షను కార్యక్రమాలలో గ్రామాలలో తిరిగి సుమారు 7 గంటలకు నబీపేటకు వచ్చాను. అక్కడ జె. వి. నరసింగరావుగారి ప్రోగ్రామ్ ఉందని 6, 7 వేల మంది ప్రజలు బ్లాక్ ప్లాగ్ డిమాన్‌స్ట్రేషన్ చేయడానికి త్రోవకు ఇరుప్రక్కలా నిలబడివున్నారు. అక్కడనే ఆఫీసుదగ్గర నేను నిలబడి కొందరు గ్రామపెద్దలతో మాట్లాడుతూవుండగా అంతలో డెప్యూటీ ఛీఫ్ మినిష్టరుగారు రావడము జరిగింది. బ్లాక్ ప్లాగ్ డిమాన్‌స్ట్రేషన్ రావడము, తరువాత కారు వెళ్ళిపోయింది. ఉప ముఖ్యమంత్రిగారు స్టేజిమీదకు వెళ్లిన తరువాత – అక్కడకు ఆఫీసు సుమారు 2 ఫర్లాంగులు వుంటుంది. డి. యస్. పి. ని అక్కడున్న కాంగ్రెసు కార్యకర్తలు తీసుకువచ్చి అక్కడున్న ప్రజలను విచక్షణా రహితముగా లాఠీఛార్జి చేయించడము, తరువాత మా ఆఫీసువద్దకు తీసుకవచ్చి ఆఫీసులో లాఠీఛార్జి చేయించే సందర్భములో ఇది ఏమి? మీరు అన్యాయముగా ఆఫీసులో కూర్చొన్నవారిని కొట్టిస్తున్నారు. ఇది మంచిదికాదు, పద్ధతికాదు. వారు మిమ్ములను ఏమి అన్నారు అని నేను డి. యస్. పి.తో మాట్లాడేటపుడే వారు అక్కడున్న యస్. ఐ. ని పిలిచి నన్ను అరెస్ట్ చేయాలని చెప్పడము, సుమారు గం. 7-30 కి అరెస్ట్‌చేసి రాత్రి 2 గంటలవరకు పోలీస్‌స్టేషనులోనే వుంచడము జరిగింది. అంతకుముందే నబ్బిపేటలో బహిరంగసభలో కొందరిని అరెస్ట్‌చేసి తీసుకువచ్చి పెట్టారు. వారుకూడ అక్కడ వున్నారు. ఉప ముఖ్యమంత్రిగారి బహిరంగసభ అయినతరువాత డి. యస్. పి నిజామాబాదునుండి వచ్చి రాత్రి 2 గంటలకు నన్ను. ఆర్మూరు తాలూకానుంచి తీసుకువచ్చిన కార్యకర్తలను పోలీస్‌స్టేషను నుంచి వదలిపెట్టడము జరిగింది. మంత్రిగారు చెప్పినది తప్పు. నన్ను పోలీస్‌స్టేషనుకు పిలిపించారు అనేమాట వాస్తవము కాదు. బహిరంగముగా 6, 7 వందలమంది ఎదుట డి. యస్. పి. యస్. ఐ. తో

నన్ను అరెస్ట్‌చేసి తీసుకువెళ్లాలని చెప్పడము, నన్ను రాత్రి 2 గంటలవరకు అక్కడనే వుంచడము జరిగింది. సభ్యునిగా నాకు వున్నహక్కులకు భంగము కల్గిస్తూ, నా విధిని నిర్వహించుకొనకుండా డిటెయిన్ చేశారు. అందువల్ల తప్పక హక్కుల సంఘానికి పంపించాలని కోరుచున్నాను.

Mr. Speaker :— I will give my ruling tomorrow.

Sri C. V. K. Rao :— You said whether this would amount to a breach of privilege or not. This is a clear case of breach of privilege, Sir.

Mr. Speaker :— I will get it examined. Simply because you say or somebody else says that it is a breach of privilege, it does not become one.

Sri C. V. K. Rao :— I am only putting it before the House; Sir It is a loud thinking.

Mr. Speaker :— I will consider whether a prima facie case is made out or not. If I consider that there is a prima facie case made out even without putting it to the House, I will refer it to the Committee. If I feel any doubt, I will ask the House whether it would amount to a breach or not. The point here is this : the Member says that he was arrested and kept in police station for 1½ hours or 2 hours.

Sri G. Raja Ram :— No, Sir, it is for 5 hours.

Mr. Speaker :— Whether it is five hours of half-an-hour, it would be immaterial, if it is against law. This statement of the Member, namely the arrest, is denied by the Minister for Home.

Sri C. V. K. Rao :— Will the Minister admit any fault on the part of his department, Sir. That should not be the criterion. You are the Judge. Even the D. S. P., according to the member, said that 'you are under arrest'.

Mr. Speaker :— The member says that he was arrested under the oral instructions from D. S. P. That is his allegation.

Sri B. Ratnasabhapathi :— Even the Minister had admitted that the Member with his friends had been taken to the Police Station. The fact that he has been taken to the Police Station has not been denied by the Minister. Whether it is a legal arrest or not-that is the point to be decided by you. Even the Member has said that the member had been kept in the Police Station, for more than 5 hours. That is a fact.

Sri K. Brahmananda Reddi : Please do not misinterpret. The Minister has said that the fact of arrest is untrue, is false. They were only invited to the Police Station and told that such things should not happen.

(Several members rose in their seats and began speaking).

Mr. Speaker : Whatever the Minister has said previously is there on record. I wil get it examined. Why are you worried? So many reporters are recording, and if necessary, I have got to see

the tape-recorder also. I will call for the proceedings and action them.

Sri K. Atchuta Reddy: He has been taken to the police station. That is an admitted fact.

శ్రీ జి. లచ్చన్న :—గౌరవ సభ్యులు, మంత్రిగారు చెప్పిన ఫ్యాక్ట్స్ తమ ముందుకు వచ్చినవి. బ్లాక్‌ఫ్లాగ్ డిమాన్‌స్ట్రేషన్ అయిపోయింది. మీటింగులో లాఠి చార్జీ అయిన తరువాత గౌరవ సభ్యులు కి. యస్. పిని కలుసుకొని లాఠీ చార్జీ చేయడము ధర్మమా అని అడిగితే అరెస్ట్ చేయాలని పబ్లిక్‌గా 100 మంది ముందు చెప్పినట్లు, గౌరవ సభ్యుడిని యస్. ఐ. గారు పోలీసు స్టేషనుకు తీసుకువెళ్ళారని గౌరవ సభ్యులు చెబుతున్నారు. అరెస్ట్ అనేమాట లేదని మంత్రిగారు, ముఖ్యమంత్రి గారు, చెబుతున్నారు. పోలీసు స్టేషనుకు టీ పార్టీకి ఇన్వైట్ చేశారు. అట్లా చేయ వద్దు అని అన్నారు. ఇదే తేడా అధ్యక్ష.

Mr. Speaker: Whatever the difference I will act upon your statement or the statement of the Chief Minister. I will verify the statement of the Minister and then given my ruling.

శ్రీ జి. రాజారాం:— డి. యస్. పి. ఓరల్‌గా వారిని అరెస్ట్ చేయాలని చెప్పగానే యస్. ఐ. వారిని అరెస్ట్ చేసి తీసుకువెళ్లారని గౌరవ సభ్యులు చెబుతున్నారు. This House has to believe the hon. Member of this House. There is no other way for us. Only during the enquiry, we will have to call witness and others. But we will have to rely upon the statement made by the hon. member. There is no other go.

శ్రీ కె. అచ్యుతరెడ్డి (కొడంగల్):— మినిష్టరుగారు చెప్పిన మాటలకు వున్న విలువ గౌరవ సభ్యులు చెప్పిన దానికి లేదని అభిప్రాయమా?

Mr. Speaker: I am not expressing any opinion. Nobody has expressed any opinion.

Sri C. V. K. Rao: He was not permitted to take food. He was taken into wrongful confinement and kept there till 2.30. There is a most mischivous thing, a shameful thing. How can the Minister say he (the member) was not put under wrongful confinement?

Mr. Speaker :— The point is, according to the Member the fact was.....which is denied by the Home Minister.....that he was arrested and kept in Police custody for 5 hours and that fact was not reported to the Speaker though under the Rules it should be done. Assuming for a moment that he was arrested.....I believe the statement of the hon. Member.....the question is wether it should be reported to the Speaker and failure to inform the Speaker of the arrest amounts to a breach of privilege. I shall examine it.

శ్రీ టి. పురుషోత్తమ రావు :—దాని మెరిట్ మీద, నిజమా అబద్ధమా అవేది ఎవరమూ క్వశ్చన్ చేసే పరిస్థితిలో లేము. దానిని మనం విశ్వసించాల్సిన అవసరం

వుంది. అయితే మినిష్టరు గారు చెప్పేది సెకండ్ హ్యాండ్ ఇన్ఫర్మేషన్. వారు అరెస్టు చేయలేదు అని టెక్నికల్‌గా చెప్పటం జరుగుతున్నది. పోలీసు స్టేషనకు తీసుకరావడం కేసు పెట్టి చట్టరిత్యా చేయవలసినవి చేస్తే అది వేరు విషయం కాని పోలీసు స్టేషనుకు తీసుకవచ్చి ఆరు గంటలు కూర్చోపెట్టడం అనేది తమరు దృష్టిలో పెట్టుకోవాలి.

Mr. Speaker :— You are repeating the same thing. The only question is whether failure to report to the Speaker amounts to a breach of privilege.

శ్రీ కె. లక్ష్మణ్ బాపూజి (బోనగిరి) :— ఈవిషయంలో ప్రైమఫేసీ కేస్ క్లియర్‌గా వుందని మనవిచేస్తున్నాను. మనకు అనేక సంఘటనలు వున్నాయి– పార్లమెంటులో జరిగినవి, నాగపూరులో జరిగినది కూడ వుంది. On the face of the facts mentioned by the Member it should be taken as a prima facie truth.

Mr. Speaker :— The case which you are referring to is when a member of the Lok Sabha was arrested while the Lok Sabha was in session, and the member was prevented from attending the Lok Sabha when it was in session.

శ్రీ కె. లక్ష్మణ్ బాపూజి :— ప్రైమఫేసి కేస్ వుందని తమరు రిఫర్‌చేస్తే మంచిది. లేకపోతే హౌస్‌కు వచిలిపెడతాము అంటే రేపు ఆకేసుల వివరాలు తీసుకువస్తాము. మంత్రిగారు కూడ పోలీసు స్టేషనకు తీసుకువెళ్లిన దానిని డినై చేయడంలేదు. మెంబర్ చెప్పేది యధార్థమా. మంత్రి గారు చేప్పేది యదార్థమా అనేది కమిటీ ముందు రుజువు కావాలి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- Failure of reporting the arrest... whether it comes under breach of privilege. ఇది వరకు ఇటువంటి కేసు ఒకటి వచ్చింది. ఫస్ట్ ఎనంబ్లిలో. కె. ఎల్. నరసింహారావు గారిని కమ్యూనిష్టు మెంబరును కొత్తగూడెం సబ్ ఇన్స్‌పెక్టర్ అరెస్టు చేసి రిపోర్టు చేయలేదు. దానిని కాశేశ్వరరావుగారు ఆ ఇస్యూ తీసుకొని ఎందుకు రిపోర్టుచేయలేదు అని అంటే ప్లైల్యూర్ అన్నారు. అప్పుడు హి వజ్ రిప్రిమాండెడ్ ఇన్ ది హౌస్ ఇట్ వెళ్ళ.

Mr. Speaker :—I shall get it examined.

Sri G. Rajaram :—Failure on the part of the arresting authority అని అడుగుతున్నారు, ఇది ఆబ్లిగేటరి సర్. We need not quote instances. It is obligatory on the part of the arresting authority to inform the Speaker of the arrest, remand or release on bail. Failure of that obligation is a breach of privilege.

డా. టి. వి. యస్. చలపతి రావు :— గౌరవసభ్యులు భూమ్‌రావు చెప్పిన దానిలో మంత్రి గారు అంగీకరించిన దానిలో ఒక కామన్ విషయం వుంది. That he was taken to the Police Station was a fact. The member says that it was under arrest that he was taken. The Home Minister

denies that the member was under arrest. Under the circumstances, is it open, is it in order for the Chief Minister to say that it is 'false'. I do not think it is proper, Sir. Either he should withdraw it or it should be expunged from the proceedings.

శ్రీ ఆర్. భూమ్‌రావు:-40 మంది వున్న చోట లాటిచార్జి చేసిన సందర్భంలో డి.ఎస్.పి. గారు నాప్రక్కనే వున్నారు. అన్యాయంగా, అనవసరంగా, ప్రశాంతంగా కూర్చున్న ప్రజలమీద లాఠిచార్జి చేస్తున్నారు. అది మంచిది కాదు అని అంటే ప్రక్కనున్న సబ్ ఇన్స్‌పెక్టరును పిలచి అరెస్టు చేసి పోలీసు స్టేషనుకు తీసుకువెళ్లు అని వర్బిక్‌గా చెప్పారు. మంత్రిగారు చెప్పినట్లు ఏదో విషయం తెలుసుకోటానికి కాని, వచ్చి చెప్పటానికి కాదు. అరెస్టు చేసి తీసుకువెళ్లి ఏడు గంటలు పాటు పోలీసు స్టేషనులో వుంచారు. మంత్రిగారు చేసిన స్టేటుమెంటు సరైనది కాదు.

re :— Produce to be followed in presenting the budget.

Mr. Speaker :— I have received the following notice of breach of privilege motion from Dr. T.V S. Chalapatirao :—

"Under Rule 173 of A.P.Assembly Rules of Procedure, I hereby give notice of a Privilege motion against Sri K. Brahmananda Reddy, Chief Minister. The following are the reasons :—

1. The first Budget (vote on account) for the year 1956–57 was framed on the basis of a Note prepared by the Finance Department in February 1957 on the terms of the "Gentlemen's Agreement" 1956. The Note was duly approved by the Cabinet. It provided for the allocation of expenditure of ten departments of the Government, between the regions of Andhra and Telengana in the ratio of 2 : 1.

చడం కాని ఆమోదించడం కాని జరుగలేదు. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఆలోచిస్తే ఏ విధంగానైనా ఈ అంకెలను తగ్గించాలని చూడడమే కాకుండా రాజకీయంగా పూర్తిగా స్టేప్స్‌గా తయారుచేసి పరిపాలన సాగించాలనే ఉద్దేశంతో మిడ్ టరం ఎన్నికలను శాసన సభకు కూడా తేవాలని యోచిస్తున్న సంగతి తమకు తెలుసు. శాసన సభ రేపు ఎల్లుండితో అయిపోయినాక కేబినెట్ నిర్ణయం ఏమి చేస్తుందో తెలియదు, ఎన్నికలు పెట్టి తెలంగాణాలో డబ్బు ఖర్చుపెట్టి– ముఖ్యంగా వదంతులు ఎమున్నాయంటే తెలంగాణా ఎన్. జి. ఓ. లను, తెలంగాణా సర్వీసెస్‌ను, పోలింగు ఆఫీసర్సుగా ప్రిసైడింగ్ ఆఫీసర్సుగా పెట్టకుండా ఆంధ్రనుంచి యితర రాష్ట్రాలనుంచి తీసుకువచ్చి తమ యిష్టం వచ్చినట్లు గుద్దించుకుని ప్రజాస్వామిక పద్ధతుల ద్వారా తెలంగాణా ప్రజలు తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చకుండా చేయాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని వింటున్నాము. ఈ విధముగా పాలకులలాగ ఒక కాలసీగా తయారు చేయాలనే ప్రయత్నం జరుగుతోంది. అటువంటి ప్రయత్నం జరిగితే తెలంగాణా ప్రజలందరూ రెచ్చగొట్టినట్లవుతారు. వోట్ల ద్వారా అభిప్రాయం వ్యక్త పరచడానికి అవకాశం కల్పించకపోతే తుపాకులు పట్టవలసిన అవసరం కలుగుతుందని హెచ్చరించవలసి వుంది. ఈస్టు పాకిస్తాన్ ప్రజలు వెస్టు పాకిస్తాన్ పెత్తనం క్రింద అణిగిపోతే హైకోర్టు జడ్జెస్ వరకు, సుప్రీం కోర్టు జడ్జెస్ వరకు రివోల్టు చేశారు యాహ్యాఖాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా. తెలంగాణా సీనియర్ ఆఫీసర్సుకు అటువంటి అభిప్రాయం ఏర్పడింది. 1968–69 నుంచి ఆందోళన మొదలయినప్పుడు ఫైనాన్స్ డిపార్టుమెంటులో ప్రత్యేకంగా అంకెలను, లెక్కలను డిస్లేటు చేసి గారడీ చేసి ఏ విధముగానైనా సర్‌ప్లసెస్ రాకుండా చేయాలనే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తున్నది. 1968 నుంచి పొలిటికల్‌గా ఒత్తిడి చేసి ఫైనాన్స్ మీనిస్టరు ఎవరున్నా సరే ఈ విధముగా చేయండని చెప్పారు. 1968–69 తదుపరి యిటువంటి ప్రయత్నం సాగుతున్నది. కార్పొరేటు బాడీస్ లెక్కలు ఎన్నిసార్లు రీజియనల్ కమిటి ఆడిగినా మాకు సమర్పించలేదు. లెక్కలు చూపించకుండా పక్షపాతంగా పరిపాలన సాగిస్తున్నారు. దీనివల్ల ఫెయిర్ ఎలక్షన్సు జరుపకపోతే యిప్పుడే నేను మనవి చేసినట్లు తీవ్రమయిన తెలంగాణా ఆందోళన లేవదీయవలసి వస్తుంది, అటువంటి పరిస్థితి రాకముందే మొన్న పార్లమెంటు ఎన్నికలలో 14 సీట్లలో 10 సీట్లు ప్రజాసమితి గెలుచుకుని ప్రత్యేక తెలంగాణా కావాలని ఎన్నికల ద్వారా బలపరిచింది. ఇప్పటికయినా ప్రజాస్వామ్యంలో ఉన్నాము కాబట్టి ఆంధ్ర, తెలంగాణా ప్రజలలో విద్వేషాలు పెరగకముందే ప్రత్యేక తెలంగాణా యివ్వడము సమంజసమయిన విషయం. ఆ విధముగా చేయవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. అందుగురించి రీజియనల్ కమిటీని తక్షణమే సమావేశపరచవలసిన అవసరం వుంది. అందులో భార్గవా కమిటీ రిపోర్టు గురించి అకౌంట్స్ గురించి తీవ్రంగా పరిశీలించవలసి ఉన్నది. ఈ సమయంలో మధ్యంతర ఎన్నికలు వచ్చే సందర్భంలో తెలంగాణా శాసన సభ్యులతో ముఖ్యంగా అటువైపున కూర్చున్న వారితో మనవి చేస్తున్నాను. ఇప్పటికైనా కండ్లు తెరవండి. గడచిన రెండు పంచవత్సరాలనుంచి తీవ్రమయిన ఆందోళన ఏదయితే

జరుగుతున్నదో, దానిలో ఎవరైతే బలి అయినారో ప్రత్యేక రాష్ట్రం కావాలని బలి అయినారో వారి స్వార్థం కొరకు కాలేదు. 13 సంవత్సరాలనుంచి ఆంధ్ర పాలకులు సాగిస్తున్న దోపిడిని అరికట్టాలని, గౌరవమైన జీవితం గడపాలనే ఉద్దేశంతో ఉద్యమం సాగిస్తున్నారు గాబట్టి ప్రకా ప్రతినిధులు ప్రజలకు అండగా ఉండవలసిన అవసరం ఉంది. ఇప్పటికైనా ముఖ్యంగా అటువైపు కూర్చున్న కాసన సభ్యులు ధైర్యం తెచ్చుకుని తెలంగాణాలో ఉండవలసి వున్నది కాబట్టి తెలుగాణాలో ప్రతిక వలసి వున్నది కాబట్టి యిప్పటికయినా ఎత్తుగడలు ఎట్లా సాగుతున్నాయో దృష్టిలో వుంచుకుని ప్రత్యేక తెలంగాణా రాష్ట్రి వాంచను బలపరచి ప్రత్యేక తెలంగాణా సాధనకు కృషిలో భాగస్వాములు కావాలని మనవిచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య:— అధ్యక్ష.- ఇప్పుడు ఈ వోట్ ఆన్ అకౌంట్ వల్ల ప్రభుత్వం రు. 248, 50, 52, 00,000 లు తీసుకుంటుంది. ఇంత పెద్ద మొత్తమును వారు వోట్ ఆన్ అకౌంట్ పైన తీసుకునేటప్పుడు రాష్ట్రాన్ని ప్రధానంగా ఎదుర్కునే టటువంటి సమస్యలను గురించి ఏ విధముగా ఖర్చుపెడతారో, వాటిని ఏ మాదిరిగా పరిష్కారం చేయడానికి ప్రభుత్వం పూనుకుంటుందో అవేటటువంటి విషయాన్ని కూడా క్షుణ్ణంగా ఆలోచన చేసి ఆ డబ్బును డ్రా చేయాలి. ప్రధానంగా మన రాష్ట్రంలో ధరలపెరుగుదలను తగ్గించడానికికాని నిరుద్యోగ నిర్మూలనకు కాని దరిద్రం తరుగుదలకు కాని ఏ ప్లాను వేశారు, ఏ పరిశ్రమలకు పెడతారు, 71-72 కు ఏ మేరకు తగ్గిస్తామనే విషయం ఎక్కడా చెప్పలేదు. చెదురు ముదురుగా యిక్కడా అక్కడా చిన్న చిన్న విషయాలను గురించి చెబుతున్నారుకాని, ఆ చిన్న విషయాలు ఈ పెద్ద రాష్ట్రానికి సంబంధించినటువంటి సమస్యలను పరిష్కరించేటటువంటి వ్యవహారంగా ఈ బడ్జెటు తయారు కాలేదు, ఇది కేవలం రొటీను బడ్జెటుగా మాత్రమే తయారయినది. సమస్యలను పరిష్కారం చేసేటటువంటి పరిస్థితిలేదు. కపీసం రాష్ట్రానికి సంబంధించినటువంటి రెండవ తరహా సమస్యలను పరిష్కారం చేస్తున్నామా అంటే అదీ లేదు, ఎట్లా అంటే ఈ ప్రభుత్వ యంత్రాంగం నడవాలి. వారు కొన్ని విషయాలు చెప్పారు. హామీలు యిచ్చారు. అగ్రిమెంటులో ఎంటరు అయినారు. కపీసం ఈ 248,50,52,000 రూపాయలతో వారు ఏ హామీలు యిచ్చారో వాటిని దక్కించుకున్నారా మొట్టమొదట ప్రయివేటు కాలేజీలకు గ్రాంట్స్-యిన్- ఎయిడ్. మన రాష్ట్రంలో 9 ప్రయివేటు కాలేజీలు 1967 సంవత్సరము నుంచి యింతవరకు తెరవబడ్డాయి.

ఈ 9 ప్రయివేటు కాలేజీలకూడా రెండు సంవత్సరాలు మీరు మీ డబ్బుతో నడుపుకున్న రెండు సంవత్సరాలు అయిపోయిన తరువాత గ్రాంట్స్-యిన్-ఎయిడ్ యిస్తామన్నారు. డి. యస్. రెడ్డి కమిటి సిఫార్సులప్రకారం పెంట్ పర్సంట్ గ్రాంట్స్ ఫ్యూస్స్ జీతాలతోపాటు మొత్తం డబ్బు భరించుకుంటూమని ప్రభుత్వం హామీయిచ్చింది. కాని అధ్యక్ష. విచిత్రం ఏమిటంటే యిచ్చినటువంటి హామీని ఏ మేరకు నెరవేర్చింది. ఆపలు నెరవేరిందా అని వ్రశ్నించుకుంటే హామీమాత్రం మిగిలిపోయింది. డబ్బు

మాత్రం యివ్వలేదు. వారి పరిస్థితి ఎట్లావుంది అంటే కాలేజీలను మూసివేసుకునే పరిస్థితిలో ఉన్నారు. లెక్చరర్సుకు జీతాలు యివ్వలేని పరిస్థితిలో వున్నారు. పైగా వారిని యూ. జి. సి. ప్రకారం జీతాలు అమలు పరచాలని ప్రభుత్వం ఆదేశించింది. మంచిదే కాని యు.జి.సి. స్కేల్సును అమలుపరిచిన తరువాత మీరు యివ్వవలసిన గ్రాంట్స్ ఇన్-ఎయిడ్ యివ్వకుండా కేవలం మీరు ఏదో చేసుండి, మా వంతు కార్యక్రమం మేము చేయము అని విడిచిపెట్టడం విద్యావిధానానికి చాలా దెబ్బ తగులుతుంది. కాబట్టి మీరు యిచ్చిన హామీలను నిలబెట్టుకోండి. ప్రభుత్వ హామీ అంటే ఏమిటి? తప్పకుండా అమలు జరుగుతుంది. ఉదాహరణకు మార్కాపురం యస్. కె. వి. బి. కాలేజీ 1967-68 లో స్టార్టు అయినది. 1-4-1969 నుండి గ్రాంటు రావాలి. రాలేదు. వారి యొక్క పరిస్థితి ఏమిటి? కాలేజీలకు అమోద ముద్రవేసి వాటికి యిచ్చిన హామీ వ్యర్థ పోతుందా. లేకుంటే మీరు డబ్బు యిస్తారా? ఏమిటి మీ విధానం? దానిని తప్పకుండా విశదీకరించాలి. హియర్ అండ్ నౌ గా ఏ హామీ యిచ్చారో దానిని నిలబెట్టుకోవాలి. కాలేజీలు మూతపడకుండా లెక్చరర్సుకు జీతాలు వచ్చే పరిస్థితికి దారి తీయాలి. అది మీరు మొట్టమొదట చేయవలసిన కార్యక్రమం. దానికి సంబంధించినది అప్రొప్రియేషన్సులో ఎక్కడాలేదు. తరువాత రాష్ట్రం మొత్తంమీద చర్చిత చర్వణంగా వస్తున్న సమస్య ఏమిటంటే హరిజనుల ఇండ్ల సమస్య. దాని గురించి ఎన్నిసార్లు చెప్పినా వింటే భారతం వినాలి. తింటే గారెలు తినాలి అన్నట్లు ప్రభుత్వం వింటూ వుంటుందిగాని తగిన చర్యలు తీసుకోవడం లేదు. 14 సంవత్సరాలు, 15 సంవత్సరాలు యిండ్ల స్థలాలు రాకుండా యిండ్లు నిర్మించబడకుండా హరిజనులు ఉన్నారంటే యిక్కడ కూర్చుని మనం సోషలిస్టు నినాదాలు చేస్తున్నాం అంటే వాటి అర్థం ఏమీ కనిపించడం లేదు. ఇండ్ల స్థలాల సమస్య హియర్ అండ్ నౌ పరిష్కరించడానికి ప్రొపోజరు అడ్డం వస్తున్నదంటే ప్రొపోజరును సింప్లిఫై చేయండి, తగ్గించండి. ఆక్రమించుకున్న వారికి గ్రామాలలో 10 సెంట్లు, టౌన్సులో 5 సెంట్లు, పట్టణాలలో 3 సెంట్లు కేరళ పేటర్న్లో అనుసరించాలి, యిండ్ల స్థలాల విషయం చాలా చాకచక్యంగా నుళువుగా పరిష్కారం చేయాలి. ప్రొపోజరు అడ్డము వచ్చిందని చెబితే అర్థము లేదు. ప్రొపోజరును సింప్లిఫై చేయాలి. హరిజనులకు ఇళ్ళస్థలాలు వెంటనే యివ్వాలి. హరిజనుల ఇళ్ళస్థలాలకు ఎంతైనా కేటాయించాము. డబ్బు వుంది. ఖర్చుపెట్టడము లేదు అని యిక్కడ చెబుతూ వుంటారు. కలెక్టరును, జిల్లా పరిషత్తులను కలిసి హరిజనులకు ఈ డబ్బును కేటాయించాలని అడిగితే వారి దగ్గర డబ్బు లేదని అక్కడ చెబుతారు. ఇది చాల విచిత్రముగా వుంటున్నది. వీరు చెప్పే డబ్బు ఎక్కడకు పోతున్నదో అర్థము కావడంలేదు. క్రాష్ ప్రోగ్రామ్స్ క్రింద తీసుకోవాలి. ఎంత డబ్బు అవసరమయితే అంత యిచ్చి హరిజనులకు ఇళ్ళస్థలాలు ప్రొవైడ్ చేయాలి. రోడ్స్ కోసము రైతుల భూములు తీసుకొంటాము. పబ్లిక్ యుటిలిటీ కోసము తీసుకోవచ్చును, దానికి కాంపన్సేషన్ యిచ్చే విషయము మనకు పట్టదు. మార్కాపూర్ మంచి రోర్నాల్‌కి రోడ్ వేశారు. కొన్ని భూములను ఆక్రమించుకొని రోడ్ వేశారు. మంచిదే. 1958 మంచి యిప్పటివరకు కాంపెన్సేషన్ పే చేయలేదు. అక్కడే యింకొక గ్రామములో చెరువు క్రింద వున్న

200 ఏకరాల భూమిని తీసుకొన్నారు. వేరే భూమి కొనుక్కోడానికి డబ్బు లేదు. ఏమిటి అంచే అవార్డ్ పాస్ చేయడము లేదు అంటున్నారు. దానిలో ప్రొసీజరు అంటారు. 248 కోట్ల చిల్లర కన్సాలిడేటెడ్ ఫండ్ నుంచి అప్రాప్రియేషన్ పాస్ చేస్తున్నప్పుడు భూములు పోగొట్టుకొన్న రైతాంగానికి యివ్వవలసిన నష్టపరిహారమును వెంటనే యివ్వాలి. పునరావాసము వెంటనే కల్పించాలి. అది ప్రభుత్వ బాధ్యత కాదా? ఇది ఒక్క జిల్లా విషయమే కాదు. మొత్తము రాష్ట్రవ్యాప్తముగా వుంది. అందువల్ల ఈ సమస్యను వెంటనె పరిష్కారము చేయాలని మనవి చేస్తున్నాము. పేమెంటు ఆఫ్ సాలరీస్ టు టీచర్స్ చాల విచిత్రముగా వుంది. కోట్ల రూపాయలు బడ్జెటు మనము ఆమోదిస్తూ వుంటాము. కాని అక్కడ టీచర్లకు. గాంగు కూలీలకు, సేవకులకు జీతాలు వుండవు. పోలీసు కానిస్టేబుల్సు డి. ఎ టి. ఎ. లు ఎక్కువ చేయాలని చెపుతూ దానికి డబ్బు లేదని గోలపెట్టే పరిస్థితులు ఎందుకు వుండాలిఁ 248 కోట్లు తీసుకుంటున్నప్పుడు టీచర్లకుగాని, తక్కిన చిన్న ఉద్యోగులకు గాని జీతాలు యిచ్చే విషయంలో ఎందుకు జాగ్రత్త తీసుకోరుఁ ఇంత స్టాఫ్ వుంది. ఇంత కేటాయించాలి అనేది తెలుసుకొని పరిష్కారము చేయాలి. ప్రైమరీ హెల్త్ సెంటర్సులో 14 మాసాలుగా జీతాలు లేకుండా వున్నారు. రూరల్ డిస్పెన్సరీలలో డాక్టర్లకు 14 మాసాలుగా జీతాలు లేవు. మీ మీ శాఖలకు సంబంధించిన స్టాఫ్‌కి జీతాలు సక్రమంగా సకాలములో యివ్వలేని వారు అధికారములో వుండడానికి అర్హత వున్నదా అని ప్రశ్నించడానికి అవకాశము వుంటుంది. ఫైనాన్సు మినిస్టరుగారు తక్కిన శాఖల విషయములో కూడ జాగ్రత్త వహించాలి. కుంభకర్ణుడు 6 నెలలు నిద్రపోయినా 6 నెలలకు అయినా లేస్తాడు. కాన మన ప్రభుత్వమువారు సంవత్సరము చివరవరకు నిద్రపోయి గ్రాంట్సు ఆఖ్రిని సంవత్సరము ఆఖరున రిలీజ్ చేస్తారు. మార్చి ఆఖరున రిలీజ్ చేస్తే ఎంత వని అవుతుందిఁ స్టాండర్డు ఆఫ్ వర్క్ ఏమిటిఁ ఈ రాష్ట్రాన్ని బాగుచేయాలని ఆలోచన చేస్తున్నారాఁ కన్సాలిడేటెడ్ ఫండ్ నుంచి డబ్బును తీయాలని అనుకొన్నపుడు వెంటనే ప్రజాహిత కార్యక్రమాలకు డబ్బును కేటాయించడము ఎంతైనా అవసరము. యస్. జి. వో. లు సమ్మె చేయటానికి రంగములోకి వస్తున్నారు. రిలీవ్ యిస్తామని ఏలూరు సభలో ముఖ్య మంత్రిగారు ఒప్పుకొని ఉన్నారు. ధరల పెరుగుదల దృష్ట్యా వారి డిమాండ్సు చాలా న్యాయమైనవే అని ఒప్పుకుని ఆ సమస్యను పరిష్కారము చేసే పరిస్థితులలో లేకపోతే వారు చేపే ఆందోళనకు వారే బాధ్యులు అవుతారు. పోయినపారి ఉద్యోగులు సమ్మె చేసినపుడు ఎన్నో బిల్స్ పాస్‌కాక, విద్యార్థుల స్కాలర్‌షిప్స్ రాక రాష్ట్రములో వున్న ప్రజలు ఎన్నో బాధలకు గురి అయినారు. ఇకమీదట అలాగా ఎటువంటి యిబ్బందులు లేకుండా చూడాలని. వారి పోర్ట్‌ఫోలియోకు న్యాయము చేస్తున్నారా లేదా అనేది ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ జి. వెంకటరెడ్డి (వరంగల్) : అధ్యక్ష, ఆర్థికమంత్రిగారు ప్రవేశపెట్టిన అప్రాప్రియేషన్ బిల్లును సమర్థిస్తూ మన రాష్ట్రానికి సంబంధించిన కొన్ని విషయాలు ప్రభుత్వదృష్టికి తీసుకురావాలని అనుకొంటున్నాను. 28 సం.ల స్వాతం

త్ర్యము తరువాతకూడ రైతులు పండించే ఆహారధాన్యాలకు కనీస ధరలు నిర్ణయించ లేని స్థితిలోవున్నారు. బ్యాంకుల జాతీయీకరణ తరువాత రైతులకు కొంతవరకు అప్పులు దొరకడము, రైతాంగము ఉత్పత్తిని పెంచేదానికి కృషిచేయడము జరుగు తున్నది దేశము మొత్తముమీద 14 బ్యాంకులను జాతీయముచేశారు. ప్రైవేటు ఇండివిడ్యుయల్స్ చేతులలో ఇంకా ఆంధ్రబ్యాంకు వుంది. 50 కొట్ల రూపాయలు పై బ్యాంకులనే జాతీయము చేశారు. 47, 48 కోట్లుఅని ఆంధ్రబ్యాంక్‌వారు లెక్కలు చూపిస్తున్నారు. కొన్ని ప్రైవేటు బ్యాంకులు 46 కోట్లు అని చూపిస్తున్నారు. ఈ బ్యాంకింగ్ సిస్టమ్ పూర్తిగా నేషనలైజు చేయవలసిన అవసరము వుంది. ఇంత పెర్సంటేజి అగ్రి కల్చరల్ సెక్టారులో యివ్వాలి. ఇంత పెర్సంటేజి స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ సెక్టారులో యివ్వాలి, ఇంత పెర్సంటేజి ఇతర వృత్తులవారికి యివ్వాలి అని ఇన్వెస్టిమెంటు పాలసీలో కొన్ని రివల్యూషనరీ చేంజెస్ తీసుకొని రావాలి. మనీ లెండింగ్ పిస్టమ్‌ని రెగ్యులరైజ్‌చేసి గవర్నమెంటు కంట్రోల్‌పెట్టి చేయకపోతే రైతాంగము చాల హీన పరిస్థితులలో వుండిపోవలసి వస్తుంది. ఇప్పటికే వేద రైతాంగానికి బాకీలు ఎక్కువ అయి చాల హీనపరిస్థితులలో వున్నారు. పండించేపంట బాకీలను చెల్లించడానికే చాలని పరిస్థితులలో వున్నారు. 1937 లో రాజగోపాలాచారిగారు మారిటోరియమ్‌ని ప్రకటించి నట్లు చిన్నరైతాంగము తీసుకొన్న అప్పులకు మారిటోరియమ్ ప్రకటించవలసినదిగా మనవిచేస్తూ, మని లెండింగ్‌ని రెగ్యులరైజ్ చేస్తూ ఒక బిల్లును ప్రవేశపెట్టాలని మనవి చేస్తున్నాను.

రెండవ విషయం – ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ వున్నాయి. ప్రైవేటు ఇనిస్టి ట్యూషన్స్‌కు ప్రభుత్వం గ్రాంట్స్ ఇస్తున్నది. వారి ఎప్పాయింట్‌మెంట్స్ విషయంలో మాత్రం ప్రభుత్వానికి ఏమాత్రం జోక్యంలేదు. హైకోర్టు ఆర్డరును. D. P. I, ఆర్డ రునుకూడా ఖాతరుచేయటంలేదు. డబ్బు ప్రభుత్వానిదైనా పెత్తనం అంతా వారిష్టమై నట్లుగా సాగిస్తున్నారు. ప్రైవేటు ఇన్‌స్టిట్యూషన్స్‌ను రెగ్యులరైజ్ చేస్తూ ఒక ఎడ్యు కేషన్ బిల్లు తీసుకువస్తామని విద్యామంత్రిగారు నాల్గుసంవత్సరాలమండి చెబుతున్నా ఇంతవరకు అది రాలేదు. Thre is a powerful section behind not to bring this legislation before the House. కనుక వచ్చే సెషన్‌లోనైనా ఆ బిల్లు తీసుకురావాలని కోరుతున్నాను.

మనకు స్వాతంత్ర్యంవచ్చి 23 సంవత్సరాలైనా ఇంతవరకు అన్నిప్రాంతాలలో మంచినీటి కరువును తీర్చలేకపోయాము. ఏవో ప్లాన్స్ వేస్తారు, కలెక్టర్స్‌నుండి రిపో ర్టులు రావాలంటారు కాని ఇంతవరకు ఏ పనులు జరగటంలేదు.

ఇక ఎలక్ట్రిసిటి ప్రోగ్రాంచూస్తే 72 లో మనకున్న మెగావాట్లు సరిపోక పోవచ్చు. రూరల్ ఎలక్ట్రిఫికేషన్ ఎలా అభివృద్ధిచేయాలనేది మనంబాగా ఆలోచించి 3, 4 సంవత్సరాలలో కుగ్రామాలలోకూడా విద్యుచ్ఛక్తి పరఫరాచేయించి, 1961వ సంవ త్సరంలో నాగార్జునసాగర్‌కు సంబంధించి పదినందపాడు హైలెవెల్ కెనాల్‌మార్చి దగ్గుపాడు హైలెవెల్ కెనాల్ అని, దానిని గుంటూరు ఛానల్‌గామార్చి డ్రింకింగ్‌వాటర్ సమస్యను, బీడుభూముల సమస్యను పరిష్కరించాలని మొదటనుండివుంది. గుంటూరు

హైఛానల్ పోయింది, దగ్గుపాడుఛానల్ పోయింది, గుంటూరు ఛానల్‌ను యాభయ్ మైలు వరకు కట్ చేశారు. పర్చూర్ ప్రాంతం నల్లై అయిందని I.L.T.D. వారు B.T.I. వారు పొగాకు కొనటంలేదు. నాగార్జునసాగర్ ఫస్ట్‌ఫేస్‌లో 11 లక్షల 74 వేల ఎకరాలకు రైట్ కెనాల్‌కు నీరు ఇవ్వాలని, అలాగే పత్తిపాడు పిర్కా మంచి ఇలకొల్లువరకు గల ప్రాంతంలో 10 వేల ఎకరాలకు ఇవ్వాలని కంట్రోలుబోర్డు డిసైడ్ చేసింది. shortage of drinking water is there. Lands are not suitable to grow tobacco. They have become saline. I request the Government to take up this. పది నందిపాడు స్లూలెవెల్ కెనాల్ మధ్యలో యాభయ్ మైలువరకు గుంటూరు ఛానల్ వుంది. మధ్యలో 5 వేల ఎకరాలు మాగాణి లేదు, మరల 25 వేల ఎకరాల మాగాణి వుంది. మరల 10 వేల ఎకరాల మాగాణి లేదు, తరువాత 7 వేల ఏకరాల మాగాణి వుంది. ఇలా బిట్స్‌గా వదిలి మంచి పొగాకుపండే భాగం అని టొబాకో పొడెక్షన్ కమిటి డిసైడ్ చేసిందని కనుక అది మంచి పొగాకుపండే ప్రాంతంలో ప్రభుత్వం ఒక G.O. ఇస్యూ చేయటం న్యాయంకాదు కనుక దానిని రివైజ్ చేయాలని కోరుతున్నాను.

అన్నిటికంటేముఖ్యమైనది ఫిబ్రవరిలో చెఱువులుఎండిపోయాయి. వెంటనే వాటరు సప్లయిచేయవలసిన బాధ్యత ప్రభుత్వంమీద వుంది. డ్రైన్‌వాటర్‌లో లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా చెరువులు నింపటానికి ప్రయత్నంచేశారు. కాని కలెక్టర్ల దగ్గరకువెళ్ళిఅడిగితేమా దగ్గరడబ్బులేదు గవర్నమెంటునుఅడగండి అంటున్నారు. లక్షరూపాయలు గ్రాంటుఇస్తే The immediate necessity is drinking water. There is an urgent necessity for this. There are about 22 villages which are going to be drie up for drinking water within a span of a few days. Already some villages have gone dry. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని వెంటనే గ్రాంట్స్ రిలీజ్ చేయించాలని కోరుతూ సెలవు తీసికొంటున్నాను.

డా. టి. వి. ఎస్. చలపతిరావు:— అధ్యక్ష. ఈ కన్సాలిడేటెడ్ ఫండ్‌ను ఖర్చుపెట్టటానికి ఎప్రొప్రియేషన్ బిల్లుద్వారా శాసనసభ మంజూరు అడుగుతున్నారు. ఇది కేవలం లాంఛన ప్రాయమైన విషయమని నా అభిప్రాయం. వారు ఆమోదముద్ర వేయమని అడగడం, సభ ఆమోదముద్ర వేయడం జరుగుతున్నది. కాని తరువాత ఏమి జరుగుతున్నదని చూస్తే బడ్జెటుదారి బడ్జెటుది. మంత్రిమండలి చేపేఖర్చు దారి ఖర్చుదీనూ. ఆడిట్ రిపోర్టులోవున్న వర్క్స్ చాప్టర్‌ను పరిశీలిస్తే బడ్జెటు ప్రొవిజన్ లేకపోయినా, ఎస్టిమేట్స్ లేకపోయినా లక్షల, కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిన వర్క్స్‌కు మంజూరుచేసినట్లు కన్పిస్తుంది. 70 వ సంవత్సరపు ఆడిట్ రిపోర్టుచూస్తే 60 వేలకు మించిన ఎస్టిమేటుకు బడ్జెటులో ప్రొవిజను వుండాలి. 70 వ సంవత్సరపు ఆడిట్ రిపోర్టుతో చాప్టర్ 4 లో ఇలావుంది. Review of Works Expenditure : Works executed without specific budget provision : Under the rules specific budget provision should be made for works costing more than Rs. 50,000 each. Except in case of emergency, no work should be commenced without a sanctioned estimate. However, eight works each costing more than Rs. 50,000 were commenced in 1968–69 though no specific budget provision therefor had been made; expen-

diture on those works, to the end of March 1969 was Rs. 1.91 lakhs. Of these works, estimate of one has so far not been sanctioned (October 1969). ఆక్టోబరు 69 వరకూ శాంక్షన్ లేదు. 83 వర్క్స్ చేశారు. అదేపేరాగ్రాఫ్‌లో ఇంకా ఇలా వుంది. as no sanction is necessary from this House.

"Also specific budget provision had not been made upto 1968-69 for eighty three works commenced in previous years the outlay thereon to the end of 1968-69 was Rs. 1,19.42 lakhs. ఈ విధంగా ఇక్కడ ప్రవేశపెట్టి మెజారిటి వుందికదా అని తమ ఇష్టం వచ్చినట్లు శాంక్షన్ పొందుతున్నారు. దీనికో ఇంకా చాలా విషయాలు వున్నాయి. ఎంత అనాధరైజ్డ్ పేమెంట్ కంట్రాక్టర్సుకు చేశారో వున్నది. Particulars of two of those works executed without budget provision and the expenditure on each of which exceeded Rs. 5 lakhs are given below : ఏ అధారిటితో చేస్తున్నారు? కొన్ని కోట్లు రూపాయలకు వోచర్స్ సబ్‌మిట్ చేయలేదు. పేజి 52 చూడండి. Vouchers not furnished to audit (unvouched outlay on works) 2,296 vouchers in support of expenditure of Rs. 82.92 lakhs incurred upto the end of March 1969 are awaited (October, 1969) as shown below 69 అక్టోబరు వరకు వోచర్స్ సబ్‌మిట్ చేయడంలేదు.

(Sri G. Venkata Reddy in the Chair)

ఈ విధంగా రూల్సుకు, రెగ్యులేషన్స్‌కు సంబంధం లేకుండా తమ చిత్తం వచ్చినట్లు చేస్తున్నారు. తమకు మెజారిటీ వుంది కనుక తమ యిష్టం వచ్చినట్లు చేస్తున్నారు. ఎ వని చేసినా అధారిటీ వుండాలి కాని అవేవీ లేకుండా చేస్తున్నారు.

ఇ) ఆర్టికల్ 275 క్రింద యిచ్చినటువంటి గ్రాంట్లు are meant only to filll up the deficiencies and gaps. but the Chief Minister Sri Brahmananda Reddy has ordered that they should be distributed in the ratio of 2 : 1. What is the sanctity for this? Should this House not be consulted about it? Is it not a humiliation to the Member of this Sovereign body? యీ తీరుగా వుంది. వెంకటరెడ్డిగారు చేసిన ప్రసంగానికి నేను వారికి అభినందనలు తెలుపుచున్నాను. వారు రూలింగ్ పార్టీలోవుండి నిర్భయముగా ప్రభుత్వములో వున్నటువంటి లోపాలను గురించి చెప్పారు. పండించే రైతు వంటకు గిట్టుబాటు ధర లేదని, గుంటూరు ఛానల్‌మీద ఏడాది క్రింద క్వశ్చన్ యిస్తే, అది అడ్మిట్ అయింది. యింతవరకు అన్నరు రాలేదు. అయిదవ పంచవర్ష ప్రణాళికలో గుంటూరు ఛానల్ పూర్తి అవుతుందా? అందువల్ల మీరు నిర్భయముగా చేసినందుకు ఇప్పుడు చైర్మన్ స్థానములో కూర్చున్న మిత్రులు వెంకటరెడ్డి గారిని అభినందిస్తున్నాను. ఇకపోతే యిప్పుడు అభివృద్ధి పెరుగుతున్నదా? అప్పులు పెరుగుతున్నవా? వడ్డీలు పెరుగుతున్నవా? అనేది ఆలోచించాలి. ఈ ఆడిట్ రిపోర్టు ప్రకారము చూస్తే అప్పులు, వాటికి తగ్గట్లు వడ్డీలు పెరుగుతున్నట్లు అభివృద్ధి మాత్రము వెనుకబడిపోతున్నట్లు తెలుస్తున్నది. ఇన్‌వర్స్ ప్రపోర్షన్‌లో వుంది. ఎందువల్లనంటే అన్‌ప్రొడక్టివ్ ఎక్స్‌పెండిచరు ఎక్కువ అయిపోయింది. కాస్ట్ ఆఫ్

అడ్మినిస్ట్రేషన్ పెరిగినప్పటికి, లేబర్ డిపార్టుమెంటు తీసుకోండి, పంచాయతీరాజ్ తీసుకోండి, ఏ డిపార్టుమెంటు అయినా తీసుకోండి, చిన్నిటిలోకూడా ఆండర్ స్టాఫ్ వుంది. నాకు ఆశ్చర్యం వేసింది. 1966 వ సంవత్సరములో ఎస్టిమేట్స్ కమిటీ వారు పంచాయిత్‌రాజ్ వ్యవస్థను ఎగ్జామిన్ చేసి ఒక్కొక్కక్క సమితికి ఒక జూనియర్ ఇంజనీరును వేయాలని సిఫారసు చేస్తే, దానికి జవాబు ఏమి చెప్పారంటే. డిగ్రీహోల్డర్స్ తక్కువ ఉన్నారని, ఇంజనీరింగ్ కాలేజీల విద్యార్థులు నెల రోజుల నుండి సమ్మె చేస్తున్నారు. కాలేజీలకు వెళ్ళడములేదు. ఎందుకు వెళ్ళడము లేదంటే వారు ఎం. ఎల్. ఏ. ల చేత సంతకాలు చేయిస్తున్నారు. 2,400 బి. ఇ డిగ్రీహోల్డర్లు నిరుద్యోగులుగా వుంటే, ఎస్టిమేట్స్ కమిటి సిఫారసుకు ప్రభుత్వ సమాధానం ఏమంటే. డిగ్రీ హోల్డర్సు లేనందువల్ల జూనియర్ ఇంజనీర్లను ప్రొవైడ్ చేయలేకపోయామంటే వాస్తవ విషయాలను ఆధారము చేసుకొని పరిపాలన చేస్తున్నారా లేక ఏ విధముగా సాగిస్తున్నారు? ఈ విధంగా అన్‌ప్రొడక్టివ్ ఎక్సిపెండిచరు ఎక్కువై, అప్పుల భారము ఎక్కువై. వడ్డీ భారము ఎక్కువై పోతే ఎక్కడనుండి సోషలిజం వస్తుంది? 20 వ శతాబ్దపు సోషలిజం అని ఆర్థిక నిపుణులందరు ఏమి చెబుతున్నారు? దేశములో వున్నటువంటి సంపద చాలదని- పండిట్ నెహ్రూగారు 47 వ సంవత్సరమునుండి చెప్పారు, దేశములో తగినటువంటి ప్రొడక్షన్ లేదు. ఫార్మ్ లేదు. యీ సంపదను బాగా పెంచి సోషల్ జస్టిస్ చేస్తామంటే, ఆ సంపద అంతా దిగజారిపోతుంది. 69 మార్చినాటికి 615 కోట్ల అప్పు అయిపోయింది. దానికి వడ్డీ ఎంతో పెరిగిపోయింది. నాన్ డెవలప్‌మెంటల్ ఎక్స్‌పెండిచరు పెరిగిపోతున్నది. ఎక్కడ ఉత్పత్తి ఎక్కువ అవుతుంది? ఎక్కడనుండి సోషలిజం వస్తుంది? ఎన్నాళ్లు ఈ బూటకపు మాటలా- క్షమించాలి ఆ మాట అన్నందుకు. అవాస్తవికమైన ప్రచారము చేసి ప్రజలను ఆకర్షించగలరా? ఎన్నాళ్ళు ఆకర్షించగలరు? మన దేశములో వున్నటువంటి ప్రజలు చదువుకున్నవారు కాకపోయినప్పటికీ తెలివి తక్కువ వారు మాత్రము కాదు. పరమేశ్వరుడు వారికి కామన్ సెన్స్ మెండుగా యిచ్చాడు. మీ యిష్టము వచ్చినట్లు బడ్జెటు ప్రవేశపెట్టి, అనాథరైక్డ్‌గా, ఎగేన్స్ట్ ది కానిస్టిట్యూషన్ ప్రవేశపెట్టి యీ దేశాన్ని ఏ విధంగా ముందుకు తీసుకుపోతారు? మీరు తీసుకువెళ్ళలేరని చెప్పకున్నా తెలుస్తూనే వుంది. తరువాత ఓవర్ డ్రాఫ్టు విషయము. ప్రతి రోజూ 5000 లకు తక్కువ కాకుండా రిజర్వు బ్యాంకులో వుండాలి. ఎక్కడ వుంది? విజయభాస్కర రెడ్డిగారు యిన్ని విషయాలు చెప్పారుగాని ఓవర్ డ్రాఫ్టు ఎందుకు పెరిగిపోతున్నాయో వారు చెప్పలేదు. వారు చెప్పి ఉన్నట్లయితే యింతవేపు యీ ఆడిట్ రిపోర్టు చెదుక్కోవలసిన అవసరము లేకుండేది. ఈ విధంగా మీరు యింత ఓవర్ డ్రాఫ్టు తీసుకవచ్చి ఏమి చేస్తున్నారు? రాష్ట్రము ఏర్పడి 14 ఏండ్లు అయినది. మదరాసు రాష్ట్రము లోగాని, కర్నూలులో వుండగాగాని, కనివిని ఎరుగనటువంటిది, చరిత్రలో లేనటువంటిదిజరిగింది. 42 ఎయిడెడ్ కాలేజీలు మూతపడ్డాయి. లెక్చరర్లకు ఆరునెలలనుండి జీతాలు లేవు. ఆంధ్ర జాతీయ కళాశాల వుంది. ఆ కళాశాల వారు, అన్ని కళాశాలలు క్లోయిక్ చేయక పూర్వమే మొదలు పెట్టారు. ఏమిటని విచారణ చేస్తే, ప్రభు

త్వము ఏమి చెబుతుంది, లక్ష రూపాయలు యిచ్చామని, కాని వారి దగ్గర క్రెడిట్ లేదు. ఎకౌంట్స్ ఏ విధంగా మేంటేన్ అవుతున్నాయో చూడండి. అందరు సమ్మె విరమించుకోనప్పటికి వారు సమ్మె విరమించుకొన్నందువల్ల దానిమీద పరిశీలన చేసి విచారిస్తే, కాలేజి ఎకౌంట్ కరక్టు అన్నారు, ప్రభుత్వ లెక్కలు తప్పు అన్నారు. ఇలాంటి అధ్వాన్న స్థితిని ఎప్పుడు బాగుచేయబోతున్నారు. ఇవన్నీ పెట్టుకొని మేము సోషలిజం తెస్తున్నామంటే– మొన్న ఎన్నికలలో వాగ్దానము చేసినటువంటి సోషలిజం మచ్చుకు సమాజంలో కొద్ది పర్సెంటేజికైనా సరే న్యాయాన్ని అందజేస్తే, మళ్ళీ మీరు రేపు ఎన్నికల్కు పెడితే అపోజిషన్ మాయమైపోయి, మీకు బ్రహ్మాండమయిన మెజారిటి రావటానికి వీలుంటుంది. క్షీణిస్తున్న ఆర్థిక పరిస్థితితో సోషలిజం తెస్తామని ప్రజలను మోసగించలేరు. మీరు మధ్యంతర ఎన్నికలు పెట్టండి. ఏమైనా చేయండి. ప్రజలు మాత్రము వేయి కండ్లతో పరిశీలిస్తున్నారు. అసత్యప్రచారము, నిరాధారమైన ప్రచారం చేసినా, డబ్బులేని బడ్జెటుతో సోషలిజం తెస్తామని చెప్పినా– ప్రజలు మొన్న పిబ్రవరి మధ్యంతర ఎన్నికలలో గుర్తించలేకపోయినా– రేపు మధ్యంతర ఎన్నికలు వచ్చేసరికి కేంద్ర బడ్జెటుగూడా బయటపడిపోతుంది– ప్రజలు గుర్తిస్తారు. అప్పుడే కిరసనాయిలు దొరకడము లేదు, రోజుకు పావలా రూపాయ సంపాదించుకునేవారు. దీపాలు పెట్టుకునేవారు, విజయవాడ పట్టణములో కిరసనాయిలు కొరకు, మొన్న పోలింగ్ జరిగినప్పుడు క్యూలో నిలబడినట్లుగా నిలబడినా, కిరసనాయిలు లేదంటే తిరిగి యింటికి పోతున్నారు. చింతపండు, బియ్యము, సిగిరెట్లు ధరలు పెరిగిపోయి ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఏదో రొటీన్‌లో, లాంఛన ప్రాయంగా ఏదో చేసుకుంటుపోతామంటే లాభము లేదు. ఈ అవకాశము యిచ్చినందులకు మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటాను.

శ్రీ ఎ. మాధవరావు :— అధ్యక్షా, బడ్జెటులో కోరుతూ వుండడము, యీ కోరడములో The Steel frame Administration is made rusted by the inefficient administration by our Government దీనికి ఒకసారి కారణము ఆలోచించండి. ఇటీవల ఎన్నికలు జరిగాయి. ఎలక్షన్ ఫండుక్రింద ఇంజనీర్లు, ఆర్. టి. ఏ. లు కంట్రాక్టర్ల దగ్గర డబ్బు వసూలు చేసినప్పుడు ఊరకనే వాళ్లు యిస్తారా, గుప్తదానమని, వారు ఎంత లాభము పొందాలో యీ అడ్మినిస్ట్రేషనులో ఆలోచించి, అడ్మినిస్ట్రేషన్ యంత్రాంగాన్ని వాడుకొని డబ్బుని గుంజుకోడానికి ప్రయత్నం చేస్తారు. అది ఘోరమైన పరిణామము. డబ్బు సంపాదించాలనుకున్నప్పుడు ఆటువంటప్పుడు, లాభదాయకమని ఆలోచించే పద్ధతిలో ప్రభుత్వము నడిపిస్తున్నందున, అన్‌ప్రొడక్టివ్ ఎక్సిపెండిచరు ఎక్కువ కావడము ఎనార్మిటీ పేర్పడడము ఒకటి. ఇకరెండవ విషయము. బడ్జెటు, డబ్బు రావటము లేదు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మంత్రిగారు వున్నారు, పూర్వము నెల్లూరు వాస్తవ్యులు, ఒంగోలు జిల్లా పేర్పడకముందు, వారిని ఒక విషయం అడుగదలచుకున్నాము. డ్రైనేజి స్కీంస్, రోడ్స్, మిగతా మున్సిపల్ వర్క్స్‌కు సంబంధించినవి ఏవైనా పురోగమించినవా అంటే ఏ ఒక్కటి కూడా లేదు. వారు డబ్బు లేదంటారు. రోడ్స్ లేవంటే పర్వాలేదు, గుంటలున్నాయంటే పర్వాలేదు,

మనుష్యులు గుంటలలోపడి కాళ్ళు విరిగిపోతున్నాయంటే పర్వాలేదంటున్నారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఈ విధంగా రాటన్ అయిపోయిన తరువాత ప్రజలకు యిది ఎంతవరకు ఉపయోగపడుతుందో ఆలోచించాలి. మూడవది ఎడ్యుకేషన్ పాంపీస్-కామన్ ఎగ్జామినేషన్ ఫర్ పెవంత్ అన్నారు. ఈరోజు సెకండ్ పారములో వున్న సిలబస్ వారికి అర్థము అవుతున్నదా? సిలబస్ ఏమిటి? దానిని ఆలోచించే పద్ధతిలో వున్నారా? ఈ చేంజ్ ఎందుకు కావలసి వచ్చింది? దాని గురించి ఏమి ఆలోచించారు? ఎడ్యుకేషన్ పాలసీని మార్చి, సక్రమంగా, సవ్యంగా తీర్చిదిద్దే పద్ధతిలో మనము ఆలోచించవలసిన పరిస్థితి ఏర్పడింది. అడ్మినిస్ట్రేటివ్ సర్వీసెస్‌లో చూస్తే సర్వీసెస్ అన్నికూడా టాప్ హెవీ అయిపోయాయి. గెజిటెడ్ ఆఫీసర్ల సంఖ్య పెరుగుతున్నది. నాన్-గెజిటెడ్ ఆఫీసర్ల సంఖ్య తగ్గుతున్నది. నాన్-గెజిటెడ్ ఆఫీసర్ల కోటాలో గెజిటెడ్ ఆఫీసర్లను డైరెక్టుగా రిక్రూట్ చేయడమువల్ల టాప్ హెవీ అడ్మినిస్ట్రేషను అయిపోయింది. ఈరోజు అసంతృప్తి ఏర్పడిపోయింది. దీనివల్ల అడ్మినిస్ట్రేషన్ చెడిపోయిన విషయము తమకు తెలుసు. ఇంకొక ముఖ్యమైన విషయం. మామూలుగా రెండవకారులో వాళ్ళు చేసేటటువంటిది, తమరు రైతుగా ఆలోచించినట్లయితే, ఇచ్చేదానికంటే సీళ్ళు ఎక్కువ ఉపయోగించి అమ్ముకోవడం వల్ల ఏర్పడివటువంటి పరిస్థితి ఏమిటంటే, భూములు చెడిపోవడం. దాన్ని గురించి రిప్రజెంట్ చేసినప్పుడు దాన్ని గురించి ఆలోచించే పద్ధతిలో యిది లేదు. వెల్లూరులో కావేరి-కమ్మూరు కాలవ ఉన్నది, దానికి మొట్టమొదటలో వేసినటువంటి లీడ్ కొంత, తరువాత వేసిన లీడ్ కొంత. తరువాత అది ప్యాచెవ్‌గా కొద్ది కొద్దిగా ప్రవ్యుతూవుంటే ఏర్పడిందేమిటంటే, ఇప్పటివరకు అది మాత్రము ప్రవ్యలేదు. టాప్ హెవీగా ఖర్చు అవుతున్నది. సీళ్ళు మనము కొద్దిగా పదిలితే ముందుకు పోయేదానికంటే మళ్ళీ ఏటిలోకి వెనుకకు వస్తున్నాయి.

రెండవది, సర్వీసెస్‌లో ఈ కాన్‌ఫిడెన్షియల్ షీట్సు అనేవి వ్రమంగా వినియోగింపబడటంలేదు. వాటిలో రిమార్క్సుకూడ ప్రాపర్‌గా ఉండడంలేదు. అందువల్ల, వాటిని అబాలిష్ చేసే విషయం ఆలోచిస్తే మంచిదని మనవి చేస్తున్నాను.

శ్రీ బి. రత్నసభాపతి :— అధ్యక్ష, ఈరోజు వచ్చినటువంటి వార్తలు నమ్మితే, మరి 2, 3 రోజులలోనే మన అసెంబ్లి రద్దు అయిపోతున్నది. 1967 లో ఎన్నికలు తరువాత అమలులోకి వచ్చినటువంటి ఈ శాసనసభ నాలుగు సంవత్సరములలోనే రద్దు అయిపోతున్నది: ఇది విచిత్రమైన పరిస్థితి. 1950 నుంచి వచ్చినటువంటి ఒక కాన్‌స్టిట్యూషన్ అమలుపరిచ్యా ఈరోజు మనం ఒక కొత్త యుగంలోనికి పోతున్నామా అనిపిస్తున్నది. అది మిడ్‌టరం ఎలెక్షన్సుగా మారి మిగతా రాష్ట్రాలలో మెజారిటీ లేకుండా అధికారములో ఉన్నటువంటి పార్టీలు శాసనసభలో ఓడిపోవడం వలన జరుగుతున్నటువంటి పరిస్థితి. మరి లోక్‌సభలోకూడ అట్లాగే జరిగింది. ఒక మేర లోక్‌సభలో ఓటింగు జరిగి ప్రధానమంత్రి ఓడిపోకపోయినప్పటికీ వారికి ఉన్నటువంటి మెజారిటీ దృష్ట్యా మరి పార్లమెంటు డిసాల్వ్‌చేసి ఎలక్షన్ పెట్టేటటువంటి

అవసరం వాళ్ళకు వచ్చిందని అర్థంచేసుకున్నాము. కాని ఆంధ్రదేశంలో ఎందుకు ఈ విధంగా చేయవలసి వస్తున్నదో తెలియదు. ఏ పరిస్థితులలో ఈ విధమైన పరిస్థితి వస్తుందని ప్రభుత్వము చెప్పబోతున్నారని అనుకొంటాను, చెప్పినపుడు మనము తెలుసుకోవలసిన పరిస్థితికూడ ఏర్పడుతుంది. అధ్యక్ష, ఇంకొక పినామినన్ కూడ మనము చూస్తున్నాము. 1967వ సంవత్సరము నుంచి మన ప్రభుత్వము ఒక కొత్త పద్ధతిని అనుసరిస్తున్నది. ఇది మూడవ సారి. వోట్ ఆన్ అకౌంటు మన ప్రభుత్వము శాసనసభలో ప్రవేశపెట్టినటువంటిది. ఒక్కొక్కప్పుడు అవసరం వుండవచ్చును. ఇంకొకప్పుడు అవసరం లేకుండానే వోట్ ఆన్ అకౌంటు ప్రవేశపెట్టినారు. మరి ఇప్పుడు మిడ్ టరం పోల్ ఎందుకు అవసరంవచ్చిందో నాకు తెలియదు. ఈ మిడ్‌టరం ఎలెక్షన్ ఎట్లాగైతే ఒక కొత్త యుగంగా ఏర్పడిందో, అట్లాగే ప్రభుత్వం ఒక కొత్త పద్ధతిని వోట్ ఆన్‌అకౌంటుపద్ధతిని ప్రవేశపెట్టింది. ఫైనాన్సుమినిస్టరుగారు ప్రవేశపెట్టిన వారి ఉపన్యాసములో వోట్‌ఆన్‌అకౌంటులో, జరిగినటువంటి ఎలెక్షన్సు రాబోయే ఐటువంటి ఎలక్షన్స్ గురించి ఒకవేళ వారు సూచించలేక పోయినప్పటికి, కనీసం వారుచేపేటటువంటి కార్యక్రమాన్ని ఒకవైపు పర్యవేక్షణచేసుకొంటూ, రెండవవైపున వచ్చే కోజులకో ప్రత్యేకంగా వారు ఎలక్షన్సులోకి పోతున్నారుగనుక వారు చేయబోయేటటువంటి కార్యక్రమం, చేయాలనుకొన్నటువంటి కార్యక్రమం సూచిస్తారని ఆశించాము. అటువంటిదేమీ లేకుండాపోవడం చాలా నిరాశ కల్పించింది. దానిలో ముఖ్యాంశము ఈ సంవత్సరముయొక్క ప్రణాళిక. అందులో రెండు అంకెలు యిచ్చినారు. ఒకటి కేంద్ర ప్రభుత్వము ఒప్పుకొన్నటువంటి అంకె, 87 కోట్లు అన్నారు. తరువాత మన రాష్ట్ర ప్రభుత్వము ఈ అంకెను పెంచాలి అనేటటువంటి ఆశ చూపించారు. 105 కోట్లు వరకు పెంచాలని అన్నారు. ఒకవేళ కేంద్ర ప్రభుత్వము ఈ అంకెను ఒప్పుకోకపోతే ఏమి చేస్తుంది ఈ ప్రభుత్వము అనేది విజయభాస్కరరెడ్డిగారు తమ జవాబులో చెపుతారని ఆశించాము. నేను ఆప్పుడు లేక పోయినప్పటికి పేపరులో చూచానుగాని నాకు అటువంటిదేమీ కన్పించలేదు. మరి 87 కోట్లు ఖాయమేనా కేంద్ర ప్రభుత్వము చెప్పినటువంటి లిమిట్‌వరకే ఆగిపోతుందా? అటువంటప్పుడు వాళ్ళు చేయదలచుకొన్న కార్యక్రమాలు ఏమి కాబోతాయి అనేది వారిని నేను అడుగుతున్నాను. రెండవది స్పెసిఫిక్‌గా ఇంకొక ప్రశ్న అడుగుతున్నాను ఫైనాన్సు మినిస్టరుగారిని. రాయలసీమకు పోయినసంవత్సరము నాలుగుకోట్లు కేటాయించామని అన్నారు ఆ ఎనభైనాలుగుకోట్ల రూపాయల ప్రణాళికలో నాలుగు కోట్లు కేటాయించామని అన్నారు. ఆ నాలుగు కోట్లలో ఈరోజు ఎంతవరకు ఖర్చు అయింది, మార్చి ఆఖరుకు వస్తున్నది, మరి ఖర్చుకాకపోతే అది ఏమవుతుందని అడుగుతున్నాను. మా జిల్లాలో ఆనాలుగు కోట్లలో కనీసం 50 పర్సెంటుకూడ యింతవరకు ఖర్చు పెట్టడానికి ఎటువంటి ప్రయత్నమూ జరుగలేదని మనవి చేస్తున్నాను. తరువాత ఆ 4 కోట్లకు గాను కావలసిన ప్రణాళికకూడ ప్రత్యేకంగా ఇంతవరకు తయారుకాలేదని మనవి చేస్తున్నాను. గత సంవత్సరం విషయం చెప్పుతున్నాను. కమక ఇప్పుడు ఖర్చు అయింది ఖర్చుకాగా మిగిలిన డబ్బు లాప్స్

అవుతుందా? లాప్సు అయితే ఆ 4 కోట్లకు తయారుచేసినటువంటి ప్రణాళిక ఏమవుతుంది? ఆ తరువాత, ఈ 87కోట్ల రూపాయలు కేంద్రప్రభుత్వం అక్కడికే పరిమితం చేస్తే ఈసంవత్సరం ప్రణాళికకు 4 కోట్ల రూపాయలు ఎక్కడనుంచి తీసుకొనివస్తారు? రాయలసీమ డెవలప్‌మెంటుకు అని అడుగుతున్నాను. వారి 105 కోట్లు వస్తేనేనా ఈ 4 కోట్లు, లేకపోతే 87 కోట్లలో ఈ నాలుగు కోట్లు ఉన్నదా అని అడుగుతున్నాను. ఆ తరువాత ఇంతవరకు, మరి వచ్చే సంవత్సరం ఏ విధమైన కార్యక్రమము తీసుకోవలెను, ఏ విధంగా 4 కోట్లు రాయలసీమ అభివృద్ధికి ఖర్చుపెట్టవలెమ అనేదానికి ఇంతవరకు ప్రణాళిక తయారుకాలేదు. రకరకాలుగా క్రిందనుంచి పైవరకు స్కీములు తయారుచేయడం, జిల్లాపరిషత్తు మీటింగు కావడం, అక్కడ చర్చ జరగడంతో హూర్తి అవుతున్నదిగాని ఏ విధంగా ఇది ఫైనల్‌గా ఎస్టిమేట్సు తయారై శాంక్షన్ అయి ఆన్సీ రెడీగా పెట్టేటటువంటి ప్రయత్నం యింతవరకు జరగలేదని మనవి చేస్తున్నాను. వచ్చే సంవత్సరంలో ఈ 4 కోట్లు ఖర్చు కావాలంటే ఇది లాప్సుకాకుండా రాయలసీమ అభివృద్ధి కావాలంటే ఏప్రిల్ 1 తారీఖునుండి పీట్లు చేసేటటువంటి ప్రయత్నానికి ఒక స్పష్టమైనటువంటి రూపము ఇవ్వాలని నేను వారికి మనవి చేస్తున్నాను. అట్లా కాకుండా ఇదివరకు మన అనుభవములోకి ఏమి జరుగుతున్నదంటే బడ్జెటు పాస్ అయిన తరువాత, అప్రోపియేషన్ బిల్లు పాస్ అయిన తరువాత, ఆ డబ్బును ఎందుకు వినియోగించకుండా జనవరి, ఫిబ్రవరి ఆఖరువరకు వాడ్యము చేయకుండా జరుగుతున్నది. దానివలన ఆ డబ్బు అంతా కూడా లాప్సు అవుతుంది. అందువలన ప్రణాళికలన్నీ కూడ అసలు జరగడంలేదు. అభివృద్ధి కుంటుపడుతున్నదని మనవి చేస్తున్నాను. ఆ తరువాత, స్టాఫ్ ఫార్మర్సు డెవలప్‌మెంటు ఏజెన్సీ ఉన్నది దాదాపు 1 సంవత్సరంనుంచి ఏదో పేరర్లో చదువుకొనేవాళ్లు, కొంత శ్రద్ధ తీసుకొని రిక్రూట్సు చూచేవారికి మాత్రం తెలుసును గాని సామాన్య ప్రజానీకానికి తెలియదు, మన ఆంధ్ర దేశంలో మూడు జిల్లాలు మాత్రమే సెలెక్ట్ చేశారు అందులో కడప ఒకటి. దీనికి 50 లక్షల రూపాయలు ఈ జిల్లాలో ఖర్చు పెట్టాలని కేంద్ర ప్రభుత్వము నిర్ణయించినట్లు అసెంబ్లీ ద్వారా మనకు తెలియ జేస్తున్నాము. కాని ఆ 50 లక్షల రూపాయలు ఏ విధంగా ఖర్చు చేయాలని దానికి ఒక రూపము ఇచ్చి ప్లాను తయారుచేసి దానిని అమలు జరిపేదానికి ఒక యంత్రాంగము తయారు చేశారా అని అడుగుతున్నాను. ఇంతవరకు ఎవరికీ తెలియదు. ఇదివరకు కేంద్ర ప్రభుత్వము ప్రణాళికకు కేటాయించినటువంటివి ఏ విధంగా వినియోగము కాకుండా పోతూ వచ్చినాయో. అట్లాగే ఈ 50 లక్షలు కూడ వినియోగం కాకుండాపోయే ప్రమాదము ఉన్నది. తరువాత ఫైనాన్సు మినిష్టరు గారి స్పీచ్‌లో ఒక ముఖ్యమైన అంశము వున్నది. ఈ సంవత్సరము కోటి. 50 లక్షలు హరిజనులకు. షెడ్యూలు తరగతులకు, ట్రైబ్సుకు వాళ్లందరికీ ఇళ్లు కట్టుకోడానికి గృహవసతులు చూపించడానికి కేటాయించామని చెప్పారు. దాదాపు 300 కోట్లు రూపాయలు బడ్జెటులో కోటి. 50 లక్షలు మాత్రము ప్రకటించి యిచ్చారు తెలియకేకారు. దానికి సంకోషిస్తున్నాను. గత సంవత్సరము ఒకకోటి

రూపాయలు వాళ్లు కేటాయించివుంటే దానికి పైబడి 50 లక్షలు అని చెప్పారు. దీన్నిగురించే చాలామంది మిత్రులు ఇదివరకే చెప్పారు. 67వ సంవత్సరం ఎలెక్షన్ అయినప్పటినుంచి, ఇంతవరకు నా నియోజక వర్గములో, రాజంపేటలో, 20 గ్రామాలలో ఈ గృహవసతి కలిగించాలి అనేటువంటి పథకాలు నేను స్వంతగా ప్రపోజల్సు పంపించాను. క్రింద రెవిన్యూఇన్స్పెక్టర్స్, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్స్, జిల్లాపరిషత్ ఆఫీసర్స్ దగ్గరనుంచి కలెక్టర్ వరకు నేను ప్రయత్నం చేసిన రికార్డు అంతా ఉన్నది. 2, 3 రోజులక్రింద 4పేజీల రిపోర్టు నేరుగా కలెక్టర్‌కు అందజేశాను. ఈ 20 గ్రామాలలో ఒక ఇంటికి 5 సెంట్లు ఎవరికైనా ఇచ్చినట్లు ఫైనాన్స్ మినిస్టర్ గారు రుజువు చేయగలరా అని అడుగుతున్నాను. గత సంవత్సరం కోటి రు. లు గృహవసతుల కొరకు కేటాయించిన డబ్బు ఏమైందిా అందులో ఎంత ఖర్చు అయిందిా మా జిల్లాలో రెండు, మూడు వేలకంటే ఎక్కువ ఖర్చు పెట్టలేదు. గత సం. కేటాయించిన కోటి రు. లలో ఒక పర్సెంట్ కూడ ఖర్చు పెట్టలేదు. గత సంవత్సరం కోటి రు.లు ఇచ్చామని, యీ సంవత్సరం కోటి 50 లక్షల రు.లు ఇచ్చామని. చెప్పటం దగా, మోసం, ఫ్రాడ్ అని చెబుతున్నాను. మళ్లీ ఎలక్షన్స్ వస్తున్నవి కాబట్టి యీ గొప్ప లెక్కలు చూపించి ఏదో మేము చేస్తున్నామని చెప్పటం మోసం దగా చేయటానికి ప్రయత్నం చేయటంతప్ప వేరుకాదు. ఈ కోటి 50 లక్షలు యీ సంవత్సరం ఖర్చు పెడతామనే ధైర్యం మీకు ఉన్నదా మొన్న మూడు రోజులక్రితం సోషల్‌వెల్ఫేర్ మినిస్టరుగారు రిప్లయిచెబుతూ ఏ అప్లికేషన్ వచ్చినా మూడు మాసాలలో ఖచ్చితంగా అది డిస్పోజ్ కావాలని, వారికి గృహ వసతులు కల్పించాలని, మూడు మాసాలలోపల అప్లికేషన్ అమలు జరపకపోతే యాక్షన్ తీసుకొంటామని... ఆ విధంగా జి. ఓ పంపించామని చెప్పినారు. కాని 4 సం. ల నుంచి 20 గ్రామాలలో నేను ప్రపోజల్సు పెట్టించి ఆన్నిరకాల ప్లేట్‌మెంట్స్ తయారుచేసి రికార్డు తయారుచేస్తే ఇంతవరకు ఒకటికూడ అమలు జరగలేదనే రికార్డు నా దగ్గర ఉంది. అది కలెక్టరుగారు ఒప్పుకొన్నారు. డిస్ట్రిక్ట్ రెవిన్యూ ఆఫీసర్ ఒప్పుకొన్నారు. జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీలో డిస్కషన్ జరిగింది. వారు ఏమీ చేయలేకపోయామని ఒప్పుకొన్నారు. మా జిల్లాలో సోషల్ వెల్ఫేర్ వారికి కేటాయించిన డబ్బులో ఒక పర్సెంట్‌కూడ ఖర్చు కాలేదని రుజువు అయింది. అటువంటప్పుడు మీరు ఎంతమంది ఆఫీసర్స్‌పైన యాక్షన్ తీసుకొన్నారు? ఇపుడు కేటాయించిన డబ్బు ఏ విధంగా మళ్లీ ఖర్చుపెట్టడానికి పూనుకొంటున్నారు? మీకు ఉన్నటువంటి ఎడ్మినిస్ట్రేటివ్ మెషినరీ ఏడిటి. కేవలం ఇదంతా ఒక దగా అని చెబుతున్నాను. ఇవాళ టౌన్స్‌లో చాలామంది బాక్‌వర్డ్‌క్లాసెస్‌వారు, నిరుపేదలు. జట్కాలు రిక్షాలు తోలుకొని కూలి సంపాదించుకొనేవారు గవర్నమెంట్ స్థలాలను, పోరంబోకులను ఆక్రమించుకొని ఇండ్లుకట్టుకొని నివసిస్తున్నటువంటి ఇన్‌ఫ్లెక్సెస్ చాలా ఉన్నవి. మా రాజంపేట టౌన్‌లో 140 మంది పేదవారు గవర్నమెంట్ భూమి ఆక్రమించుకొని, ఇండ్లుకట్టుకొని 30 సం.ల నుంచి సంపారాలు చేస్తున్నారు. ఇవాళ అటువంటి ఇళ్ళను ఆస్థలంనుండి ఎవిక్ట్ చేయించాలనే పోలీసు దౌర్జన్యం చేయాలనే ప్రయత్నాలు జరుగుతున్నవి. వాళ్లు సంవత్సరాలనుం

చినేను వాళ్ళకు ఆ గవర్నమెంట్ స్థలంలో పట్టాలుఇప్పించటానికి ప్రయత్నంచేస్తుంటే-యీరోజు ఎంత పర్సంటేజ్ ఆ భూములు స్వాధీనంలో ఉన్నవారికి పట్టా దొరికింది అని అడుగుతున్నాను. ఈ దేశంలో ఒక వ్యక్తికి కనీసం ప్రభుత్వం ప్రొవైడ్ చేయవలసిన ఫెసిలిటీస్ ఏమిటి? ఈ ప్రభుత్వం 5 సెంట్లు వారికి నివాసానికి స్థలం ఏర్పాటు చేయలేని దౌర్భాగ్యస్థితిలో ఉండి-యీ ప్రభుత్వం సోషలిజమ్ స్థాపిస్తామని, దేశాన్ని అభివృద్ధిలోకి తీసుకువస్తామని చెప్పటం కేవలం ఫ్రాడ్ అండ్ డిసీట్ అని మనవి చేస్తున్నాను. ఈరోజు పెద్దపెద్ద పట్టణాలకు, పెద్దపెద్ద గ్రామాలకు ప్రొటెక్టెడ్‌వాటర్ సప్లయి స్కీమ్సు 50 శాంక్షన్ చేశామని చెప్పారు. ఆ స్కీమ్సులో ఎన్ని, ఎంత పర్సంటేజి రాయలసీమకు ఇచ్చారని అడుగుతున్నాను. మా కాన్‌స్టిట్యూయన్సీలో రాజంపేట, నెందలూరు, మాధవరం-మూడు పెద్ద టౌన్స్ ఉన్నవి. మూడు సంవత్సరాలనుంచి వారు తమకు ప్రొటెక్టెడ్‌వాటర్ సప్లయి స్కీమ్సు కావాలని సగం డబ్బు మేము ఎల్. ఐ. సి. ద్వారా లోన్ తెచ్చుకొని భరిస్తామని, గవర్నమెంట్ ఆర్డర్లుగాంటు ఇచ్చి మాకు ఆ స్కీమ్సు శాంక్షన్ చేయమని అడుగుతున్నారు. అవి మా కాన్‌స్టిట్యూయన్సీలో ఎందుకు చేయలేదని అడుగుతున్నాము. గవర్నమెంట్ నిర్ణయించిన క్రయిటీరియాపైన 74 రేష్యోమీద ప్రొటెక్టెడ్‌వాటర్ సప్లయిస్కీమ్సు ఆ 950 లో ఎన్ని రాయలసీమకు శాంక్షను చేశారు? ప్రభుత్వం పక్షపాతబుద్ధితో వ్యవహరిస్తున్నది. ఈ ప్రొటెక్టెడ్‌వాటర్ స్కీము-యీ హైజనిక్ కండిషన్స్‌పైన బ్రతకవలసినది ఒక పక్షం. ఒక రీజనువారేనా? రాయలసీమవారికి ఆ అర్హత బ్రతకవలసిన అవసరం లేదా అని ప్రత్యేకంగా రాయలసీమనుంచి వచ్చిన విజయభాస్కరరెడ్డిగారిని నేను సూటిగా అడుగుతున్నాను.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:—ఆధ్యక్ష, ఈ ప్రభుత్వం హరిజనులకు, వెనుకబడిన జాతులవారికి ఎల్.ఐ.సి వారి సహకారంతోటి హవుసింగ్‌బోర్డు స్కీము ఒకటి పెట్టి సుమారుగా 1800 రు.లలో వారికి ఒక్కొక్కక్క గృహం ఏర్పాటు చేయటానికి తలపెట్టిన పథకం చాలా హర్షదాయకమైనది. ఆశయం మంచిదే. కాని ఆచరణలో రీజినల్ ఫీలింగ్స్, వ్యక్తిగతంగా పొలిటీషియన్స్ ఇన్‌ఫ్లయన్సువల్ల కొన్ని చోట్ల కాన్‌సెన్‌ట్రేట్ చేసి ఇవ్వటం జరుగుతూ ఉంటాయి. అటువంటిది రాకుండా, రీజియను బయాస్‌లేకుండా-మొత్తం ప్లేటులో యీ వెనుకబడిన జాతులు హరిజనులు అన్ని జిల్లాలలో ఉన్నారు కాబట్టి—ఈక్వీటబుల్ డిస్ట్రిబ్యూషను జరిగేటట్లు చూడాలని కోరుతున్నాము. ఇవాళ రాష్ట్రంలో మునిసిపాలిటీల్లో హవుస్‌టాక్స్ హెచ్చింపు ఒక బర్నింగ్‌టాపిక్ అయింది. కేపిటల్ వేల్యూమీద హవుస్‌టాక్స్ హెచ్చింపు చేయటాన్ని ట్రై చేస్తూ - రీకన్‌సిడర్ చేస్తామని నిన్న మునిసిపల్ మంత్రిగారు డిక్లేర్ చేయటం చాలా సంతోషదాయకమైన విషయము. కేపిటల్ వేల్యూమీద టాక్స్‌వేస్తే ఒకరు, వేచేవారు ఒకేసారి 10 రు.లు టాక్స్ పే చేయవలసిన అవసరం ఏర్పడుతుంది. కాబట్టి స్థలాలపైన విపరీతంగా వమ్ను వేయటంవల్ల మధ్యకుటుంబాలవారు సంపారం చేసుకొనటానికి అవకాశం లేకపోవటంవంటి పరిస్థితి ఏర్పడుతోంది. కాబట్టి రెంటల్ వేల్యూమీద

రివిజన్ ఆఫ్ టాక్సేషన్ ఫిక్స్ చేయాలని మరొకసారి కోరుతున్నాను. మనరాష్ట్రంలో చేపట్టబడిన డ్రయినేజ్ పథకాలు యీ కొద్దికాలంలోనే చాలా రిమార్కబుల్ ఇంప్రూవ్ మెంట్, రిమార్కబుల్ ప్రోగ్రెస్ తీసుకురావటం జరిగింది. కృష్ణా గుంటూరు జిల్లాలలో కొన్నికోట్ల రు.లు ఇప్పటికి ఖర్చుపెట్టటం జరిగింది. రైతులు కన్వెన్స్ అయ్యే టట్లు కొన్ని కొన్ని పనులు చేసి చూపెట్టటం జరిగింది. ఆ విషయంలో సెంట్రల్ డెల్టాలో ప్రోగ్రెస్ చాలా తక్కువగావుంది. కేవలం 30 లక్షల రు.ల పనిమాత్రమే చేయటం జరిగింది. అక్కడ డ్రడ్జర్స్ నస్లయి చేస్తామన్నారు. ఆఖరు నిమిషంలో ఆ డ్రడ్జర్స్‌ను ఇంకోచోటికి డైవర్ట్ చేయటం జరిగినది. ఈ డ్రడ్జర్స్ నస్లయి చేయక పోతే ఇంతవరకు జరిగిన 28 లక్షల రు. ల పని గంగపాలు అయ్యేపరిస్థితి వుంది. రివర్స్ మౌత్స్‌లో ఉన్నటువంటి శాండ్ అంతా ఎక్స్కవేట్ చేయాలంటే డ్రడ్జర్స్ కావాలి. సెంట్రల్ డెల్టాలో యీ డ్రడ్జర్స్‌ను వెంటనే ఎలాట్ చేయించటానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. రాష్ట్రంలో పోర్ట్స్ కౌన్సిలుకు ఇంతవరకు అర్థిక మంత్రి విజయభాస్కరరెడ్డిగారు చాలా రిమార్కబుల్ ఎన్‌కరేజ్‌మెంటు యిస్తూవచ్చారు. గత సంవత్సరం 6 లక్షల రు. లు యిచ్చారు. ఈ సంవత్సరం దానికి రెట్టింపు యిస్తే గాని మన రాష్ట్రంలో ఉన్నటువంటి స్కూల్సులో కాలేజెస్‌లో ఫిజికల్ కల్చర్ యాక్టివిటీస్‌కు ఎక్కువగా ఖర్చుపెట్టడానికి అవకాశం ఉండదు. ఈనాడు యంగ్‌స్టర్స్‌లో కేవలం బ్రెయిన్ డెవలప్‌మెంటుయే కాకుండా ఫిజికల్ కల్చర్ కూడ మనం డెవలప్ చేసి ఒక హెల్తీబాడీ డెవలప్‌చేయవలసిన బాధ్యత గవర్నమెంట్‌పైన ఉంది. దానికి కావలసిన చర్యలు తీసుకోవాలి. ఇందుకు కోచింగ్ స్కూల్సు మొదలైనవి తలపెట్టాలి. దానికి ఖర్చు విపరీతంగా వున్నది కాబట్టి రాష్ట్రప్రభుత్వం దీని విషయంలో ప్రత్యేకంగా సాఫ్ట్ కార్నర్ చూపించి ఇప్పుడు వున్న ఎయిడ్‌కన్నా రెట్టింపు ఎయిడ్ ఇవ్వాలని కోరుతున్నాను. గత సంవత్సరం ప్రొహిబిషన్ స్క్రాప్ చేయడం వల్ల మన ఎక్స్‌చెక్కర్‌కు కొన్ని కోట్ల రు. లు ఆదాయం వచ్చింది. కాని దురదృష్టవశాత్తు యీ ప్రొహిబిషన్ డిపార్టుమెంటులో స్టాఫ్ కరప్టెడ్ ఆఫీసర్సు వుండడంవల్ల ఎక్స్‌చెక్కర్‌కు రావలసినంత టాక్సెస్ రావటం లేదు. ఎవరైతే బిడ్డర్స్‌గా వున్నారో వారంతా విపరీతంగా నష్టపోయారు. ఈ సంవత్సరం చాలాకోట్ల పాటలు పాడిన వారు బిజినెస్ మానుకొన్నటువంటి పరిస్థితి వుంది. దానికి కారణం ఎక్సైజు స్టాఫ్ యొక్క కరప్షన్ అని ఎన్నోసార్లు చెప్పినా ప్రభుత్వం వారిపైన చర్య తీసుకోవటం లేదు. దీనికి రేడికల్ క్యూర్ ఏమిటంటే– ఇపుడు ఏ స్టాఫ్‌మెంబర్సుఅయితే ఎక్సైజ్ డిపార్టుమెంటులో ఉన్నారో వారందరిని పూర్తిగా ఇన్‌టోటో – ఇంకో డిపార్టుమెంటుకు ట్రాన్స్‌ఫర్ చేయండి. కొత్తగా ఫ్రెష్‌బ్లడ్ తీసుకువచ్చి యీ ప్రొహిబిషను డిపార్టుమెంటులో ప్రవేశపెడితేగాని– ఈ డిపార్టుమెంటులో కరప్షను పోదు. ఈ కరప్షను ఇన్‌ఎరాడికబుల్ కరప్షను క్రింద తయారయినది. దానిని ఎరాడికేట్ చేయాలంటే ఆ డిపార్టుమెంటులో అందరిని కొత్త స్టాఫ్‌ని తీసుకవచ్చి యింట్రడ్యూస్ చేస్తే తప్ప దానిని మనం చక్ చేయడం సాధ్యంకాదు. అది చేయకపోతే కొన్ని కోట్ల రు. లు మన ఎక్స్‌చెక్కర్‌కు రాకుండా పోతుందనేది మనం గ్రహించాలి. కనుక ఆ

డిపార్టుమెంట్‌ను చక్ చేయటానికి ఆ డిపార్టుమెంటులో ఉన్న వారందరిని పూర్తిగా ఇంకో డిపార్టుమెంటుకు ట్రాన్స్‌ఫర్ చేసి, అందులో కొత్త స్టాఫ్‌ను రిక్రూట్ చేయాలని నేను కోరుతూ నాకు ఈ అవకాశం యిచ్చినందుకు ఆధ్యక్షులవారికి ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

శ్రీ కె. బుచ్చిరాయుడు :— అధ్యక్ష, అప్రొప్రియేషన్ బిల్లును సమర్థిస్తూ ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేయాలి అనుకొన్నాను. ప్రభుత్వం ఈ రోజుని ఎంత డబ్బును ఏ డిపార్టుమెంటుకు అలాట్ చేసినది అనేదానికంటే. యింతకుముందు ఏ విధంగా ఈ బడ్జెట్‌లో ఎలాట్‌మెంటు యిచ్చారు అనేదానికంటె ముఖ్యంగా ఆలోచించవలసింది. అలాట్ చేసిన డబ్బు సక్రమంగా వినియోగపడుతున్నదా లేదా అనేది చాల ముఖ్యమైన విషయమని భావిస్తున్నాను. మన దేశంలో అన్ని రాష్ట్రాలలో సెంటర్‌లోకూడ అనేక వేలకోట్ల రూపాయలు ప్రభుత్వాలు ఆమోదిస్తున్నాయి. కాని ఈ డబ్బు సక్రమంగా ప్రజలకు వెడుతుందా, ప్రజా కార్యక్రమాలలోకి వెళుతుంది అని ఆలోచించి చూచినట్లయితే. ఈనాడు ఈ డబ్బు ఎక్కువగా సక్రమమైన కార్యక్రమాలకు వినియోగపడడం లేదనే ప్రజాభిప్రాయం ఉన్నది. నిరుద్యోగ సమస్యను ఎదుర్కోవాలన్నా, దారిద్ర్యమును ఎదుర్కోవాలన్నా, సంఘాన్ని పురోభివృద్ధికి తీసుకు రావాలన్నా, మన ప్రభుత్వాలు ఎలాట్ చేసిన డబ్బును చాల ఎఫిషియంట్ మానర్‌లో ప్రజలకు డైరెక్టుగా వెళ్లే విధంగా, అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగపడే విధంగా చూడాలని మనవి చేస్తున్నాను. మన రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులను మన ప్రభుత్వం చేపట్టింది. 10, 15, 20 సంవత్సరాలయినా ఈ రోజుకు కూడ పూర్తి కాని ప్రాజెక్టులు చాల ఉండిపోయినాయి. ఈ అడ్మినిస్ట్రేషనులో పేస్ట్ రోజు రోజుకు పెరుగుతున్నది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు 100, 125 కోట్ల రూపాయలతో అవుతుంది అనుకున్నది ఈనాడు 200 కోట్లు అయినా పూర్తి కాలేదు. దానివల్ల అనేక రకాలుగా ప్రజలమీద పన్నులు పెరగడం, ఎక్సపెండిచరు పెరగడం, మెయింటెనెన్స్ పెరగడం, జరుగుతున్నది. అలాకాకుండా స్టార్టు చేసిన తరువాత ఫలానా టైమ్‌లోపల కార్యక్రమాలను పూర్తిచేసే పద్ధతి లేకపోతే మన దేశంగాని, మన రాష్ట్రంగాని అభివృద్ధి చెందడం చాల కష్టమని మనవి చేస్తున్నాను. మైనర్ యిరిగేషన్ స్కీమ్స్ మన రాష్ట్రములో చాల ఉన్నాయి. పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు తాలూకాలో ఒక చిన్న మైనర్ యిరిగేషను స్కీము 10 సంవత్సరాలనుంచి ప్రభుత్వంవారు ప్లాన్‌చేస్తున్నారు. మొట్టమొదటలో ప్రభుత్వమే పూర్తిగా డబ్బు యిచ్చి చేస్తాము అన్నారు. గూటాల స్కీమును నాలుగు లిఫ్ట్ యిరిగేషన్ స్కీముల క్రింద డివైడ్ చేసి శాంక్షన్ చేశారు. ఇప్పటికప్పుడే 10 సంవత్సరాలు అయింది. మొట్టమొదట ప్రభుత్వం చేపడతాము అన్నారు. ప్రభుత్వం దగ్గర డబ్బు లేదు. కంట్రిబ్యూషన్ యివ్వాలి అని చెప్పారు. రైతులు కంట్రిబ్యూషన్ ఎల్. ఎమ్. బి. ద్వారా యివ్వడానికి ప్రిపేర్ అయి అన్నీ చేశారు. కాని ఈ రోజువరకు ఆ స్కీములను చేపట్టడం జరగలేదు. ఆ స్కీములు వస్తాయా రావా అనే అభిప్రాయం కూడ ఈనాడు ప్రజలలో యున్నది. ఒక కార్యక్రమాన్ని చేపడతాము అని ప్రజలకు ఆశ పెట్టినవుడు అది చేయకపోతే చాల

నిస్పృహ వస్తుంది. మనం చెప్పే మాటలమీద నమ్మకం ఉండదు అని నేను మనవి చేస్తున్నాను. మనం ఏ పనులైతే చేయగలుగుతాము అనే ధైర్యం వున్నదో ఆ పనులే చేపట్టి అవి సక్రమంగా నరైన టైములో పూర్తిచేసినప్పుడు ప్రజలయొక్క విశ్వాసం మనమీద ఉంటుంది. మనం ఏ పనులు చేయదలచుకున్నామో అవి సక్రమమైన మార్గంలో పూర్తిచేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను. వేగేశ్వరం పంపింగ్ స్కీము, ఆర్‌గెవా పంపింగ్ స్కీము, కమార్ది పంపింగ్‌స్కీము మూడు ఉన్నాయి. అవి ప్రభుత్వంవారు 10 సంవత్సరాలనుంచి చెపుతున్నారు. శాంక్షనయినాయి. ఎల్.ఎమ్.బి. వారుకూడ డబ్బుఇవ్వడానికి అడ్వాన్సు అయ్యారు. ఈ రోజువరకు వాటిని స్టార్టుచేయలేదు. ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం వారు ఈ విషయంలో ఒక స్పెషల్ యింటరెస్టు తీసుకొని చేయాలి. మన బడ్జెటులో హరిజనులు, గిరిజనులకు ఒకటిన్నర కోట్లు అలాట్ చేశాము అని చెపుతున్నారు. మళ్ళీ మన ఆర్థిక మంత్రిగారు 12 కోట్ల రూపాయలు హరిజన కాలనీకి యిస్తాము అని చెప్పారు. నేను చాల హర్షిస్తున్నాను. కాని చెప్పడం మన కార్యక్రమం కాదు. 12 కోట్ల రూపాయలు యిమిడియేట్‌గా, సక్రమంగా వారికి అందేటట్లు చేయకపోతే చాలా అన్యాయం చేసినవారము అవుతాము, ఫైనాన్సు మినిస్టరు గారు హౌస్‌లో చెప్పిన 12 కోట్ల రూపాయలు తీసుకువచ్చి యిమిడియేట్‌గా హరిజనులకు యిచ్చేలా చేయాలి. 15 సంవత్సరాలు అయినా హౌస్ సైట్ శాంక్షను కానివి అనేకం వున్నాయి. ఇప్పుడున్న ప్రొసీజరువల్ల న్యాయం చేయలేమని చెపుతున్నాను. డైరెక్టుగా గవర్నమెంటువారే ఎవరికి అయితే ఇళ్ళ స్థలాలు కావాలో ఎవరు ఎలిజిబుల్ అయివున్నారో వారికి డైరెక్టుగా అక్విజిషన్ పవర్ తీసుకొని చేయాలి. పంచాయితి సమితులు పీటివల్ల డిలే అవుతుంది. ప్రొసీజర్, రూల్సు మార్చి హరిజనులకు చేస్తామన్న కార్యక్రమం తప్పకుండా చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. ఈశ్వరరెడ్డి:— అధ్యక్ష. వెనుకబడిన ప్రాంతాలు తరచు క్షామానికి గురి అవుతూవుంటాయి కాబట్టి వాటికి శాశ్వత క్షామనివారణ మార్గాలు కనిపెడుతున్నామని అనేక ఏండ్లు పరిశోధన చేస్తున్నారు. అనేక తీర్మానాలు చేస్తున్నారు. గాని యిదివరకు ఏదీ నిర్మాణాత్మకంగా చెప్పుకోదగినటువంటి శాశ్వత క్షామనివారణకు దోహదపడేటటువంటి పని జరుగనందుకు చాల ఆలోచించవలసిన అవసరం ఏర్పడింది. వీటిపారుదలకు చిన్న చిన్న వాగులు అనేకం వున్నాయి. మైనర్ ఇరిగేషన్ చాల అవసరం. రాయలసీమకు సంబంధించినంతమటుకు మేజర్ యిరిగేషన్ స్కీమ్స్ చాల తక్కువ వున్నాయి. హైలెవెల్ చానల్ యున్నది. అది రెండవ ఫేజ్ పని ప్రారంభించాలి. అది చాల నత్తనడక నడుస్తున్నది. దానిద్వారా కొన్ని చెరువులకు సప్లయి అయ్యేమార్గం ఉన్నది. గుంతకల్లు మంచి డిస్ట్రిబ్యూటర్ ఒకటి తీసుకుంటే ఎఱ్ఱగామనిచెరువు, మిగతా కొన్ని చెరువులకు పీరు పారుతుంది. ఎఱ్ఱగామనిచెరువు దాదాపు1100 ఎకరాల ఆయకట్టు కలిగిన చెరువు. ఆ చెరువుకు ప్రధానమైన ఫీడింగ్ సోర్స్ పత్తికొండ తాలూకాలో వున్నది. ఆ వాగు

యొక్క అవసరం ఎట్టిగమానుచెరువుకు వుండదు కాబట్టి ఆ వాగును ఉపయోగించుకోవచ్చు. పత్తికొండతాలూకా ఎప్పుడూ శాశ్వతంగా క్షామానికి గురి అవుతున్న ప్రాంతం. అనంతపురంజిల్లా సరిహద్దులో వుంది. అదే వాతావరణ పరిస్థితులలో వుండి గుత్తి తాలూకాకు కరువు వచ్చినప్పుడల్లా పత్తికొండ తాలూకాకుకూడ వస్తుంది. అటువంటి పత్తికొండ తాలూకాలో 1000 ఎకరాలకు నీరు ఉపయోగించుకొనే సదుపాయం యున్నది. లింగాలవాగుకు సోర్స్ అయిన ఎట్టిగమాను చెరువుకు తొందరగా నీరు వచ్చే హైలెవెల్ చానెల్‌యొక్క సెకండ్ స్టేజ్ పని త్వరగా అయిపోతే, లింగాలవాగు యొక్క నీటిని వినియోగించుకోవానికి కావలసిన ఎస్టిమేట్స్ సర్వే యిప్పటినుంచి తయారుచేస్తే అప్పటికి పని వెంటనే ప్రారంభించవచ్చునని సూచిస్తున్నాను. గాజుల దిన్నె ప్రాజెక్టుపని యిప్పుడే కాంక్షన్ అయి వున్నది. కాని తగిన నిధులు అలాట్ చేయలేదు. ఈ విధంగా జరిగితే 10 ఏళ్లు. 15 ఏళ్లు జరుగుతుంది. ఏమీ ప్రయోజనం ఉండదు. కాబట్టి త్వరగా పని ప్రారంభం కావడానికి తగిన నిధులు కేటాయించాలి. రెండు ఏండ్లలోనే పూర్తిఅయ్యేటట్లు చూడాలి. గాజులదిన్నె ప్రాజెక్టు కాంక్షన్ అయినందుకు సంతోషమే గాని పత్తికొండ తాలూకాలో అనేక వాగులు ఉన్నాయి. వాటికి చెరువులు నిర్మిస్తే దాదాపు మూడు వేల ఎకరాలకు నీరు పారుతుంది. అని సర్వే చేసిన మైనర్ యిరిగేషన్ శాఖ తెలుపుతున్నది. కాని ఏ చెరువు తీసుకున్నప్పటికి గాజుల దిన్నె కాచ్‌మెంట్ ఏరియాకు సంబంధించినది కాబట్టి పత్తికొండ తాలూకాలో ఉన్న వాగులన్నీ హగరీ వదిలో పడేవి గాబట్టి వీటి మీద చెరువులు నిర్మించడానికి వీలులేదని చెపుతున్నారు. సర్వే జరిపినారు. ఇవన్నీ రెమ్యూనరేటివ్ స్కీమ్స్ అన్నారు. కాని యిది అడ్డం వస్తుంది. ప్రభుత్వం ఒక విషయం ఆలోచన చేయాలి. గాజులదిన్నె ప్రాజెక్టు ఏరియాలో కర్నూలు తాలూకాకు ఆయకట్టు తగ్గినా ఫరవాలేదు. ఇంతకు ముందు బెనిఫిట్ అయిన ఏరియా, 1000 ఎకరాలు నూరుల ఎకరాలు తగ్గినా ఫరవాలేదు. పత్తికొండ తాలూకాలో ఎలాంటి యిరిగేషన్ సదుపాయాలు లేవు. ఎలాంటి నీటి వసతులు లేవు. కాబట్టి పత్తికొండ తాలూకాలో ఉన్నటువంటి ప్రతి ఒక్క నీటి చుక్కను వినియోగించుకోవలసిన అవసరం వున్నది. కాబట్టి దీనిని సద్వినియోగం చేసుకోవాలంటే గాజులదిన్నె ప్రాజెక్టు కాచ్‌మెంట్ ఏరియాకు సంబంధించినవి కొన్ని వదలిపెట్టాలి. ఆ చెరువులు కట్టడానికి వీలు ఉన్నది. రెండువేల ఎకరాలకు నీటి పారుదల అవుతుంది. చెరువులే కాకుండా భూగర్భంలో వాటర్ లెవెల్ పెరిగి బావులలో కూడ నీరు వస్తుంది. ఎలక్ట్రిసిటి వాటికి యివ్వడం ద్వారా బావుల ద్వారా నీటి పారుదల అయ్యే వసతి యున్నది. కాబట్టి చాల ఉపయోగకరమైనటువంటిది. పత్తికొండ తాలూకాకు చెరువులు నిర్మించడానికి గాజుల దిన్నె కాచ్‌మెంట్ ఏరియా సాకు చెప్పకుండా కాంక్షన్ యివ్వాలని కోరుతున్నాము. 10 రూపాయలలోపు శిస్తు రద్దు చేస్తున్నాము అన్నారు. ఇది రాయలసీమకు చాల ఉపయోగమే గాని రద్దు చెయించుకొనే పని రైతుల మీద పెట్టారు. 10 రూపాయల లోపు శిస్తు చెల్లించే వారికి చదువే ఉండదు. వానికి తెలియదు. వాడు తాసిల్దారు దగ్గరకు పోయి అర్జీపెట్టుకొని, నేను 10 రూపాయలు కడతాను — అగు అయిదుఎక

రాల భూమి ఉన్నదని కరణం నుంచి సర్వేనంబరు సంపాదించుకోవాలి. 15 రోజులలోపల అయ్యే పనిని చట్టరీత్యా నాలుగేండ్లు చేస్తే ఒక్క రైతు కూడా పర్మిట్ పొందలేదు. ఈ చిన్న సదుపాయాలైనా చిన్న రైతులకు కలుగజేయాలని కోరుతున్నాను. ఇట్లా చేస్తే రాయలసీమలో ఉపయోగపడుతుంది. దీనికి ప్రభుత్వం బాధ్యత వహించి చేయాలి. తరువాత, స్కాలర్‌షిప్స్ యివ్వాలంటే 300 రూపాయలలోపు ఆదాయం చూపించాలంటారు. ఆకీలకం తెలిసిన వారు 150-200 రూపాయల ఆదాయం చూపించి, తహసిల్దారులను పట్టుకొని మేనేజి చేసుకుంటారు. బీదవారు నిజంగా 400-500 రు. ఆదాయమే వస్తుంటే అది చూపించి స్కాలర్‌షిప్పుకు అనర్హులవుతున్నారు. కాబట్టి యీ లిమిట్ వెయి రూపాయలకు పెంచితే అందరికీ సౌకర్యంగా వుంటుంది కాబట్టి అట్లా చేయాలని కోరుతున్నాను.

Mr. Speaker :- I am not calling the names of the Members who have given their names-Sri R. Mahananda, Sri Vavilala Gopalakrishnayya, Sri R. Satyanarayana Raju, Sri Malev Venkatanarayana Sri C. V. K. Rao, Smt. I. Eshwaribai Pragada Kotaiah, and Sri K. Munuswami because they have already participated in the discussion. If there is any one who has given his name and not participated in the discussion, I am prepared to give him a chance. Now, Sri K. Achutha Reddy to wind up the discussion.

శ్రీ కె. ఆచ్యుతరెడ్డి:— అధ్యక్ష. నేను మొన్న బడ్జటు మీద మాట్లాడాను. మరునటి రోజున మీరుకూడా క్రొత్తపాయింట్సు యివ్వవద్దని చెబుతూవచ్చారు. నేను కొత్త పాయింట్సు యివ్వలేదు. విచారకరమేమంటే యీ ఫినాన్సు మంత్రిగారు ఏ పాయింటుకూ కూడా జవాబు చెప్పలేదు. The Speaker was hoping against hope that these points will be answered by the Finance Minister. But, he has not taken care to reply to any one of those points. ఆయన ఏవో పిలికపలుకులు నాలుగు మాట్లాడారు. అంతకు తప్పకొత్త ఏమీలేదు. డెమోక్రసీలో బడ్జటు స్పీచుమీద ముఖ్యమైన పాయింట్సు లేవదీస్తే ఆర్థిక మంత్రిగారు తమ చివార్థ వెుటమును కవ్వర్డా చెపి మతుటిలోజ్ఞప అయినా జూబు చెప్పాలి. 6 రోజులు మేము యిక్కడ ఆరణ్యరోదనం చేస్తే 6 - 10 నిమిషాలలో అయన నాలుగు చిలక పలుకులు చెబితే యీ వుభకు ఏమి గౌరవమని అడుగుతున్నాను వారు ఒక్క పాయింటు మాత్రం ఖచ్చితంగా చెప్పవలసిన ఆవసరమున్నది. ఇప్పుడు ఫాజల్ అలీకమీషన్ రిపోర్టులో ఉదరభవున్నది. తెలంగాణా ప్రాంతములో 1951 అగ్రిమెంటు ప్రకారం కొన్ని సీట్లను చేర్చబడినాయి — హైదరాబాదు ప్రాంతానికి కొంత వాటరు ఎల్లాట్ చేయబడినది. గుల్జాతి కమిషను భవిష్యత్తులో రెండు మూడుసార్లు కూడా దానిని మరచిపోయారు. మేము చెబితే వాటు సింపుల్‌గా ఇగ్నోర్ చేశారు. They have simply ignored, they have not represented those facts and they were not included in the Gulhati Commission Report. Now, to-day a chance has come. అందువల్ల పూర్వపు హైదరాబాదులో వున్న వ్యవస్థలు ఎల్లోకేషన్ ఆఫ్ వాటర్‌మీద స్టడీచేసి వారికి బాగా ఇవ్వాలని మేము

కోరుతూ వచ్చాము. ఎస్టిమేట్సు కమిటీలో కూడా నేను దాని విషయం దీర్ఘంగా ఆలోచన చేసి. దీర్ఘంగా విమర్శచేసి వ్రాశాను. దీనిమీదకూడా ఏమి జరగలేదు. ఎస్టిమేట్సు కమిటీ యిన్వెస్టిగేషను జరిగేటప్పుడు ఒరిజినల్ ప్లెయింటు యిచ్చిన దానిమీద ఒకటి రైక్లాస్టయిలు చేసి ఆ పేపరు వెనుక అతికించారు. There are erstwhile Hyderabad schemes also. They must also be allocated according to the 195. agreement. నేను రీజినలు కమిటీలోకూడా ఒకరిజల్యూషను అక్టోబరు 70లో పెట్టాను. ఇంత వరకూ అది రాలేదు. చేసిన అవకతవకలు బయట పడతాయని ప్రభుత్వదృష్టిలో వుండవచ్చు కాని ట్రిబ్యునలులో సరైన పద్ధతిలో దానిని పాటించి తీసుకరాకపోతే శాశ్వతంగా మనకు నష్టం జరుగుతుంది అని నేను మళ్లా చెబుతున్నాను. గుల్జారీ కమిషను రైములో మనం ఏమీ చేయలేదు. యిప్పుడుకూడా ఏమీ చేయకపోతే – ఏ యింటిగ్రేషను ఏ సెపరేషను అయినా – ఇంటెగ్రేషను అని బూటకానికి మాట్లాడుతున్నారు కాని. మొత్తం తెలుగువారిమీద ప్రేమవుంటే – పూర్వపు హైదరాబాదులోవున్న స్కీములు. కేంద్రప్రభుత్వం ఎగ్రి అయిన స్కీములు, 51 లో వచ్చిన స్కీములు యీవేళ నెగ్లెక్ట్ చేయడం విచారకరంగా వున్నది. ప్రభుత్వం కంప్లీట్‌గా యిగ్నోర్ చేసింది. ఏస్టిమేట్సు కమిటీలో పూర్తిగా విచారణచేసి వ్రాయబడింది. ఈనాటివరకూ ఆ విషయంలో ఎవరూ శ్రద్ధ తీసుకోవడంలేదు. నిన్నకూడా రీజినలు కమిటి పీటింగులో చెప్పాను. ఇప్పుడు ట్రిబ్యునలుముందు ఆర్గుమెంట్సు అవుతున్నాయి. గడువు అయిపోతున్నది. ఇప్పటికైనా ప్లెయింటుకాని. ఆర్గ్యుమెంటుగాని ఏదో ఒక పారములో మన ఎవ్వకేటుకు ఎడ్వయిజ్ యిచ్చి చేయవలసిన కార్యం వున్నది. లేకపోతే యీ డామేజీని ఎవ్వరూ సరిదిద్దలేరు. అందువల్ల యిప్పుడే యిది చేయాలి. ఇప్పుడు చేయకపోతే మళ్లా అవకాశం దొరకదు. తెలంగాణాకు గొప్పగా నష్టం జరుగుతుంది, నష్టం చేసినవారవుతారని నేను అచ్చితంగా చెబుతున్నాను. మిడ్ టరం ఎలక్షన్సు అంటున్నారు. వారు కావాలంటున్నారు, మేముకూడా కావాలి, యీ సమస్య తేలిపోవాలి అంటున్నాము. మొన్న భూంరావుగారు చెప్పారు. కొంతమంది పోలీసు యిలాఖాలో పెట్టారు మొన్న ఎన్నికలలో. పోలీసు యిలాఖాలో పెట్టి చార్జస్ ఫ్రేమ్ చేయడం – 11 జవవరిలో యూనిపేషను రైములో పెట్టిన కేసులలో వున్నవారివి విచారణలేకుండా యీనాటివరకు వుంచారు. కేసు విచారణకు వ్రతి 5 రోజులకూ. 8 రోజులకూ పోస్టింగ్ వేయడం యిట్లా వందలమందిని. వేలమందివి కోర్టులచుట్టూ తిర్గుతున్నారు. There are about 35 cases in Mahamubnagar district. కేసు విచారణ లేదు. పిటిషన్స్ లేవు. Excuse me, If I have to say... కావాలని ఆంధ్రవారిని మేజస్ట్రేట్సుగా అక్కడ వేశారు. మా జిల్లాలో 18 జూనియర్ కాలంలో వది మేజస్ట్రేట్సు కోర్టులు వుంటే వదిమంది ఆంధ్ర మెజస్ట్రేట్సు వున్నారు. వారు తిరగకే తిర్మతున్నారు. అంతకంటే ఏమిలేదు. రేపు సుండి 31 వరకూ ఒక్క తెలంగాణా మెజస్ట్రేటుకూడా రిక్రూట్ కాలేదు. ఇది నేను బాధ్యతతో చెబుతున్నాను. With full responsibility I am saying this. వదిమందికి వదిమంది ఆంధ్రవారిని వేశారు వారు ఎనిమిది, వది రోజులకు పైనా సెలవు తీసుకుంటున్నారు. నేను ఎలక్షనులో విద్యార్థులనైన, నాయకులనైన ఫీతవ్వడు

కేసులో పెట్టి ఏదో చేస్తారు. నిజంగా డెమోక్రాట్స్ అయితే ఆ సెంబ్లీ డిజాల్వ్ చేయడంతోనే వారుకూడా రిజైన్ చేయాలి. ప్రెసిడెంటు రూలుపెట్టి, యిక్కడ ఫెయిర్ ఎలక్షనులు జరిగించాలి. This is a challenge to this nation, to this country and to this Government and democracy. అప్పుడు ఎవరు వస్తారో ఎవరు రారో తెలుస్తుంది. ఒకదిక్కు డబ్బు గుప్పుకుంటూ పోతున్నారు. డబ్బుగుప్పినా ఫరవాలేదు. పోలీసులను ఈరకంగా ఉపయోగించుకుంటూ విచారణలేకుండా ఎన్నో కేసులను పెట్టి అవకతవకలు జరిపి మమ్మల్ని ఎన్నుకున్నారు. మేము మరొక ఐదుసంవత్సరాలు రాజ్యం చేస్తామంటే ఈ ప్రభుత్వం సాగదని ఖచ్చితంగా చెబుతున్నాను. హరిజనులకు 12 కోట్లు ఇస్తామన్నారు. సంతోషం. ఎవరు కాదంటారు. ఇవ్వవలసిందే. చరిత్రలో ఉన్నదే కదా. ప్రతిసారి మనం చెబుతూనే ఉంటాము. నాలుగు సంవత్సరాలుగా చెప్పకుండా ఈ సంవత్సరం చెప్పడానికి ప్రత్యేక కారణం ఉందనుకుంటాను. ఎన్నికలు వస్తున్నాయి కదా.

శ్రీ సి. ఏ. కె. రావు:— హరిజనులకు ఇస్తామని అనలేదు. హరిజనుల పేరు పెట్టి ఖర్చు చేస్తామని అన్నారు.

శ్రీ సి. కె. అచ్యుతరెడ్డి:— మొన్నటి ఎన్నికలలో జరిగిందే కదా. మైనార్టీలను బూస్ట్ అప్‌చేసి వారి వోట్ల కోసం ఇందిరా గాంధీ గాలెం వేసినది, మైనార్టీలకు హరిజనులకు ఎదో చేస్తున్నామనేది ఒక వోట్ కేచింగ్ డివైజ్ తప్ప మరేమి కాదు. బడ్జెటులో ఎక్కడా లేదు. వర్కింగ్ షీట్సులో ఎక్కడా లేదు. మొదట ఉపన్యాసంలో చెప్పలేదు. జవాబులో మాత్రం చెప్పారు. 12 కోట్లు హరిజనులకు ఇండ్ల స్థలాలకు మొదలైన వాటికి ఇస్తాము ఇన్నారు. నాలుగు ఎన్నికలైనవి. దేశం జాగకరూతకు వచ్చింది. మీ మోసానికి ఎవరూ రారు. ఈ రీతిగా మోసం చేయదలచుకుంటే పాగేది కాదు. నిజంగా మీ మీద విశ్వాసం ఉందో లేదో తెలుసుకో దలచుకున్నారా— You must resign and see that fair elections are conducted అని ఖచ్చితంగా చెబుతున్నాను. చలపతిరావు గారు ప్రివిలేజి మోషను పెట్టారు. ఇదంతా ఒక జగ్లరీగా జరుగుతోందని నేను చెబుతున్నాను. తెలంగాణా సర్‌ప్లసనస్ విషయంలోను తెలంగాణా ఎక్కౌంట్స్ విషయంలోను సరియైన రీతిగా ఎక్కౌంట్స్ ముందుకు తెస్తే ఈ ఆస్కారం కలుగదని అనుకుంటాను. ఇక్కడ మోసం చేయాలి. అక్కడ కూడా మోసం చేయాలనే పద్ధతి ఇది. ముసుగులో నాటకం చేయాలనే పద్ధతి ఇది. కనుక ఇది సరిగా రావడం లేదు. చలపతిరావు గారి ఆదుర్దా నాకు అర్థం అవుతున్నది. తెలంగాణా వారు ఎక్కువ తినిపోతున్నారేమో, బ్రహ్మానందరెడ్డిగారు వారికి ఎక్కువ ఇస్తున్నారేమో అని వారి బాధ. నిన్నటివారి రెజల్యూషను కూడా అట్లాగే ఉంది. బ్రహ్మానందరెడ్డిగారు ఇచ్చేది లేదు. అంగవస్త్రానికిపోతే ఉన్న వస్త్రం పోయిందన్నట్లు బ్రహ్మానందరెడ్డిగారి చేతులలో ఉన్నది కూడా క్షీణం అవుతున్నది.

డా. టి. వి. ఎన్. చలపతిరావు:—బ్రహ్మానందరెడ్డిగారు తెలంగాణాకు ఎక్కువ ఇస్తారనే భ్రమ ఓట్లు కాంగ్రెసుకు ఎప్పుడూ లేదు. తెలంగాణాకు సర్‌ప్లసనస్ ఉన్నాయో

లేదో ఆంధ్రవారికి తెలియదు. ఎంత ఉన్నాయో తెలియదు. అన్ని లెక్కలు సరిగా చూడకుండా ఆంధ్ర చోర్ హై అని కేకలువేస్తే అన్యాయం. బ్రహ్మానందరెడ్డిగారు తెలంగాణాకు ఎక్కువ ఖర్చుచేస్తే హృదయపూర్వకంగా బలపరుస్తాము. కాని లేని సర్‌ప్లసులు కల్పించి ఇక్కడకు మిగిలేది ఏదో అక్కడకు పట్టుకువెళ్ళారనేది మేము అభ్యంతరం చెబుతున్నాం.

శ్రీ సి. వి. కె. రావు:—బ్రహ్మానందరెడ్డిగారు తెలంగాణా నాయకులు కలిపి ఆంధ్ర ప్రజలను ఏమీపిస్తున్నారని అంటున్నాం.

శ్రీ కె. అచ్యుతరెడ్డి:—ఆంధ్రులు దొంగతనం చేసారని దొంగవాళ్ళని ఎప్పుడూ అనలేదు. స్లోగన్సు కూడా అనలేదు. తెలంగాణా ప్రాంతం వెనుకబడ్డ ప్రాంతం ఐనప్పటికి మేము బిచ్చం అడగడం లేదు, ఎవరి దయా దాక్షిణ్యాన్ని కోరడం లేదు. ఇక్కడ పన్నులరూపంగా వచ్చే ఆదాయం ఇక్కడ ఖర్చుచేయండి అంటున్నాం. అంత కంటె ఏమీ లేదు.

శ్రీ ప్రగడ కోటయ్య:—ఉన్న చిక్కు అదే. మీది మీకు ఖర్చు చేయండి అని మీరు అంటున్నారు. బ్రహ్మానందరెడ్డిగారు ఆంధ్ర తాలూకా రివెన్యూలు ఇక్కడ ఖర్చు చేస్తున్నారు. అది కూడదని మేము చెప్పడం లేదు. మీకు ఖర్చుచేసినా ఎవరికి ఖర్చు చేసినా సర్‌ప్లసులు అనేది ఐపోయాయని మంత్రిగారు చెప్పాలంటే వారు సమాధానం చెప్పకుండా తప్పించుకోడంలో అర్థం ఏమిటి? భార్గవ కమిషను చెప్పినంతవరకు సర్‌ప్లసులు ఐపోయాయా లేదా స్పష్టంగా చెప్పండి. తెలంగాణాకు 25 కోట్లు అరనంగా ఖర్చు చేయండి. అభ్యంతరం లేదు. సర్‌ప్లసెస్ పేరుతో ఖర్చు చేయవద్దని ఇది మోసమని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. అచ్యుతరెడ్డి:—సర్‌ప్లసెస్ విషయం కొంతవరకు అర్థం కాలేదు అనుకుంటాను. ఆంధ్ర ప్రాంతంనుంచి వచ్చిన డబ్బు తెలంగాణా ప్రాంతంలో ఖర్చు చేస్తున్నారా లేదా అనే విషయం ఖచ్చితంగా ఏ రీతిగా కావాలంటే ఆ రీతిగా విమర్శ చేసుకోవచ్చును. అభ్యంతరం లేదు. ఏ రీతిగా మేము తెలంగాణాలో ఆదాయం తెలంగాణాలో ఖర్చు కావాలని ప్రాకులాడుతున్నామో మీకు కూడా అదే హక్కు ఉందని నేను గ్రహిస్తున్నాను. ఆంధ్ర ప్రాంతంలోని ఆదాయం ఆంధ్రలోనే ఖర్చు కావాలని ధైర్యంగా అడగండి. నాకు అభ్యంతరం లేదు.

శ్రీ కె. బుచ్చిరాయుడు:—ఏ జిల్లాకు ఆ జిల్లాకు వేరే బడ్జెటు ఉంటుందా?

శ్రీ కె. అచ్యుతరెడ్డి:—ఈ రీతిగా వాదన చేస్తారని మాకు తెలుసు. అందుకే మాకు వేరుగా కావాలంటున్నాం. మీకు మెజార్టీ ఉంది. ఫలితాలవ ఎట్లా కావాలంటే అట్లా నడుపుకోగలరని మాకు తెలుసు. ఎక్కడ కావాలంటే అక్కడ డబ్బు ఖర్చు చేయగలరు. మేము ఏమి చెప్పినా ప్రయోజనం ఏమిటి? అందుకే మా తొమ్మిది జిల్లాలకు వేరే కావాలి అంటున్నాం. మెజార్టీ మాకు ఉంది, మేము ఏది కావాలంటే అది చేస్తామని ఏ ధీమాతో ఐతే చెబుతున్నారో that we resent. Otherwise there is no reason for all this agitation.

శ్రీ టి. వి. రాఘవులు (గోపాలపురం) :— ఈ ప్రక్క కూర్చున్న వారిలో ఎవరికీ అటువంటి భావం లేదు. ఇటువంటి భావాలు ప్రజానీకంలో వ్యాపింపచేయడానికి తావు యివ్వవద్దు. అటువంటి భావం లేదు. ఆంధ్రుల సంస్కారంలో అటువంటి భావానికి ఆస్కారం లేదు. మీరు కూడా అటువంటి సంస్కారం ఉన్నవారని నమ్మేవారిలో నేను ఒకణ్ణి.

డా. టి. వి. ఎస్. చలపతిరావు :— ఇటువంటి అభిప్రాయభేదాలు, గవర్నమెంటు పార్టీని అట్లా వుంచి, సహృదయులైనవారు రౌండ్ టేబిల్ కాన్ఫరెన్సు ఎందుకు చేసుకోకూడదు? మీమీద మేము ఆరోపణ చేయడం, మామీద మీరు ఆరోపణ చేయడం ఎందుకు? సర్‌ప్లసెస్ లేనివి వున్నట్లు కల్పించి ఈ రకంగా చెప్పడం వల్లనే మా ఆక్షేపణ.

శ్రీ కె. మునిస్వామి :— మేము ఆంధ్రలో వెనుకబడిన ప్రాంతాలకు చెందిన కష్టనష్టాలు తెలిసినవారమే. తెలంగాణా అభివృద్ధి కావాలంటే అందరూ సపోర్టుచేసే విషయమే. వెనుకబడిన ప్రాంతాలకు ప్రభుత్వం ఎన్ని రకాలుగా అభివృద్ధి చేసినా మేము సపోర్టు చేస్తాం. ఆ విషయం మీకు తెలుసు. ఎవరూ అడ్డురారని మేము హామీ యిస్తున్నాం.

శ్రీ కె. అచ్యుతరెడ్డి :— నేను అందరితో సవినయంగా మనవి చేసేది ఏమిటంటే మేము కోరేది ఏమీ అన్యాయంకాదు. తెలంగాణా వెనుకబడ్డ ప్రాంతం కాబట్టి అదవంగా ఖర్చుచేయాలని కోరిన వారంకాదు. తెలంగాణాలో వచ్చిన ఆదాయం తెలంగాణాలో ఖర్చు చేయాలని అన్నాం. ఇది న్యాయమో అన్యాయమో మీరు తేల్చుకోవాలి. 1956 నుంచి వస్తున్న లెక్కలన్నీ ప్రభుత్వ లెక్కలే. మేము సృష్టి చేసినవి కాదు. ఆ లెక్కల ద్వారానే ఒక నిర్ణయానికి వచ్చినాము. ప్రభుత్వ లెక్కల బట్టే 107 కోట్లు వున్నాయి. క్రొత్త లెక్కలేవీ లేవు. మాకు ఏజెన్సీ లేదు లెక్కలు తయారుచేయడానికి. తప్పు లెక్కలని మీరు చెప్పవచ్చును ప్రభుత్వమే తప్పన వచ్చును. లలిత్‌గారు 69 కోట్లు అన్నారు. భార్గవా 84 కోట్లు అన్నాడు. మేము వాటికి పార్టీకాము. ఒక మిత్రుడు అంటాడు. ఐపోయింది, ఐపోయింది, జరగండి లేచిపోండి అంటారు. ఎక్కడ నుంచి వస్తుంది? ఏమయినాగాని, ఎవరయితే అయిపోయిందని అంటారో వారు కూడా 1956 నుంచి ఈ రోజు వరకు కూడా లెక్కలుచూసి ఆంధ్రప్రాంతంలో ఆదాయం ఎంత ఆంధ్ర ప్రాంతంలో ఖర్చుఎంత అని ఆ తీరుగా మేము ఏ తీరుగా తూర్చుని చేస్తున్నామో ఆ తీరుగా చేసి తర్వాత చెప్పండి. ఆంధ్ర ప్రాంతంలో ఎంత తక్కువ తెలంగాణాలో ఖర్చుపెట్టారో చెబితే ఆస్కారం వుంటుంది. చెప్పడం కొరకు వుంటుంది. లెక్కలు మా చేతిలో లేవు. ఏజెన్సీ మాది కాదు. ప్రభుత్వం మాది కాదు. కాకున్నా కూడా ఏది చెప్పినా ఒప్పుకుంటూ, 10 అన్నప్పుడు ఒప్పుకుంటూ 20 అన్నప్పుడు ఒప్పుకుంటూ వచ్చినాము. 100 అన్నప్పుడు ఒప్పుకుంటూ వచ్చినాము. 107 అన్నప్పుడు ఒప్పుకుంటూ వచ్చినాము. ఈ విధంగా ఒప్పుకుంటూ వచ్చినప్పుడు యింకొక ఏజెన్సీ ఎక్కడనుంచి బయటపడుతుంది? ఆంధ్రది తెలంగాణాకు ఖర్చుపెడుతున్నారంటారు. ఇచ్చున్నగాదు పెపరేషనుకు షడే

అంటారు. కాని ఆంధ్ర అభివృద్ధి కాకుండా ఎందుకు తీసుకు వచ్చి పెడుతున్నారనే ఆరోపణలు చేస్తున్నారు. మెజారిటీతో రూలు చేయగలుగుతామనే అభిలాష, ధోరణి మాకు సరిపడలేదనేది స్పష్టంగా నిర్ణయం అయిపోయింది. అందుకారణంకే వేరే రాష్ట్రం ప్రత్యేకంగా కావాలని అంటున్నాం. దానిలో పొరపాటు లేదు. తప్పు లేదు. రెండు ప్రాంతాలు తెలుగు మాట్లాడేవారు రెండు రాష్ట్రాలుగా వుండవచ్చుననే దానిలో ఏమీ తప్పు లేదు. మంచిగా కూర్చుని ఆలోచన చేసుకొని వేరు కావచ్చు. ఏ తీరుగా అవుతున్నదంటే ఒక తీరుగా సమస్యను పూర్తి చేద్దామంటే యింకో సమస్య లేస్తున్నది. తెలంగాణా అభివృద్ధికొరకు ద్రవ్యం ఎటుపోతున్నది ఒక నిర్ణయానికి సిద్ధమయి పోతుంటే యింకొక దిక్కు ఆరోపణలు చేస్తున్నారు ఆంధ్ర నాయకులు. Are we the people who are criminals to be treated this way? మేము తీసుకుని పోతున్నామా నేరస్తులము మేమా అని బాధపడవలసి వస్తున్నది. అందుకని బాగా ఆలోచించండి. లెక్కల విషయం ఎవరినైనా ఏ ప్రాంతం వారినైనా తీసుకువచ్చి లెక్కలు చూపించండి. అభ్యంతరము లేదు. ఇదివరకు చూసిన దానిలో మా ప్రతినిధి లేదు. ఎవరో కూర్చుని లెక్కలు వేశారు. ఏజెన్సీ మాది కాదు, ఆడిటర్ జనరలుగాని అకౌంటెంట్ జనరలుగాని మా మనిషి కాదు. ఫైనాన్స్ పెద్ద టరీగా కొన్ని రోజులు ఉన్నప్పటికీ అతడుకూడ లేకుండా వేరే వారు ఉన్నారు. ఈ తీరుగా జరుగుతున్నాయి. లెక్కలు చూపించండి అని ఈ ప్లాట్‌ఫారంమీద మాట్లాడుతాం. లెక్కలు, దెవలప్మెంటు వాటి గురించి యిక్కడ మాట్లాడుతాము. బయట పబ్లిక్ ప్లాట్‌ఫారంమీద నేను అంటామా, వీరితో మనకు కుదరదు. ఎప్పటికయినా బ్రతకనివ్వరు, వేరే ఉందామని మాట్లాడుతాము. అభ్యంతరంలేదు. ఎక్కడ మాట్లాడినప్పటికీ స్పష్టముగా మాట్లాడుతాను. స్పష్టముగానే చేస్తాము. అడిగేది ఏమిటంటే రేపు ఎలక్షన్స్ జరపబోతున్నాం. ఈ సమస్య తీరవలసి ఉంది. దయచేసి డెమోక్రసీమీద విశ్వాసం ఉంటే రిజైను చేయండి. ఫెయిర్ ఎలక్షన్స్ పడిపించండి. అటుతరువాత చూసుకుందాము.

డా. టి. వి. యస్. చలపతిరావు:—విత్ థ్యాంక్ రెస్పెక్ట్ టు మిస్టర్ అచ్యుత రెడ్డి. సెపరేషను అయినప్పటికీ యిది ఏ విధముగా పరిష్కారం అవుతుంది: 107 కోట్లు అంటున్నారు. భార్గవ కమిటీ 80 కోట్లు అన్నారన్నారు. 28 కోట్లు అని మాత్రమే వారు అవార్డు యిచ్చారు. సెపరేషను అయితే ఏ విధముగా పరిష్కారం అవుతుంది: సెపరేషను కాకుండా పరిష్కారము చేసుకొనే మార్గము లేదా:

శ్రీ ఎం. మాణిక్ రావు:—లేదు, లేదు.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—అధ్యక్ష, ఇప్పుడు పెద్దలు అచ్యుతరెడ్డిగారు మాట్లాడినప్పుడు మిగతా కొందరు మిత్రులు వాడవ విస్తరువాత ఎవరెవరి దృక్పథాలతో వారు యిప్పుడు మనం ఎదుర్కొంటున్న సమస్యగురించి ఆలోచిస్తున్నారో తేలి తెల్లం అయింది. ఈ నోట్ పేపర్ గురించి యిప్పుడు క్రొత్తగా చెబుతున్నది కాదు. 1956 మంచి వారు క్రమంగా [illegible] కమిటీ అధ్యక్షులుగా ఉన్నారు వారికి

క్షుణ్ణంగా తెలుసును. ఆనాటినుంచి ఈనాటివరకు యిది పదేపదే రాకుండా చేయడానికి ఎన్ని ప్రయత్నాలు చేశారో వారికి తెలుసును. ప్రభుత్వంలో ఉండేవారు కూడా 1956 నుంచి యింతవరకు ప్రయత్నం చేస్తున్నారు అని స్పష్టంగా కూడా తెలుసును. మొదటి పంచవర్ష ప్రణాళిక అయిన తరువాత ఏ విధముగా వచ్చింది. రెండవ పంచవర్ష ప్రణాళిక ఏ విధముగా వచ్చింది అని కూడా తెలుసును ఇవి ఏదో యిదమిద్ధమని తెలిసి రాష్ట్ర సమగ్రతకు అప్పుడప్పుడు యిది అడ్డురాకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రయత్నాలు జరుగుతూ ఉన్న విషయం మిత్రులకు తెలుసును. దానికనే జనవరిలో ఈ సభలో అన్ని పార్టీలకు సంబంధించిన వారి ప్రతినిధులతో కలిసి ఒక సమావేశం ఏర్పాటు చేయడం అక్కడ ఒక అగ్రిమెంటుకి రావడం, ఒక అకౌంటెంట్ జనరల్ హోదా ఆఫీసరును పెట్టి చేయించారు. ఆ సందర్భంలో లలిత్ రిపోర్టు రావడం తట స్థించింది. ఆ తరువాత ప్రయిం మినిస్టరుగారి దగ్గర అందరూ కలిసి ఈ సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి దీనిని తేల్చడమే కాకుండా తెలంగాణా అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ఏ విధముగా చేయాలనే దృషితో అష్టసూత్ర ప్రణాళిక అని పార్లమెంటులో స్టేటుమెంటు చేయడం, దాని ప్రకారంగా సుప్రీంకోర్టు జడ్జిని వేయడం, మధ్యవర్తి చెబితే న్యాయంగా ఉంటుంది దానిని కాదనడానికి వీలు లేదు. రెండవ పంచవర్ష ప్రణాళికలో మొదట్లో రీజీయనల్ కమిటీ మూడవ పంచవర్ష అంతానికి నికరంగా మా నిలవలు ఏమిటో తేల్చండి అని అడిగినారు. రీజియనల్ కమిటీ అధ్యక్షులు, మెంబర్సు ముఖ్య మంత్రిగారితో సమావేశాలు చేసి 30 కోట్లు చిల్లర నిలవ ఉందని సర్ప్లస్ ఉందని దానిని నాలుగవ పంచవర్ష ప్రణాళికలో ఖర్చుపెడుతుంది ప్రభుత్వం అని ముఖ్యమంత్రి రీజియనల్‌కి వ్రాసినప్పుడు రీజియనల్ కమిటీలో ఎట్లా హర్షం వెలిబుచ్చారో అందరికీ తెలుసును. తేల్చుకోడానికి ప్రయత్నాలు చేసి సర్ప్లసెస్‌ను తేల్చి తెలంగాణాలోవచ్చే ఆదాయమును తెలంగాణాలోనే ఖర్చుపెట్టే ఉద్దేశ్యముతో ప్రభుత్వం చేస్తున్నది. ఆ విధముగా చేస్తున్నప్పుడు ఒక దృక్పధంతో మా సర్ప్లసెస్ యిదికాదు. ఇంకా ఎక్కువ అని ఒకరు అంటే, యింకొకపక్షంనుంచి యింకొక విధముగా అంటే చేసే వాదనలకు సంబంధంలేకుండా రాష్ట్ర సమగ్రతను కాపాడడానికి సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషిచేస్తుంటే.....

Sri K. Achuta Reddy :— Is the Finance Minister aware of the fact that unanimous resolution hss been passed in August 1968 including the Telangana Ministers and others that the Telangana Surpluses are amounting to Rs. 107 crores?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:—నేను యిప్పుడు చెప్పిన వాదం అదే. భార్గవ కమిటీ ఎందుకు రావలసి వచ్చింది? ఒక వాదం ఒకరు తీసుకుంటే నిష్పక్షపాతంగా చేయడానికి సుప్రీంకోర్టు జడ్జి అయినవారు ఒక తీర్మానం చేయడానికి లెక్కలు చూసి రీజియనల్ కమిటీ అభ్యర్థనపై ఎకనామిక్ అడ్వయిజర్, రీజియనల్ కమిటీ తరపున ఎల్. ఎన్. గుప్తాగారు వెళ్లడం జరిగింది. సుప్రీంకోర్టు జడ్జి అకౌంటెంట్ జనరల్

హోదా కలిగినవారి అసిస్టెన్స్ యిచ్చి రిపోర్టు యిచ్చిన తరువాత పార్లమెంటులో చేపిన్ స్టేటుమెంటు ప్రకారం చేస్తున్నది తెలుసుకోకపోతే ఏ విధముగా ఉంటుందిా ఇది ఒకి కారణంగా పెట్టుకుని మేము సెపరేటు కావాలనే ఉద్దేశ్యముతో ఉపయోగించుకోవాలిక ప్రయత్నంచేస్తూ యిప్పుడు వాదనలు తమ పక్షంలోనే ఏమేము జరిగినాయో విన్నాము. ఈ సమస్యకు పరిష్కారము కమగొవాలని తెలంగాణా ప్రాంతము అభివృద్ధి దృష్ట్యా తేల్చుకోవాలని అనుకొన్నాము. ఈ ప్రాతం యొక్క అభివృద్ధికి ఎవరూ అడ్డురారని అందరికి తెలుసు. ఏదో విధంగా రాష్ట్రా సమగ్రతను కాపాడుకోవటానికి, రాష్ట్రాభివృద్ధికి పెద్దలు ఎవరో ఒకరు చెప్పిన విధంగా పోవాల్సిందేగాని అంతకంటె వేరేమార్గము లేదు. రాష్ట్రాన్ని విడదీయడము అంత సులభమైన విషయము కాదు. ఎన్నాళ్లుగానో కనిన కలలు నెరవేరిన తర్వాత ఏదో మనస్పర్థలు వస్తే వాటిని తేల్చుకోవలసిందేగాని విడిపోవడము అనే వాదనను పెట్టడము న్యాయము కాదు. అది జరిగే విషయము కాదు. రివర్ వాటర్స్ డిస్ప్యూట్ గురించి చెప్పాలు. తెలంగాణా అని, ఆంధ్ర అని, రాయలసీమ అనే ప్రత్యేక దృష్టితో కాకుండా రాష్ట్ర అవసరాలు అన్నీ దృష్టిలో పెట్టుకుని ఇక్కడ పనిచేసిన చీఫ్ ఇంజనీర్లవే అసోసియేట్ చేసి మన రాష్ట్రమునకు ఆ వీటిపై వున్న హక్కులను కాపాడుకోడానికి చాల చర్యలు తీసుకొంటున్నాము. ప్రాంతీయ భేదాలు లేకుండా రాష్ట్రము మొత్తముగా దృష్టిలో పెట్టుకొనే ప్రభుత్వము చేస్తున్నది. ఇక్కడున్న పదులకు, చేసే ఖర్చుకు సంబంధము వుండదు అని సుబ్బయ్యగారు చెప్పారు. అది వాస్తవము కాదు. బడ్జెటు పాస్ చేసిన తరువాత ఏవో కొన్ని పరిస్థితులవల్ల చేసినా మరల లెజిస్లేచర్ ముందు వుంచవలసుంటుంది కదా.

(శ్రీ పి. సుబ్బయ్య :— వాస్తవము కాకపోతే వారు యిక్కడ బడ్జెటులో ప్రొవైడ్ చేసినపుడు టీచర్స్, డాక్టర్ల జీతాల కొరత ఎందుపల్ల ఏర్పడుతున్నదిా

(శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :— జీతాల కొరత ఏర్పడే విధము షరతు ముగా చూస్తే తెలుస్తుంది. ఇవాళ 10 స్కూల్సు పెట్టదలచుకుంటే ధనితో ఆగుతున్నామా ఆ తరువాత ఇంకా స్కూల్సు పెడితే ఆ ఖర్చుకు సప్లిమెంటరీ డిమాండ్స్ వస్తున్నవి కదా. ఏదైనా లెజిస్లేచరు అనుమతి తీసుకొనడము జరుగుతున్నదే. డ్రౌట్, సైక్లోన్ వంటివి అవాంతర పరిస్థితులు వస్తాయి. ఆ పరిస్థితులలో కొంత ఖర్చుపెట్టవలసి వుంటుంది. తరువాత సభ ఆమోదమును తీసుకొంటున్నాము. వేషన లైజేషన్ తరువాత బ్యాంకులు యిచ్చే అప్పులు సరిగా అందడం లేదు. ఫలానా పెట్టారుకు ఇంత పర్సంటేజి అని యిస్తే మన ఆశయాలకు అనుగుణముగా వుంటుంది అని వెంకటరెడ్డిగారు చెప్పారు. వాస్తవమే. మేముకూడ కేంద్ర ప్రభుత్వముతో ఆలోచించి పెక్కారువైజ్ ఫిక్స్ చేయాలి అవి రిజర్వ్ బ్యాంకికి చెబుతాము. వారు ప్రైవేటు ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ గురించి చెప్పారు. ప్రభుత్వము గ్రాంట్సు యిస్తున్నది. కాని ఇన్స్టిట్యూషన్సు వారి యిష్టము వచ్చినట్లు చేస్తున్నారు. ప్రభుత్వము యిచ్చే ఆర్డర్లను ఉల్లంఘించడము జరుగుతున్నది. వెంటనే సమగ్రమైన ఎడ్యు

కేషన్ బిల్లును ప్రవేశపెట్టాలని కోరారు. అది ప్రభుత్వ ఆలోచనలో వుందని మనవి చేస్తున్నాను. మన స్టేటు ప్లాను 85 కోట్లు అని కేంద్రము అంటూవుంటే మన ప్రభుత్వమువారు 105 కోట్లు చూపించారు ఏమిటి అని రత్నవభావతిగారు అన్నారు. 105 కోట్లు రావాలనే మనము ప్రయత్నము చేస్తున్నాము. 105 కోట్లు లేకపోతే ఈ ప్లానులో క్రియేట్ చేసిన ఇంబాలెన్సు కవర్ అప్ చేయడానికి వీలులేదు. రాష్ట్ర అవసరాలు తీర్చుకొనడానికి వీలులేదు అని 105 కోట్లు అని ఈనాటికి వత్తిడి చేస్తున్నాము. దీనిని వేరే విధంగానయినా పూడ్చుకోవలసిన అవసరము వుంటుంది. 105 కోట్లతో సంవత్సర ప్రణాళిక ముగించాలని ముందుకుపోతున్నాము. రాయలసీమకు 4 కోట్లు అదనముగా ఇచ్చారు. అందులో కొంత ఖర్చుకాలేదని అంటున్నారు. ఖర్చుకాకుండా వున్న మొత్తము చాల తక్కువ. చాలవరకు ఎలక్ట్రిసిటీకి యిచ్చారు. జిల్లాపరిషత్తులలో, పంచాయతీ సమితుల భవనాలకు, రోడ్స్‌కి ఈ మొత్తములో వున్నవి. లేప్స్ అయ్యే పరిస్థితి లేదు. కొద్దో, గొప్పో మిగిలితే ఈ సంవత్సరము ఖర్చుపెట్టడానికి అభ్యంతరము లేదు. చేయవచ్చుననుకొంటున్నాను. ప్లాను మొత్తము 105 కోట్లు వున్నా, ఏమి వున్నా రాయలసీమలో 4 కోట్లు అదనముగా ఖర్చుపెట్టడము తప్పదు. హరిజనుల ఇళ్ళ స్థలాల గురించి చెప్పారు. దీనికొరకు 50 లక్షలు వుండేది గత సంవత్సరము 1 కోటి చేశాము. ఈ సంవత్సరము 1½ కోట్లు చేశాము. 300 కోట్ల బడ్జెటులో ఒకటిన్నర కోట్లు పెట్టారు అన్నారు. మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా పెద్ద ఎత్తున ఈ కార్యక్రమము చేయడానికి ఆలోచించకపోతే లాభము లేదనే ఉద్దేశ్యముతో యల్. ఐ. సి. వారితో ముఖ్యమంత్రిగారు మాట్లాడడము, యల్.ఐ.సి. నుంచి 12 కోట్ల రూపాయలతో కో ఆపరేటివ్ సంస్థలద్వారా హరిజనులకు, షెడ్యూల్ ట్రైబ్స్‌కి, విముక్త జాతులవారికి 1800 రూపాయల ఖరీదుచేసే 70 వేల ఇళ్ళను కట్టించడానికి పథకము తయారు అయినది. సొసైటీ రిజిస్టరు అయి ఆచరణలోకి రావటానికి అవకాశము వుంటుంది. సెంట్రల్ డెల్టాకు డ్రెడ్జర్స్ కావాలని ప్రభాకర రావుగారు అన్నారు. కొన్ని ఇంపోర్టు చేస్తున్నాము. ఆ మంత్రిగారికి చెబుతాను. గాజులదిన్నె ప్రాజెక్టునుంచి వచ్చే నీరు ఆ ప్రాంతానికి ఉపయోగపడే విధంగా ప్రయత్నము చేయాలని ఈశ్వరరెడ్డిగారు చెప్పారు. గాజులదిన్నె ప్రాజెక్టుకు పై భాగములో కొన్ని చెరువులున్నవి. వాటినికూడ కట్టించాలని అన్నారు. పత్తికొండ తాలూకాకు కాకుండా క్రిందకు నీరు తీసుకుపోవాలనే ఉద్దేశ్యము లేదు. రివర్ వాటర్ డిస్‌పోజ్‌ని దృష్టిలో పెట్టుకొని చేయవలసిన అవసరము వుంది. ముందు ప్రాజెక్టు పూర్తి అయితే నీటిని ఏ విధంగా డిస్ట్రిబ్యూట్ చేసుకోవాలనేది ఆలోచన చేయవచ్చును. వెనుకపడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక చూపు చూపించాలని, వెనుకపడిన వర్గాలయందు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని కార్యక్రమాలు చేపట్టడము జరిగింది. ఆ ఆశయము నెరవేరడానికి ఈ ప్రభుత్వము నిరంతరము కృషి చేస్తున్నది. రాష్ట్ర సమగ్రతను కాపాడుకొంటూ వెనుకపడిన ప్రాంతాల అభివృద్ధి విషయంలో ప్రత్యేక చూపు చూపిస్తూ రూపొందించబడినది ఈ బడ్జెటు అని మనవి చేస్తున్నాను. సభవారు దీనిని ఆమోదించి బలపరచవలసిందిగా కోరుచున్నాము. ఫైనాన్స్ డిపార్టుమెంటువారు ఈ బడ్జెటు ప్రెపరేషనుకు

చాల కృషి చేశారు. I have to thank the Secretary and others and I request the House to approve the Bills.

డా. టి. వి. యస్. చలపతిరావు :— అప్రొప్రియేషన్ బిల్లు పాస్ అయిన తరువాత అన్‌ఆథరైజ్‌డ్ అప్రొప్రియేషన్ జరుగుతోందని పాయింటు వుంది. Has it come to the notice of the Minister? ప్రైవేటు కాలేజీల టీచర్లకు, మునిసిపాలిటీలలో వున్న టీచర్స్‌కి 6 నెలలుగా జీతాలు యివ్వడము లేదు. అంటే ఆసిట్ కాలేదని వీరు అంటారు. ఈ బాటిల్‌నెక్ ఇదివరకు ఎప్పుడూ లేనిది ఇప్పుడు ఎందుకు వచ్చినదిా డబ్బు లేక యివ్వడము లేదాా ఏ కారణముచేత యివ్వడము లేదుా ముందు ముందు ఇలాంటి పరిస్థితి రాదని మంత్రిగారు చెప్పడము లేదు. ఇంత ఓవర్ డ్రాఫ్ట్ తీసుకొంటున్నపుడు టీచర్లకు జీతాలు సకాలములో ఎందుకు యివ్వడములేదో క్లారిఫై చేయాలని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ. మదనమోహన్ (సిద్దిపేట):—అధ్యక్ష, భార్గవగారు పెద్ద మనిషి. సుప్రీమ్‌కోర్టు జడ్జీ వారు యిచ్చిన తీర్పును మనము ఒప్పుకోకతప్పదు. గౌరవించాలని ఆర్థికమంత్రిగారు అన్నారు. చాల సంతోషమైన విషయము. ఇంకా చెబుతూ రాష్ట్ర సమగ్రతను కాపాడాలి, దానికొరకు కృషి చేయాలి అని అన్నారు. అది చాల సంతోషమైన విషయమే కాని సర్వీస్ మేటర్స్‌కి సంబంధించి ఎన్నో డెసిషన్స్ వచ్చినవి. వాటిని ఈ హౌస్ ముందుకు తీసుకురావడము జరిగింది. వాటి ఇంప్లిమెంటేషన్‌కి గవర్నమెంటు ఆఫ్ ఇండియాముందు రిప్రజెంటు చేయబడింది. అక్కడకూడ కాకపోతే హైకోర్టులో రిట్ ఆఫ్ మాండమస్ ఫైల్ చేస్తే వాటిని తప్పకుండా ఇంప్లిమెంట్ చేయాలని అన్నారు. ఈనాటివరకు ఇంజనీర్ల విషయంలో ఈ ప్రభుత్వం ఏమీ ఆమలు జరపలేదు. రాష్ట్రసమగ్రత అంటే సంతోషమేకాని అమలులో వుండాలి. ఒక చేతితో చప్పుడుకాదు. తెలంగాణా సర్‌ప్లస్ 107 కోట్లు అని రీజినల్ కమిటీ డిసైడ్ చేసింది. దానిని తగ్గించి మాట్లాడితే ఎలాా మంత్రుల విషయంలో హైకోర్టు స్ట్రిక్చర్ పాస్ చేసినా వూరుకొని ప్రజాస్వామ్యాన్ని గురించి మాట్లాడితే ఎవరు నమ్ముతారుా చెప్పేది ఒకటి ఆచరణలో మరొకటి అయితే ప్రజలు విశ్వసించరని మనవిచేస్తున్నాను.

శ్రీ ప్రవడ కోటయ్య:—ఆంధ్రప్రదేశ్ ప్రజలక్షేమాన్నికోరి ఫైనాన్స్ మినిస్టరు ఒక విషయం క్లారిఫై చేయాలి. అమ్యతాెడ్డిగారు మా సర్‌ప్లస్ 107 కోట్లు అని బల్లగుద్ది చెబుతున్నారు. భార్గవకమిటి రిపోర్టు ప్రకారం 28 కోట్లు కేంద్రప్రభుత్వం ఇచ్చింది 17 కోట్లు మొత్తం 45 కోట్లు-అది ఈ మార్చికి ఖర్చు అయినదని ఈ అంకెలవల్ల అర్థం అవుతున్నది. ఈ ఇరువురివాదనలో నిజం ఫైన్స్‌వుండి ఏదో జరుగుతున్నదన్న భావం కలుగచేయటం న్యాయంకాదు. ముఖ్యమంత్రిగారు కూడ ఇక్కడే వున్నారు. మీరు అనుకున్న 45 కోట్లు సర్‌ప్లస్ లోన్‌తోసహా ఖర్చు అయినదా, లేదా? డెవెల్యూ డెఫిసిట్ ప్రకారంకాని, ప్రతి పంచవర్షతం ఇచ్చిన 9 కోట్లు ప్రకారంకాని, దానిని క్లారిఫైచేయటం మీ ధర్మంకాదా అని అడుగుతున్నాము. ఫైనాన్స్ మినిస్టరుగారు బడ్జెటు బ్రీఫింజ్స్ వున్నాయి. వాటిప్రకారం జరిగాయని చెప్పారు. మమది ప్రి ఆడిట్

ఫిగర్స్ కావు. మియర్ ఎస్టిమేట్. ఇంగ్లండు అమెరికాలో ప్రి ఆడిట్ ఫిగర్స్‌వుండటం, బడ్జెట్‌లోవున్న ప్రొవిజన్స్‌మేరకు ఖర్చు జరుగుతూ వుంటుంది కాని ఇక్కడ అలా కాదు. కేవలం ఎస్టిమేట్స్ కావడంవల్ల ఫైనాన్స్ డిపార్టుమెంటు స్క్రూటినిలో హెచ్చు తగ్గులువచ్చి మిస్ ఎప్రొప్రియేషన్ జరగటం అందువల్ల ఈ సప్లిమెంటరి డిమాండ్స్ రావటం జరుగుతున్నది.

శ్రీ పి. సుబ్బయ్య,— రాష్ట్రంలో 91 ప్రైవేటు కాలేజీలకు ప్రభుత్వం ఇవ్వ వలసిన డబ్బు ఇవ్వకపోవటం వల్ల అక్కడి teachers కు జీతాలు లేవు. ఈకాలే జీలు మూసివేసే ప్రమాదం ఏర్పడింది. వాటికి వెంటనే డబ్బు ఇప్పించాలని కోరు తున్నాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— కేంద్రప్రభుత్వం ఇప్పుడున్న ప్లానింగ్ కమిషన్ రద్దుచేసి ఎడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ కమిటి సలహా ప్రకారం కొత్త పాటన్‌లో యింకోటి ఏర్పాటు చేయబోతున్నట్లు తెలుస్తోంది. అలాగే మన స్టేటులోకూడా ఒక ప్లానింగ్ బోర్డును ఏర్పాటు చేయబోతున్నట్లు వారు సూచించారు. మరి అలాంటి బోర్డు ఏర్పాటు చేయటానికి ప్రయత్నిస్తారా?

శ్రీ జి. వెంకటరెడ్డి :— మంచినీటికి పోయిన సంవత్సరం లక్ష 70 వేలు ఇచ్చారు. ఈసంవత్సరం చెరువులు ఎండి పోయాయి. ప్రజలు మంచినీరు లేక వాతాబాధలు పడుతున్నారు. గ్రాంటు ఇప్పిస్తే వల్లమర డ్రెయిన్ మండి నీళ్లు Lift చేసి చెరువులు నింపుకోవచ్చు. దీనిగురించి మంత్రిగారు ఏమి చెబుతారు?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:— అన్ని విషయాలకు ఇదివరకేన మాధానం చెప్పాము. మంచినీటి సంగతి చూస్తాను.

డా. టి. వి. ఎస్. చలపతిరావు:— కాలేజి లెక్చరర్స్‌కు 7 నెలలనుండి జీతాలు లేవు. దానిగురించి ఏమి చెబుతారు? 31-3-1971 నాటికి తెలంగాణా సర్‌ప్లస్ ఎంతో ఎందుకు చెప్పరు?

శ్రీ టి.వి. రాఘవులు:—కేంద్ర ప్రభుత్వంనుండి రాష్ట్రప్రభుత్వానికి వచ్చేవాటా విషయంలో పన్నులలో ఎంత వస్తుందన్నే దానిలో రాజ్యాంగం ఆమలులో వచ్చినప్పటి నుండి ఎప్పటి కప్పుడు ఎడ్‌హాక్ బేసిస్ మీద ఫైనాన్స్ కమిషన్ వేసి పంచుకొంటు న్నాము తప్ప సరైన బేసిస్ లేదు. దానికి ఒక స్టాట్యుటరి కమిటి వేయటానికి కేంద్ర ప్రభుత్వంపై మన ప్రభుత్వం వత్తిడి తెస్తుందా? పంటల ఇన్సూరెన్స్‌ను ప్రవేశ పెడతారా?

Sri G. Sivaiah (Futur) :— I am not raising a new issue. I am bringing to the notice of the House an old issue. We have undertaken huge irrigation projects in the State and many of them have not been completed. If you are able to complete those projects and they begin to yield, I am sure, our financial position will improve. What steps are the Government taking in this regard?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :— రాఘవులుగారు చెప్పిన విషయం - అన్ని రాష్ట్రాలు కలసి ఆలోచించ వలసింది. మిగిలిన వాటికి సమాధానం చెప్పాను.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు :— మంత్రిగారు పక్షపాతంలో వ్యవహరిస్తున్నారు. మేము అడిగిన వాటికి సమాధానం చెప్పటం లేదు.

మిస్టర్ స్పీకర్ :— మీరు రోజూ అడుగుతూనే వున్నారు.

డా. టి. వి. ఎస్. చలపతిరావు:— నేము రోజూ అడుగుతున్నాము కాని వారు రోజూ చెప్పటం లేదు.

Dr. T. V. S. Chalapathi Rao :— Sir, I will withdraw my charge if the Speaker is satisfied that Mr. Vijaya Bhaskara Reddy has already answered or replied to the points raised by me.

Mr. Speaker :— It is not a question of the Speaker being satisfied. The question is whether the House is satisfied. If the House is not satisfied, it will vote down.

Dr. T. V. S. Chalapathi Rao :— "The House" means majority. Majority means steamroller—

Mr. Speaker :— If minority is also satisfied, how can democracy be run ?

Dr. T. V. S. Chalapathi Rao :— Democracy must be a fair one. It must be utilised by the majority in a very equitable manner and not in the manner in which they are utilising it now.

Mr. Speaker :— Whatever it may be, let me proceed. The question is :—

Several hon. members rose...

Dr. T. V. S. Chalapathi Rao :— In a parliamentary democracy, the Opposition is a recognised factor, a necessary factor and a constitutional factor. In what way, are they respecting the Opposition ? We are not asking them. We are only requesting them to answer the points raised by us. If they are not prepared to do that, why should we exist here. It is as good as declaring the opposition as non-existent.

శ్రీ పి. సుబ్బయ్య:— ప్రతి పక్షంయొక్క పని ఏమిటి అధ్యక్ష, ప్రభుత్వం చేసే లోపాలను చూపటం సరిచేయాలని ప్రయత్నించటం — .

Mr. Speaker :— Are you giving a lecture on the role of the Opposition or anything like that ? It is not for me to say anything about it. The only thing is the Minister concerned is (Continued interruptions) It is not as though for the first time we are concerned with a matter like this. On every Bill or every issue which is pending before the House, the concerned Minister will try to reply to all the points raised by the members during the course of dis-

cussion. If the members are not satisfied with the replies given by the Minister, it is for the House to decide. That is all.

Several members rose...

శ్రీ ప్రగడ కోటయ్య :— అదికాదు, ఫైనాన్స్‌కు సంబంధించిన ఫండమెంటల్ ఇస్యూకు కూడా సమాధానము చెప్పకపోతే ఎట్లా?

Mr. Speaker :— How can I compel him to reply to the points you have raised ?

Sri Pragada Kotaiah :— What then is the other source for us to get information, Sir ?

Dr. T. V. S. Chalapathi Rao :— What is the role of the Opposition ?

Mr. Speaker :— What I am saying is, there is no question of the Speaker compelling the Finance Minister or any other Minister for the matter of that to reply to certain points raised by members.

Dr. T. V. S. Chalapathi Rao :— I raise a point of order, Sir. Is it not obligatory on the part of the Minister concerned to reply to the points raised ?

Sri C. V. K. Rao :— The Minister is reluctant to answer.

Mr. Speaker :— So far as the rule position is concerned, we expect the Finance Minister or any other concerned Minister to reply to all the points raised by the members during discussion in the House. In case where the Ministers are not able to give proper information due to lack of information with them or for whatever other reason it may be, we expect the Ministers concerned to collect the information afterwards and pass it on to the Members.

Sri C. V. K. Rao :— The Finance Minister does not want to answer any pertinent question that we raise here.

Mr. Speaker :— If the Minister does not answer certain points raised by the Members, what is to be done?

Mr. Speaker :— Kindly throw some light on that aspect, Sir.

Sri C. V. K. Rao :— You ask the Minister to reply to the pertinent questions raised by us. He cannot defy your directive. I will see how he can defy your directive, Sir.

డా. టి. వి. యస్. చలపతిరావు :— అపోజిషన్‌వారు అసహాయులై నోరు మూసుకొని ఊరుకోవలసిందేనా?

Mr. Speaker :— As per the existing rules, the Minister replies to the points raised. Now you are asking the Chair to direct the Minister to reply to certain points raised by you and which he has not replied. Now suppose I ask the Minister to reply, and he refused. Then what should happen ?

డా. టి. వి. యస్. చలపతిరావు: —అధ్యక్ష, చిన్న మనవి. నిన్న తమరు క్వశ్చన్ అవర్‌లో - స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ మినిష్టరుగారు, వెంకన్నగారు. ఏ సప్లమెంటరీ అడిగినా, స్టాక్ రిప్లయి చెబుతున్నారంటే, వారు వెంటనే మార్చుకున్నారు. అలాగే విజయభాస్కర్‌రెడ్డిగారూ స్టాక్ రిప్లయి యిస్తున్నారు....

Mr. Speaker :— Please do not confuse one with the other. What I told the Minister for Small Scale Industries was that he was only expected to answer the supplementaries put straight and that he is not expected to read the entire thing, in the file furnished to him. That is what I told the Minister for Small-scale industries. But here is a case where you have raised a number of points to which the Finance Minister, during his reply, has not replied. He says that he has nothing to say.

Dr. T. V. S. Chalapathi Rao :— With due respect, we submit that he is not sincere. He is shirking to answer the several important points raised by us. What is the remedy open to us, the members of the Opposition ? Should we simply shut our mouths ? Are we so helpless under the Constitution ?

Mr. Sreaker :— Similar is the Presiding Officer too. Suppose I ask the Minister to answer, and he refuses–then, what should be the position?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి:— అధ్యక్ష. మెంబర్స్ అయినటువంటివారు అధిక ప్రసంగం చేయడానికి అవకాశముంది గాని మంత్రులకు లేదు....

డాక్టరు టి. వి. యస్. చలపతిరావు:— ముఖ్యమంత్రిగారు హౌస్‌లో వుండి చాలా సహకరిస్తారని ఆశవడ్డాము. కాని అది జరగడములేదు. He is adding insult to injury. We protest. As a protest, we stage a walk-out (Dr. T. V. S. Chalapathi Rao walked out along with the members of his party).

Sri C. V. K. Rao :— There is no way out, Sir. I also protest against this attitude of the Finance Minister, and walk-out (Sri C. V. K. Rao walked out of the House).

Mr. Speaker :— If this is all preparatory to what you are going to do ultimately, very well, that is good.

(శ్రీ) పి. సుబ్బయ్యః— ప్రతిపక్షాలు అడిగినదానికి సక్రమమైన సమాధానము రావందుకు విరసనగా వాకౌట్ చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. గాబట్టి వాకౌట్ చేస్తున్నాము.

(Sri Poola Subbaiah also staged a walk out)

Mr. Speaker :— The question is :

"That the Andhra Pradesh Appropriation (Vote on Account) Bill, 1971, be read a first time".

The motion was adopted.

Sri K. Vijayabhaskara Reddy :— The question is :
"That the Andhra Pradesh Appropriation (Vote on Account) Bill, 1971, be read a second time".

Mr. Speaker :— Motion moved.

(Pause)

The question is :

"That the Andhra Pradesh Appropriation (Vote on Account) Bill, 1971, be read a second time".

The motion was adopted.

Clauses 2, 3, Schedule, 1, Enacting Formula and Long Title.

Mr. Speaker :— The question is :

"That Clauses 2, 3, Schedule, Clause 1, Enacting Formula, Long Title, do stand part of the Bill".

The motion was adopted.

Sri K. Vijayabhaskara Reddy :— Sir, I beg to move :
"That the Andhra Pradesh Appropriation (Vote on Account) Bill, 1971 be read a third time".

Mr. Speaker :—Motion moved.

(Pause)

The question is :

"That the Andhra Pradesh Appropriation (Vote on Account) Bill, 1971 be read a third time".

The motion was adopted.

THE ANDHRA PRADESH APPROPRIATION BILL, 1971.

Mr. Speaker :— The first reading of the Bill was already moved. Now, the question is :
"That the Andhra Pradesh Appropriation Bill, 1971, be read a first time".

The motion was adopted.

Sri K. Vijayabhaskara Reddy :— I beg to move :
"That the Andhra Pradesh Appropriation Bill, 1971 be read a second time,"

(Pause)

Mr. Speaker :— Motion moved.

The question is :

1. The Andhra Pradesh Appropriation (Vote on Account) Bill, 1971
2. The Andhra Pradesh Appropriation (No, 2) Bill, 1971

"That the Andhra Pradesh Appropriation Bill, 1971 be read second time."

The motion was adopted.

Clause 2, Schedule, Clause 1,

Enacting Formula, Long Title.

Mr. Speaker :— The question is :
,'That Clause 2, Schedule, 1' Enacting Formula, Long Title do stand part of the Bill."

The Motion was adopted.

Sri K. Vijayabhaskara Reddy :— I beg to move :
"That the Andhra Pradesh Appropriation Bill, 1971 be read a third time..

The motion was adopted.

THE ANDHRA PRADESH APPROPRIATION (No.2) BILL,1971.

Mr. Speaker :— The motion for first reading of the Bill was already moved. The question is :

"That the Andhra Pradesh Appropriation (No. 2) Bill, 1971 be read a second time".

Mr. Speaker :— Motion moved.

(Pause)

The question is :

"That the Andhra Pradesh Appropriation (No. 2) Bill, 1971, be read a second time".

The motion was adopted.

Clause 2, Schedule, Clause I Enacting Formula and Long Title.

Mr. Speaker :— The question is :
"That Clause 2, Schedule, Clause 1 Enacting Formula; Long Title do stand part of the Bill".

The Motion was adopted.

Sri K.Vijaya Bhaskara Reddy :— Sir, I beg to move :
"That the Andhra Pradesh Appropriation (No. 2) Bill, 1971 be read a third time"

Mr. Speaker :— Motion moved.

(Pause)

The question is :

,'That the Andhra Pradesh Appropriation (No. 2) Bill, 1971, be read a third time".

The motion was adopted.

RULING FROM THE CHAIR

Privilage Motion–re:—Alleged Statement by the Chief Minister that no hasty decision would be taken on the Andhra Pradesh Industries Relations Commission Bill, 1970.

Mr. Speaker:—Sri Vavilala Gopalakrishnayya an Independent Member of this House has given notice of a Privilege Motion, seeking to charge the Chief Minister for breach of privilege on the ground that the Chief Minister, according to news item in the Indian Express dated 9-3-1971, is reported to have said at a function presiding over a meeting organised at Ann's Convent grounds, Secunderabad on 8th March, 1971 that no hasty decision would be taken on the Andhra Pradesh Industrial Relations Commission Bill, 1971 which is now pending before the Joint Select Committee of the House. According to the Member, this reported statement is an encroachment of the right of the Members of the Joint Select Committee and as such he requested that the privilege motion might be sent to the Privileges Committee for examination and report.

When the matter was taken up for consideration in the House on 22-3-1971, Sri Vavilala Gopalakrishnayya who has given notice, reiterated what he has stated in his notice and said that the reported statement of the Chief Minister already influenced the Committee by that comment.

The Chief Minister, in his reply, had stated that he presided over the Condolonce Meeting on the death of late Archibishop Mark Gopu and that the Archibishop Mark Gopu along with other Bishops and Christian Leaders met him some time ago for the last time before his death, about exclusion of those Institutions in the Industrial Relations commission Bill, 1971 and when they represented to him (Chief Minister) he said that the matter was before the Joint Select Committee and that no hasty decision would be taken.

It is not clear from the notice, nor from what Sri Gopalakrishnayya stated on the floor of the House as to how the statement of the Hon'ble Chief Minister viz., that no hasty action will be taken has affected the rights of the Joint Select Committee Members in the discharge of their duties and as to how it amounts to breach of privilege. For the above reasons, I consider that there is no prima facie case for reference to the Committee of Privileges.

Hence, it is disallowed.

The House then adjourned till half past Eight of the Clock on Wednesday, the 24th March 1971.